అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 29-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 360

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు + వెటలో (సోపతి) వెల : 8.00



బాహుబలి నితీశ్

మెల్‌బోర్న్‌లో తెలుగోడి అజేయ శతకం

వాషింగ్టన్ సుందర్ అర్ధ సెంచరీ

భారత్ తొలి ఇన్నింగ్స్ 358/9

బాక్సింగ్ డే టెస్టు మూడో రోజు

వివరాలు 14లో





దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

విద్యావ్యవస్థ పటిష్టతలో టీచర్లదే కీలకపాత్ర

సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూడాలి

నర్సిరెడ్డి లాంటివారు చట్టసభలకు అవసరం

సమస్యల పరిష్కారం కోసం మా సహకారం అందిస్తాం

శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఉత్తేజంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభ ప్రారంభం

వేలాది మందితో ఉపాధ్యాయుల మహాప్రదర్శన

నల్లగొండ నుంచి బొల్లె జగదీశ్వర్

దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది, విద్యా వ్యవస్థను ముందుకు తీసుకుపోయేది ఉపాధ్యాయులేనని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టత చేయడంలో వారే కీలకపాత్ర పోషిస్తారని ఆయన చెప్పారు. మూడు రోజులపాటు కొనసాగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలు శనివారం నల్లగొండ పట్టణంలోని లక్ష్మీగార్డెన్స్‌లో ఉత్తేజపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. క్లాక్ టవర్ నుంచి లక్ష్మీగార్డెన్స్ ...13లో

తరగతి గదిని, సమాజాన్ని అనుసంధానం చేయాలి

విజ్ఞానానికి మూలం ప్రశ్న — మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

విశ్వాసాల ప్రాతిపదికన విద్య ప్రమాదకరం — సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్

3లో..

భిన్నత్వంలో ఏకత్వంతోనే దేశ సమైక్యత : నర్సిరెడ్డి



నల్లగొండ అంటేనే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి కేంద్రమని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆరో మహాసభ ఆహ్వాన సంఘం చైర్మెన్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం పోరాటం సాగిందని గుర్తు చేశారు. ఈ దేశం ఐక్యంగా, సమైక్యంగా ముందుకెళ్లాలంటే భిన్నత్వంలో ఏకత్వం తప్ప మరో మార్గం లేదని అన్నారు. మతం ఇంటికి పరి మితం కావాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ముందు కు తీసుకుపోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉపా ధ్యాయ ఉద్యమాన్ని ఐక్యంగా నిలబెట్టాలని చెప్పారు. పిల్లలుం టేనే బడి ఉంటుందనీ, బడి ఉంటేనే టీచర్లుం టారనీ, టీచర్లుంటేనే సంఘం ఉంటుందని వివరించారు. ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవాలని కోరారు.

నర్సిరెడ్డిని గెలిపించుకోవాలి : జూలకంటి




నీతి, నిజాయితీతోపాటు నిబద్ధతతో పని చేస్తున్న నర్సిరెడ్డిని మరో సారి గెలిపించు కోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉపాధ్యా యులకు ...13లో

మన్మోహన్ సింగ్‌కు అంతిమ వీడ్కోలు

ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానితో పాటు పలువురు విదేశీ ప్రముఖులూ హాజరు



అంతిమ యాత్రలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తదితరులు

(ఫైల్)

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారతదేశ మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు అంతిమ వీడ్కోలు జరిగింది. ఢిల్లీలోని యమునా నది ఒడ్డున నిగమ్ బోధ్ ఘాట్‌లో శనివారం అధికారిక లాంఛనాలతో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సిక్కు మతగురువులు గుర్బానీ కీర్తనలు పఠించగా, మన్మోహన్ సింగ్ పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్ చితిని వెలిగించారు. సాయుధ బలగాల 21 తుపాకుల గౌరవ వందనంతో కార్యక్రమం ముగిసింది. అంత్యక్రియల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వికె సక్సేనా, త్రివిధ దళాధిపతులు, భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి ధనంజయ్ రాంపుల్ సహా విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. చివరిసారిగా ఆయన పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కన్నీటి వీడ్కోలు పలికారు. గురువారం రాత్రి ఎయిమ్స్‌లో మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని శుక్రవారం ఉదయం మోతీలాల్ నెహ్రూ రోడ్‌లోని ఆయన ...13లో

స్మారక చిహ్నం కోసం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందనీ, ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు తెలియజేశామని కేంద్ర హోంశాఖ తెలిపింది. అంత్యక్రియలు, ఇతర లాంఛనాల తర్వాత స్మారక నిర్మాణ ప్రక్రియను ప్రారంభిస్తామని హోం మంత్రిత్వ శాఖ వివరించింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ సహకారం, ఆయన పట్ల ఉన్న గౌరవ భావాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియ ప్రారంభించబడుతుందన్నారు. దీనికి ముందు డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను ఆయన స్మారక చిహ్నం నిర్మించే స్థలంలో నిర్వహించాలని అభ్యర్థిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోడీకి లేఖ రాశారు.

ప్రజాస్వామ్యం కావాల్సింది కార్మికులకే

కొత్త లేబర్ కోడ్‌లతో నష్టం

కార్మిక వర్గానికి లౌకికవాదం అవసరం

ఒకే దేశం.. ఒకే ఎన్నికతో రాష్ట్రాల హక్కులకు భంగం

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

"మతోన్మాదం- రాజ్యాంగ హక్కుల పరిరక్షణ"పై చర్లపల్లిలో సెమినార్



నవతెలంగాణ - సిటీబ్యూరో/చర్లపల్లి

ప్రజాస్వామ్యం కావాల్సింది కార్మికులకేనని, కొత్త లేబర్ కోడ్లతో తీవ్ర నష్టం జరుగుతుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. సీఐటీయూ అఖిల భారత పూర్వ అధ్యక్షులు ఈ.బాలనందం శత జయంతి ఉత్సవాల సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చర్లపల్లిలో శనివారం "మతోన్మాదం - రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షతన రాష్ట్ర సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. పౌర విధానంలో పాలన చేసుకోవాలని రాజ్యాంగంలో రాసుకుంటే, దేశంలో మాత్రం కార్మికులకు కాకుండా యజమానులకు అనుకూలంగా పాలన జరుగుతోందన్నారు. అన్ని అధికారాలూ కేంద్రంలో చేతిలో ఉండాలి.. రాష్ట్రాలు పని చేయాలి అనే విధంగా బీజేపీ ప్రభుత్వం చట్టాలు చేస్తోందన్నారు. ఇలా జరిగితే విభజన వాదం పెరుగుతుందన్నారు.

ఈ క్రమంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కొత్త లేబర్ కోడ్స్ అమలైతే సంఘం పెట్టుకునే, సమ్మె చేసే హక్కులు పోతాయన్నారు. 8 గంటల పని విధానంలో మార్పులు వస్తాయని చెప్పారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వాయిస్ రూపంలో వినిపించినందుకు ప్రదీప్ పురఖాయత్‌ను జైలులో పెట్టారని గుర్తు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రొఫెసర్ సాయిబాబాపై మోడీని హత్య చేయడానికి కుట్ర చేస్తున్నాడని కేసు పెట్టినట్టు తెలిపారు. అందరికీ హక్కులు ముఖ్యమేనని, రాజ్యాంగం ముందు అందరూ సమానమేనని అన్నారు. కానీ, ఎక్కువ మంది ఆచరించే మతం ఆధారంగా రాజ్యాంగం నడవాలనేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తోందన్నారు. కుల ...13లో

30న మన్మోహన్‌కు అసెంబ్లీ నివాళి | ప్రత్యేక భేటి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి తెలంగాణ అసెంబ్లీ నివాళులు అర్పించనుంది. ఇందుకోసం వచ్చే సోమవారం ప్రత్యేకంగా భేటి కానుంది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుంది. అనంతరం మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో సంతాపం ప్రకటించనుంది. సంతాప దినాల్లో భాగంగా అసెంబ్లీని సమావేశపరుస్తున్నారు. శ్వాస కోశ సంబంధిత సమస్యలతో గురువారం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో మన్మోహన్ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కేంద్రం వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సైతం వారం రోజులు సంతాప దినాలుగా నిర్వహించనున్నట్టు తెలియజేసిన విషయం విదితమే.

7న విచారణకు రావాలి

కేటీఆర్‌కు ఈడీ నోటీసులు



(ఫైల్)

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో జనవరి 7న తమ ఎదుట హాజరు కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శనివారం నోటీసులు జారీ చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి విదేశీ కంపెనీకి రూ.54.88 కోట్లను బదిలీ చేసిన వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా కేసును రిజిస్టర్ చేసిన విషయం విదితమే. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ)తో పాటు విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టం (ఫెమా) కూడా వర్తిస్తుందని పేర్కొంటూ ఈడీ కేటీఆర్‌తో పాటు అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్ అరవింద్ కుమార్, చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై కూడా కేసులను నమోదు చేసింది. ఈ నేపథ్యంలో జనవరి 7న విచారణకు తమ ఎదుట హాజరు కావాలని కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసిన ఈడీ.. అదే సమయంలో బీఎల్ఎన్ రెడ్డిని జనవరి 2న, అరవింద్ కుమార్‌ను జనవరి 3న విచారణకు హాజరు కావాలని వారికి కూడా నోటీసులు పంపింది. మరోవైపు, ఏసీబీ సైతం ఈ ముగ్గురిని విచారించటానికి హైకోర్టులో సాగుతున్న విచారణను బట్టి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నది.

హైడ్రాను చూసి కబ్జాదారుల్లో భయం పుట్టాలి



కూల్చివేతలు ఆగవ్.. కొంత గ్యాప్ అంతే..

ఇప్పటికే నివాస గృహాల్లో ఉన్న పేదలు, సామాన్యుల జోలికెళ్లం

త్వరలో హైడ్రా పోలీసు స్టేషన్... ఇప్పటి వరకు 5800 ఫిర్యాదులు

కొనుగోలుదారులకు సమగ్ర సమాచారం కోసం త్వరలో హైడ్రా యాప్

2025లో ప్రభుత్వ పార్కులు, చెరువుల వద్ద జియో ఫెన్సింగ్

హైడ్రా కమిషనర్ రంగనాథ్


వివరాలు 2లో

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి టెండర్లు

161 కిలోమీటర్ల నిర్మాణం

రూ. 7104 కోట్ల వ్యయం

నాలుగు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు తొలిఅడుగు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

హైదరాబాద్ ప్రాంతీయ రింగు రహదారి(ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణ ప్రక్రియ ఇక పరుగులు పెట్టనుంది. శనివారం జాతీయ రహదారుల శాఖ(ఎన్‌హెచ్ఏఐ) టెండర్లను ఆహ్వానించింది. రూ. 7104.06 కోట్లతో 161.5కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ను నిర్మించాలని నిర్ణయించింది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఐదు ప్యాకేజీలుగా చేపట్టనున్న ఈ పనులను రెండేండ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే నిర్మాణ అనంతరం ఐదేండ్లపాటు నిర్వహణ కూడా చేయాల్సి ఉంటుందని టెండర్ల మార్గదర్శకాల్లో స్పష్టంచేశారు. ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 14వ తేదీవరకు టెండర్ల దాఖలుకు గడువిచ్చారు. ఫిబ్రవరి 17న టెండర్లు తెరుస్తారు. ఆన్‌లైన్ పద్ధతిలో టెక్నికల్, ఫైనాన్స్ బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. టెక్నికల్ బిడ్‌లో అర్హత సాధించిన సంస్థలకు సంబంధించిన ఫైనాన్స్ బిడ్లను మాత్రమే తెరుస్తారు. అంతిమంగా తక్కువ ధర కోట్ చేసిన సంస్థకు కాంట్రాక్టు పనులు కేటాయిస్తారు. తొలుత సంగారెడ్డిలోని గిర్మాపూర్ నుంచి తంగడపల్లి వరకు ఉత్తర భాగం రహదారిని నిర్మించనున్నారు. భూసేకరణలో సమస్యల వల్ల చాలాకాలంగా టెండర్ల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్న విషయం విదితమే. ఇప్పటికి ఇంకా ఐదు శాతం వరకు భూసేకరణ పెండింగ్‌లోనే ఉంది. యాదాద్రి, రాయగిరి ప్రాంతాల్లో భూసేకరణను రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయినా ఎన్‌హెచ్ఏఐ టెండర్లను పిలవడం గమనార్హం.

గతంలోనే రూపకల్పన....

ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి అప్పటి గత సర్కారు హయాంలోనే అంకురార్పణ జరిగింది. హైదరాబాద్‌కు సుమారు 50కిలోమీటర్ల దూరంలో ఔటర్ రింగురోడ్డుకు, సమాంతరంగా మరో రింగురోడ్డు నిర్మించాలని ...2లో



గొర్రెపాటి మరణం తీరనిలోటు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు మరణం సమాజానికి తీరని లోటని టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ నివాళులు అర్పించింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అనిల్‌కుమార్, నన్నెబోయిన తిరుపతి శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదివారం మాధవరావు భౌతికకాయాన్ని నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థుల పరిశోధనల కోసం అందజేస్తారనీ, నేత్రాలను లయన్స్‌క్లబ్ వారికి ఇవ్వడం ఆదర్శనీయమని అన్నారు. పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం ఆయన నిరంతరం శ్రమించారని కొనియాడారు.

'ఇందిరమ్మ' కమిటీలపై స్టే ఇవ్వం

- పిటీషన్ కొట్టేసిన హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గూడు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు హైకోర్టు ద్వి సభ్య ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి స్టే ఇవ్వలేమని తేల్చిచెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ జనవరి 24కు వాయిదా వేసింది. నిరుపేదలకు గృహ వసతి కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని కింద లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని, తొలి దశలో 4.50 లక్షల గృహాలను నిర్మించాలని సంకల్పించింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీ చేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు. పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మెన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు సభ్యులుగా, మరో ముగ్గురు (ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి) ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. ఈ జీవోను సవాల్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ కొలిపాక మండలం కొత్తపల్లికి చెందిన ఆరె నితీశ్‌కుమార్‌తో పాటు మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. 'అర్హత ప్రమాణాల ప్రకారం లబ్ధిదారులను నిర్ధారిస్తారు. పథకాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి స్వేచ్ఛ, విచక్షణ ఉంటుంది. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే తప్ప, ప్రభుత్వ విధాన నిర్ణయాల విషయంలో ఆర్టికల్ 226 ప్రకారం న్యాయపరమైన సమీక్ష పరిమితం' అంటూ పిటిషన్‌ను కొట్టివేశారు. సింగిల్ జడ్జి నవంబర్ 14న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ నితీశ్‌కుమార్ పై కోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ కె.శరత్ విచారణ చేపట్టారు. ఎలాంటి అర్హతలు పేర్కొనకుండా సభ్యుల ఎంపిక చట్టవిరుద్ధమనీ, ఇష్టం వచ్చిన వారిని, రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలను సభ్యులుగా నియమించే ప్రమాదం ఉంటుందని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ద్వి సభ్య ధర్మాసనం ముందు విచారణ ముగిసే వరకు ఇందిరమ్మ కమిటీలను నిలుపుదల చేయాలని కోరారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'పిటిషన్లు వేసే అర్హత వారికి లేదు. రాష్ట్రంలో ఇండ్లు లేని వారి కోసం ఆరు హామీల్లో భాగంగా ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మించనుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ కొనసాగుతోంది. పథకాలను ఎలా అమలు చేయాలనే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. సింగిల్ జడ్జి అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తీర్పు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఈ దశలో కమిటీలను నిలుపుదల చేయవద్దు' అని విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. కమిటీల ఏర్పాటుపై స్టే ఇచ్చేందుకు తిరస్కరించింది. కౌంటర్ వేయాలని సర్కార్‌ను ఆదేశిస్తూ, విచారణ వాయిదా వేసింది.

భారతీయులకు 10 లక్షల నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు

- అమెరికా రాయబార కార్యాలయం ప్రకటన

న్యూఢిల్లీ : వరుసగా రెండో సంవత్సరం కూడా భారతీయులకు పది లక్షలకు పైగా నాన్-ఇమ్మిగ్రెంట్ (వలసేతర) వీసాలు జారీ చేశామని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. వీటిలో పర్యాటక వీసాలు కూడా రికార్డు సంఖ్యలో ఉన్నాయి. అమెరికాలో పర్యటించేందుకు భారతీయుల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను ఇది సూచిస్తోంది. పర్యాటక వీసాలను పెంచడంతో పాటు వచ్చే సంవత్సరం హెచ్-1బీ వీసా నవీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అమెరికా విదేశాంగ శాఖ భావిస్తోంది. భారత్ నుండి అమెరికా వెళ్లే కార్మికులకు ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. గత నాలుగు సంవత్సరాల కాలంలో అమెరికా వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య ఐదు రెట్లు పెరిగింది. ఈ ఏడాది మొదటి 11 నెలల్లో ఇరవై లక్షల మందికి పైగా భారతీయులు అమెరికాలో పర్యటించారు. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది 26 శాతం అధికం. ప్రస్తుతం అమెరికాలో యాభై లక్షల మంది భారతీయులకు నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు ఉన్నాయి. అమెరికా విదేశాంగ శాఖ ప్రతి రోజూ వేలాది వీసాలు జారీ చేస్తోంది.

రఘుపతి రాఘవ భజనలో

అల్లా పేరు ఉన్నదని..

భోజ్‌పురి గాయకురాలిని అడ్డుకున్న సంఘీయులు



పాట్నా : మతతత్వ బీజేపీది ఎంతటి విద్వేష స్వభావమో తెలిసిందే. మహాత్మా గాంధీజీకి అత్యంత ప్రీతిపాత్రమైన 'రఘుపతి రాఘవ రాజారామ్' భజనను ఆలపించేందుకు భోజ్‌పురి గాయకురాలు దేవి చేసిన ప్రయత్నాలను కమల దళం నాయకులు అడ్డుకున్నారు. దానికి కారణం ఆ భజనలో అల్లా పేరు ఉండడమే. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 25న బీహార్ రాజధాని పాట్నాలో బీజేపీ ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.కానీ బీజేపీ శ్రేణుల నిరసనకు ఆ కార్యక్రమం వేదికగా మారింది. 'రఘుపతి రాఘవ రాజారాం' అనే సంప్రదాయ గీతాన్ని గాంధీజీ సవరించి 'ఈశ్వర అల్లా తేరే నామ్. సబ్‌కో సన్మతి దే భవగవాన్' అనే వాక్యాన్ని కలిపారు. దేశంలో ఈ కీర్తనకు అత్యంత ప్రాచుర్యం లభించిన విషయం తెలిసిందే. అయితే కార్యక్రమంలో భోజ్‌పురి గాయకురాలు దేవి ఈ కీర్తనను ఆలపించగానే బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.

కేంద్ర మాజీ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే సహా పలువురు నాయకులు ఆమె నుండి మైక్రోఫోన్ లాక్కొని జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. అల్లా పేరును ఉచ్ఛరించినందుకు క్షమాపణ చెప్పాలంటూ గాయకురాలిపై ఒత్తిడి తెచ్చారు. దీంతో చేసేదేమీ లేక ఆమె ఆ పని చేసింది. ఈ ప్రపంచం యావత్తూ తన కుటుంబమేనన్నది హిందూమతం భావన అని, విశ్వాసం ఏదైనా ప్రజలందరికీ దేవుని ఆశీస్సులు ఉంటాయని ఆ మతం నమ్ముతుందని, అలాంటప్పుడు హిందూ మత విశ్వాసాలు మూర్తీభవించిన వాక్యానికి ఎందుకు అభ్యంతరం చెబుతున్నారో అర్థం కావడం లేదని దేవి ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీజీ పేరుతో ఉన్న హాలు (బాపూ సభాఘర్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కాగా భజనకు అంతరాయం కలిగించడంపై ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ మండిపడ్డారు.

'సంఘీయులు, బీజేపీ వారు జై సియారామ్, జై సీతారామ్ అనే పేరును, నినాదాన్ని అసహ్యించుకుంటున్నారు. ఎందుకంటే అది సీతామాతను కొనియాడుతోంది' అని ఆయన ట్వీట్ చేశారు. వీరంతా ముందు నుండీ మహిళలకు వ్యతిరేకులని, అందుకే జై సీతారాముకు బదులు జై శ్రీరాం నినాదంతో వారు దేశ జనాభాలో సగమైన మహిళలను అవమానిస్తున్నారని ఆరోపించారు. బాపూజీ పేరిట నిర్మించిన ఆడిటోరియంలో గాయకురాలు దేవి బాపూ భజనను ఆలపించారని, సీతారామ్ అని అన్నారని, అలా అన్నందుకు బీజేపీ సభ్యులు ఆమెకు క్షమాపణ చెప్పాలని కోరారని, జై సీతారామ్‌కు బదులు జై శ్రీరాం అని నినదించాలని ఒత్తిడి తెచ్చారని వివరించారు. ఈ సంఘీయులు సీతా మాత సహా మహిళలను ఎందుకు అవమానిస్తున్నారని లాలూ ప్రశ్నించారు. కాగా అల్లా పేరును ఉచ్ఛరించడం బీజేపీ నాయకులకు ఇష్టం లేదని, గాంధీజీ పట్ల వారికి ఉన్న ద్వేషభావాన్ని, గాడ్సే పట్ల ఉన్న ప్రేమను ఇది సూచిస్తోందని ప్రతిపక్షానికి చెందిన పలువురు నాయకులు విమర్శించారు.

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి టెండర్లు

(మొదటిపేజీ తరువాయి)

అప్పటి ప్రభుత్వం భావించింది. దీనికి అవసరమైన అలైన్‌మెంటును రూపొందించి కేంద్రానికి పంపింది. ఆ తర్వాత కేంద్రం ఆమోదించింది. కాగా భూసేకరణలో కొంత జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కారు తదుపరి భూసేకరణకు చేపట్టింది.

దక్షిణభాగానికి నో టెండర్! ముందుకురాని కన్సల్టెంట్లు
రీటెండర్లకు ఆహ్వానానికి ఏర్పాట్లు

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించాలనుకుంటున్న ట్రిపుల్ దక్షిణ భాగం సమగ్ర ప్రాజక్టు నివేదిక(డీపీఆర్) తయారీకి కన్సల్టెంటు సంస్థలు ముందుకు రాలేదు. గ్లోబల్ టెండర్లు ఆహ్వానించి, నెల రోజుల గడువిచ్చినా ఒక్క సంస్థ కూడా ముందుకు రాకపోవడంతో సోమవారం మళ్లీ టెండర్లు ఆహ్వానించాలని ఆర్అండ్‌బీ అధికారులు నిర్ణయించారు.

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతుండగా, దక్షిణ భాగం పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని నిర్ణయించిన విషయం విధితమే. ఇందులో భాగంగా దక్షిణ భాగం కోసం గతంలో రూపొందించిన అలైన్‌మెంటులో మార్పులు చేసిన ప్రభుత్వం, దీనికి అవసరమైన సమగ్ర ప్రాజక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనకు నవంబర్ 25న గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. శనివారం టెండర్లు తెరవగా, ఒక్క టెండరు కూడా దాఖలు కాకపోవడం గమనార్హం. సోమవారం రీటెండర్ చేయనున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి.

'నో టెండర్'పై అనుమానాలు....

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని తమకు అనుకూలంగా నిర్మించుకోవాలని ప్రభుత్వంలోని పెద్దలు సంకల్పించినట్టు అనుమానాలు వ్యక్తమవుతన్నాయి. ఇందులో భాగంగా గతంలో రూపొందించిన అలైన్‌మెంటును మార్చినట్టు విమర్శలున్నాయి. అంతేకాదు, ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి సంబంధించి సమగ్ర అధ్యయనం, భూసేకరణ, డీపీఆర్ తయారీ తదితర అన్ని అంశాలపై ఓ ఉన్నతస్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ పలు దఫాలు సమావేశమైంది. ఉన్నతసాథయిలో కూడా దక్షిణ భాగం అలైన్‌మెంటు, అభివృద్ధిపై సమావేశాలు జరిగాయి. అయినా డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్ల నుంచి స్పందన రాకపోవడం పట్ల అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి కోమటిరెడ్డి హర్షం

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి టెండర్లను ఆహ్వానించడం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సీఎం రేవంత్ నేతృత్వంలో పలుమారుల ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసినట్టు చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి ఆర్ఆర్ఆర్ ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు.

టెండర్ల వివరాలు....

ప్యాకేజీ	ఎక్కడి నుంచి ఎక్కడికి	కి.మీ.లు	వ్యయం(రూ. కోట్లలో)
ప్యాకేజీ-1	సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్-రెడ్డిపల్లి	34.518	1529.19
ప్యాకేజీ- 2	రెడ్డిపల్లి-ఇస్లాంపూర్	26	1114.80
ప్యాకేజీ- 3	ఇస్లాంపూర్- ప్రజ్ఞాపూర్	23	1184.81
ప్యాకేజీ-4	సిద్దిపేట్ జిల్లా ప్రజ్ఞాపూర్- రాయగిరి	43	1728.22
ప్యాకేజీ- 5	రాయగిరి- తంగడపల్లి	35	1547.04
మొత్తం		161.518	7104.06

పీఆర్టీయూ అభ్యర్థులకు ఒకేషనల్ టీచర్స్ యూనియన్ మద్దతు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూటీఎస్) అభ్యర్థులకు ఒకేషనల్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌వీటీయూఎస్) మద్దతు ఇస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్‌కుమార్, శ్రీనివాస్, వెంకటరెడ్డి,రెడ్డి, పుల్గం దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం మద్దతు లేఖను మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి సమక్షంలో పీఆర్టీయూటీఎస్ నేతలకు అందచేశారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి పీఆర్టీయూటీఎస్ అభ్యర్థులుగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కరీంనగర్-మెదక్-నిజామాబాద్ -ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి వంగ మహేందర్‌రెడ్డి పోటీచేస్తున్నారని తెలిపారు. వీరికి తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు.

బీఎస్ఎన్ఎల్‌లో మళ్లీ విఆర్ఎస్

- 19వేల మంది ఉద్యోగులపై వేటు..!

న్యూఢిల్లీ : దేశంలోని దిగ్గజ ప్రయివేటు టెల్కోలకు ఇటీవల తీవ్ర పోటీని ఇస్తోన్న బీఎస్ఎన్ఎల్‌ను మళ్లీ నీరుగార్చడానికి.. ఆ సంస్థలోని వేలాది ఉద్యోగులను ఇంటికి పంపే కుట్ర జరుగుతోందని సమాచారం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బీఎస్ఎన్ఎల్ బోర్డు స్వచ్ఛంద పదవీ విరమణ ప్రణాళిక (విఆర్ఎస్)ను రూపొందిస్తోందని సమాచారం. విఆర్ఎస్ 2.0 ద్వారా దాదాపు 18,000 నుండి 19,000 మంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ.1,500 కోట్లు వ్యయం చేయనుందని సమాచారం. దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాలు, గ్రామాలలో 4జి వంటి అధునాతన నెట్‌వర్క్ టెక్నాలజీని ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న బిఎస్ఎన్ఎల్.. తక్కువ టారీఫ్‌లతో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలకు తీవ్ర పోటీని ఇస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగుల తొలగింపుతో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోనున్నాయే వేచి చూడాలి. విఆర్ఎస్ ప్రతిపాదనకు సోమవారం బీఎస్ఎన్ఎల్ బోర్డు అమోదం తెలిపిందని రిపోర్టులు వస్తోన్నాయి. దీనికి టెలికమ్యూనికేషన్ శాఖ డిఒటి ఆమోదాన్ని కోరింది. డిఒటి అనంతరం ఈ ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వ శాఖ అంగీకరిస్తే.. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ కూడా ఆమోదించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా 4జి సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ముందే ఖర్చులు తగ్గించుకునే చర్యలు చేపడుతోన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. కాగా.. విఆర్ఎస్ ప్లాన్‌పై ఇంకా అంతర్గతంగానే చర్చలు జరుగుతున్న బిఎస్ఎన్ఎల్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. తాజా తొలగింపులు బిఎస్ఎన్ఎల్ మానవ వనరుల నిర్వహణకు సంబంధించిన ఖర్చులో 38 శాతం వరకు తగ్గనుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం శ్రామిక శక్తి నిర్వహణ కోసం ఏడాదికి సుమారు రూ.7,500 కోట్లు ఖర్చు చేస్తోంది. తాజా ప్రతిపాదనతో రూ.5,000 కోట్ల వరకు తగ్గించాలని లక్ష్యం. ఆర్థిక సంవత్సరం 2023-24లో బిఎస్ఎస్ఎల్ ఆదాయం



బిజినెస్

రూ.21,302 కోట్లుగా ఉంది. గత సంవత్సరం రూ.20,699 కోట్లతో పోలిస్తే పెరిగింది. ప్రస్తుతం సంస్థలో మొత్తం 55,000 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 25,000 మంది ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగులు కాగా 30,000 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లుగా పని చేస్తున్నారు.

ఈ ఏడాది జూన్‌లో ప్రయివేటు టెల్కోలు భారీగా టారీఫ్‌లు పెంచడంతో వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ టెల్కో రీఛార్జ్ ప్లాన్ల ధరలు తక్కువగా ఉండటంతో బిఎస్ఎన్ఎల్ వైపు మళ్లుతున్నారు. అయితే బిఎస్ఎన్ఎల్ ఇంకా పూర్తి స్థాయిలో 4జి సేవలు తీసుకురావాల్సి ఉంది. అలాగే 5జి సేవలను కూడా ప్రారంభించాల్సి ఉంది. ఈ ఏడాది రిలయన్స్ జియో తొలుత భారీగా టారీఫ్‌లను పెంచడం.. ఆ బాటలోనే భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు 27 శాతం వరకు టారీఫ్‌లను పెంచేశాయి. ఈ దెబ్బతో అక్టోబర్ నెలలో బిఎస్ఎన్ఎల్ కొత్తగా మరో 5 లక్షల మంది ఖాతాదారులు చేరారు. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కూడా 8.5 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. ఆగస్టులో 25.3 లక్షల మంది, అంతక్రితం నెల జులైలోనూ 29.3 లక్షల మంది కొత్తగా వచ్చి చేరారు. నాలుగు మాసాల్లో బిఎస్ఎన్ఎల్ 68 లక్షల పైనా ఖాతాదారులను ఆకర్షించింది. టెలికం దిగ్గజం రిలయన్స్ జియో అక్టోబర్‌తో ముగిసిన నాలుగు మాసాల్లో మొత్తంగా 1.65 కోట్ల ఖాతాదారులను పోగొట్టుకుంది. దీంతో 39.9 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బిఎస్ఎన్ఎల్ 8.50 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

పెరిగిన కుటుంబ వ్యయాలు



- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తగ్గిన అంతరాలు
- హెచ్‌సిఇఎస్ సర్వే

న్యూఢిల్లీ : ప్రజల కుటుంబ వ్యయాలు పెరిగిపోయాయని ప్రభుత్వ సర్వేలు స్వయంగా చెబుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 2023 నుండి జులై 2024 మధ్య కాలంలో తలసరి వ్యయం 3.5 శాతం పెరిగిందని కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్)లో తేలింది. కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించిన ఈ రిపోర్ట్ ప్రకారం.. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగ అసమానతల తగ్గుదలని సూచిస్తుందని పేర్కొంది. హెచ్‌సిఇఎస్‌లో 2023 ఆగస్ట్ నుంచి.. 2024 జులై మధ్య దేశ వ్యాప్తంగా 2,61,953 మందిని సర్వే చేయగా.. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 1,54,357 మందిని.. పట్టణ ప్రాంతాల్లో 1,07,596 మంది నుంచి ఈ వివరాలు సేకరించింది. సూక్ష్మ ఆర్థిక గణంకాల ధోరణులను అంచనా వేయడానికి, పేదరిక స్థాయిలను అంచనా వేయడానికి, రిటైల్ ద్రవ్యోల్బణాన్ని కొలిచే వినియోగదారుల ధరల సూచి (సిపిఐ)ని రూపొందించడానికి కేంద్ర గణంకాల శాఖ దీన్ని ఉపయోగించనుంది. 11 ఏళ్ల తర్వాత ఈ రిపోర్ట్‌ను తయారు చేసింది. "2022-23 స్థాయి నుండి 2023-24లో పట్టణ, గ్రామీణ అంతరం మరింత తగ్గడంతో గ్రామీణ వినియోగంలో స్థిరమైన ఊపందుకుంది. పట్టణ, గ్రామీణ ఖర్చుల మధ్య అంతరం తగ్గుతుంది." అని గణంకాల మంత్రిత్వ శాఖ తెలిపింది. సగటు గ్రామీణ నెలవారీ తలసరి వ్యయం లేదా ఎంపిఇసి 2022-23 స్థాయిల కంటే 3.53 శాతం పెరిగి రూ.2,079కి చేరుకుంది. పట్టణ కుటుంబాల వ్యయం 3.48 శాతం పెరిగి రూ.6,996కి పెరిగింది. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు అధిక తలసరి వినియోగ వ్యయంలో ముందున్నాయి. నెలవారీ గృహ వినియోగ వ్యయంలో కేరళ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. కేరళ రాష్ట్రంలో గ్రామీణ కుటుంబాలు నెలకు రూ.6,611 వ్యయం చేస్తున్నాయి. పట్టణ కుటుంబాలు రూ.7,834 ఖర్చు చేస్తున్నాయి. తమిళనాడు గ్రామీణ ప్రాంతాల కుటుంబాలు నెలకు రూ.5,872, పట్టణ ప్రాంతాల్లో రూ.8,325 చొప్పున వ్యయం నమోదయ్యింది. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రూ.5,675, పట్టణ ప్రాంతాల్లో రూ.9,131 చొప్పున ఖర్చు అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ కుటుంబాలు రూ.6,107, పట్టణ ప్రాంతాల్లో రూ.9,877 చొప్పున వ్యయం అవుతోంది. కర్నాటకలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ.5,068, పట్టణ ప్రాంతాల్లో రూ.8,169 చొప్పున వ్యయం అవుతోంది.

తెలుగు విద్యార్థులకు రిలయన్స్ స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు తమ ప్రతిభతో భారీగా రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లను దక్కించుకున్నారు. ఎపిలోని 850 మంది విద్యార్థులు, తెలంగాణలోని 411 మంది విద్యార్థులు ఆ సంస్థ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం 1,261 మంది అభ్యర్థులు స్కాలర్‌షిప్ సాధించారు. దేశ వ్యాప్తంగా అందించిన తమ మొత్తం స్కాలర్‌షిప్‌ల్లో 25.22 శాతం వాటాను తెలుగు విద్యార్థులే పొందారని రిలయన్స్ ఫౌండేషన్ తెలిపింది. విద్యా సంవత్సరం 2024-25కు గాను దేశవ్యాప్తంగా సుమారు లక్ష మంది ఈ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోగా 5,000 మంది ప్రతిభావంతులైన అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులను రిలయన్స్ ఫౌండేషన్ ఎంపిక చేసింది.

రిలయన్స్ చేతికి కర్కినోస్ హెల్త్‌కేర్

ముంబయి : అంకాలజీ సేవలు అందించే హెల్త్‌కేర్ ప్లాట్‌ఫాం కర్కినోస్‌ను రూ.375 కోట్లకు సొంత చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ శనివారం వెల్లడించింది. రిలయన్స్ స్ట్రాటజిక్ బిజినెస్ వెంచర్స్ లిమిటెడ్ అవసరమైన షేర్ల కేటాయింపుతో కర్కినోస్ హెల్త్‌కేర్ కొనుగోలును పూర్తి చేసినట్లు స్టాక్ ఎక్స్చేంజీలకు రిలయన్స్ సమాచారం ఇచ్చింది. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, నిర్ధారించడం వంటి సాంకేతికతతో నడిచే వినూత్న పరిష్కారాలను కర్కినోస్ అందిస్తోంది. ఈ సంస్థ 2023 డిసెంబర్ వరకు దాదాపు 60 ఆసుపత్రులతో భాగస్వామ్యం కలిగి ఉంది.

చిన్న నగరాల్లో ఛార్జింగ్ సదుపాయాలపై దృష్టి

న్యూఢిల్లీ: దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాల్లో ఇవి ఛార్జింగ్ మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు టాటా ఇవి వెల్లడించింది. ఇందుకోసం వాటాదారులతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపింది. ఇవి ఛార్జింగ్ మౌలిక సదుపాయాల ఏర్పాటు, వేగవంతం కోసం ఆరు ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు (సిపిఒ)లు, రెండు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. వినియోగదారుల అవసరాల ప్రాధాన్యత నేపథ్యంలో ఇవి ఛార్జింగ్ మౌలికసదుపాయాల్లో పెట్టుబడులు పెడుతోన్నట్లు పేర్కొంది.

ప్రధానోపాధ్యాయుడిపై దాడికి టీపీటీఎఫ్ ఖండన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములుపై జరిగిన మతోన్మాదుల దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన దుండగులను చట్టప్రకారం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అనిల్‌కుమార్, నన్నెబోయిన తిరుపతి శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 21న పాఠశాలలో ఓ అబ్బాయిని లెక్కలు అడిగితే సరైన సమాధానం చెప్పనందుకు పక్కకు నిలబెట్టారని తెలిపారు.

అయితే అయ్యప్ప మాల వేసుకున్న స్టూడెంట్‌ను కాలితో తన్నాడనే తప్పుడు వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేసి, పథకం ప్రకారం కొంతమంది స్వాములను వెంటేసుకుని పాఠశాలకు వచ్చి నానా హంగామా సృష్టించి ఆ ప్రధానోపాధ్యాయుడని బెదిరించారని చెప్పారు.

మాల వేసుకున్న స్టూడెంట్‌తో పాటు ఇతర స్వాములు అనబడే వాళ్ల కాళ్లు మొక్కాలనీ, లేకుంటే సమస్య వేరేలా అవుతుందని అందరి కాళ్ళు మొక్కించడాన్ని అమానవీయ చర్యగా తాము భావిస్తూ, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో ఏమి జరిగిందో ఉపాధ్యాయులను, ఆ విద్యార్థి తల్లిదండ్రులను తెలుసుకోకుండా, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఒక దళిత ప్రధానోపాధ్యాయుడిని వేధించి భయపెట్టడం చట్ట వ్యతిరేక చర్యగా భావిస్తున్నామన్నారు. దీనిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తప్పుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనను ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొంగల వెంకట్, చవాన్ సుభాన్ సింగ్ మరో ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నిందితులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

GHMC
తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

క్ర. సం. 1 నిట్ నెం. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం. 13/EE-III(H)/GHMC/2024-25., తేది : 24-12-2024 పని యొక్క పేరు ఔట్‌సోర్సింగ్ సర్వీసెస్ అంచనా మొత్తం (రూ.లక్షలలో) 10.62 బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది & సమయం ప్రారంభ తేది : 27-12-2024 సా.04:00 గం. బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం 06-01-2025 సా.3:30 గం. ఆఫీసర్ పేరు & చిరునామా, సెల్ నెం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-3 (హౌసింగ్), జిహెచ్ఎంసి, 9963551524 మొత్తం : 01 పని 10.62 తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-3 (హౌసింగ్), జిహెచ్ఎంసి.
DIPR R.O.No.8423-PP/CL/ADVT/1/2024-25, Dt:28.12.2024

GHMC
తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఎల్‌బి నగర్ సర్కిల్-4, ఎంఆర్‌ఓ ఆఫీసు ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్.
ఇ-మెయిల్ : eec4.ghmc@gmail.com

కొటేషన్ ప్రకటన
కొటేషన్ నోటీసు నెం. EE/LBNR/LBNZ/06/2024-25., తేది : 28.12.2024

అర్హతగల ఫర్మ్‌ల నుంచి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నాం, ఏవైతే క్రింద సంతకం చేసినవారికి 02.01.2025న సా.11.00 గం. వరకు లేదా ముందుగా అందాలి మరియు అదే రోజున సా.12.00 గం.కు తెరువబడును. క్రింది ఐటెంల వివరణాత్మక ప్రత్యేకతలు మరియు పరీకరణ కొరకు మీరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్‌బి నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి ని ఆఫీసు పని గంటలలో సంప్రదించగలరు.

క్ర.సం.	ఐటెం యొక్క వివరణ	పరిమాణం	యూనిట్	మొత్తం
1	ప్రీ కాస్ట్ సిమెంట్ కాంక్రీట్ రింగుల యొక్క సరఫరా, డెలివరీ మరియు ఫిక్సింగ్, 1200 మి.మీ. వ్యాసం, 250 మి.మీ. ఎత్తు మరియు 40 మి.మీ. మందంతో.. సైటుకు అన్ని వస్తువుల ఖర్చు మరియు రవాణాతో కలిపి మరియు ఇంజనీర్-ఇన్-ఛార్జ్ నిర్దేశించిన విధంగా పని యొక్క పూర్తి.	1	ఒక్కోటి	
2	జిమ్ ఫ్లోరింగ్ కొరకు రబ్బర్ టైల్స్ సరఫరా మరియు ఫిక్సింగ్, ఫిక్సింగ్ ఛార్జీలు, రవాణాతో కలిపి మొత్తం (సైజు : 600 x 600 మి.మీ.)	1	ఒక్కోటి	
3	మిర్రర్స్ సరఫరా మరియు వ్యవస్థాపన సైజు : 2 అ.లు x 5 అ.లు	1	ఒక్కోటి	

షరతులు 1. కొటేషన్లు 02.01.2025న సా.11.00 గం. వరకు లేదా ముందుగా అందాలి మరియు అదే రోజున సా.12.00 గం.కు తెరువబడును., ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో, సర్కిల్-4, ఎల్‌బి నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి.
2. ఏకారణం తెలుపకుండానే కొటేషన్లను రద్దు చేయు హక్కును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్‌బి నగర్ వారు కలిగియున్నారు.
సంబంధిత అధికారి చిరునామా :ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్‌బి నగర్ సర్కిల్-4,జిహెచ్ఎంసి, హైదరాబాద్.

సం./- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్‌బి నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి.
DIPR R.O.No.8425-PP/CL/ADVT/1/2024-25, Dt:28.12.2024

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
లీగల్ డిపార్టుమెంట్,
నెం.145, సంతోమె హైరోడ్, (3వ అంతస్తు),
మైలాపూర్, చెన్నై-600004. ఫోన్: 044-4606 8200.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనప్పటి నుండి) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు రుణ ఖాతా నెంబరు మరియు తేది ప్రకారం ఎంటర్‌ప్రైస్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్‌పై తదుపరి వడ్డీతో దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి

సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో 09.11.2022న గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారిచే ఆమోదించిన స్కీమ్ ఆఫ్ అమల్గామేషన్‌ను అనుసరించి మెసర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది. తదనంతరం, మెసర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను భారత ప్రభుత్వం, కార్పొరేట్ వ్యవహారాలమంత్రిత్వ శాఖ కింద రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీల ద్వారా ధృవీకరించబడిన "పేరు మార్పుకు అనుగుణంగా ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్" ప్రకారం 30.11.2022 నుండి మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మార్చిన పేరు అమలులోకి వస్తుంది. అందువల్ల, ప్రస్తుత నోటీసు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తేదీ నాటికి ఉనికిలో ఉన్నసెక్యూర్డు క్రెడిటార్ ద్వారా జారీచేయబడినది.

రుణగ్రహీతలు/తనఖాదారులు బకాయిలను తిరిగిచెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా తనఖాదారు/ హామీదారులు/ రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ సంతకందారుడు సరూల్ సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరుచట్టంలోని సెక్షన్ 13(4)క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు ఆస్తిని 26 డిసెంబర్, 2024 తేదీన స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

హామీదారులు/తనఖాదారులు మరియు రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు మరియులావాదేవీలు జరపదలచిన వారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లింపుటకు లోబడి వుంటుంది.

సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్13 యొక్కఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

క్ర.సం: 1 : రుణగ్రహీత/ తనఖాదారు/హామీదారు పేరు మరియు చిరునామా: (1) మెసర్స్ యాక్సిస్ స్ట్రక్చరల్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ సమ్మెట వీరవెంకటేశ్వర రావు, తండ్రి హరినాథ్ బాబు, నివాసం: డోర్ నెం5-49, సర్వే నెం.303, రామిరెడ్డి నగర్ ప్రక్కన, జీడిమెట్ల, హైదరాబాద్-500055. (2) శ్రీమతి సమ్మెట మంజుల, భర్త లేట్ ఎస్. రవి శంకర్ (హామీదారు), ఫ్లాట్ నెం.207, వాహిణీ టవర్స్, ఏ.ఎస్.రావునగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. (3) శ్రీమతి ఎస్.సుభాషిణి, (హామీదారు) భర్త శ్రీ సమ్మెట వీరవెంకటేశ్వర రావు, నివాసం:ఫ్లాట్ నెం.303, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. (4) మిస్ డి.లక్ష్మి ప్రసన్న, (హామీదారు), తండ్రి డి.వెంకట రామినీడు, (హామీదారు), నివాసం:డోర్ నెం.306, ఇ-బ్లాక్, ఎన్‌విఎల్ గోదావరి, జీడిమెట్ల, హైదరాబాద్-500 055. (5) శ్రీ కె.సత్యశ్రీధర్, (హామీదారు), నివాసం: ఫ్లాట్ నెం.2-136/299, ఉషోదయ కాలనీ, గాజులరామారం, జీడిమెట్ల, ఉషా ముల్లపూడి హాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్-500055, (6) శ్రీమతి సమ్మెట మంజుల, భర్త లేట్ఎస్.రవి శంకర్, (లేట్ ఎస్.రవిశంకర్, హామీదారు మరణించినప్పటి నుండి చట్టబద్ధ వారసులు), (7) శ్రీ సమ్మెట ధృవ, తండ్రి లేట్ ఎస్.రవిశంకర్, (లేట్ ఎస్.రవిశంకర్, హామీదారు మరణించినప్పటి నుండి చట్టబద్ధ వారసులు)-మైనర్‌గా ప్రతినిధియైన సహజ సంరక్షకులు సమ్మెట మంజుల (తల్లి) మరియు (8) మిస్ సమ్మెట ప్రథమ్య, తండ్రి లేట్ ఎస్.రవిశంకర్, (లేట్ ఎస్.రవిశంకర్ యొక్క చట్టపరమైన వారసుడు, మరణించినప్పటి నుండి హామీదారు) మైనర్‌గా ప్రతినిధియైన సహజ సంరక్షకులు సమ్మెట మంజుల (తల్లి), అందరి నివాసం: ఫ్లాట్ నెం.207, వాహిణీ టవర్స్, ఏ.ఎస్.రావునగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. డిమాండ్ నోటీసు తేది: 19.09.2024, లోన్ అగ్రిమెంట్ నెం.CTFHMYTN0000904, లోన్ అగ్రిమెంట్ తేది: 21.03.2011, పూర్తి బాకీపడిన మొత్తం: ఎంటర్‌ప్రైస్ ఫైనాన్స్ రుణ ఖాతాలో 18.09.2024 నాటికి మాకు బకాయిమొత్తం రూ.26,23,93,122/- (రూపాయలు ఇరవై ఆరు కోట్ల ఇరువై మూడు లక్షల తొంబై మూడు వేల నూటా ఇరువైనాలుగు మాత్రమే), 19.09.2024 నుండి తదుపరి వడ్డీతో.

క్రసం. 2: రుణగ్రహీత/ తనఖాదారు/హామీదారు పేరు మరియు చిరునామా: (1) మెసర్స్ యాక్సిస్ స్ట్రక్చరల్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ సమ్మెట వీర వెంకటేశ్వర రావు, తండ్రి హరినాథ్ బాబు, (2) శ్రీ సమ్మెట వీర వెంకటేశ్వర రావు (హామీదారు), తండ్రి ఎస్.హరినాథ్ బాబు, ఇరువురి నివాసం: నివాసం డోర్ నెం.5-49, సర్వే నెం.303, రామిరెడ్డినగర్ ప్రక్కన, జీడిమెట్ల, హైదరాబాద్-500055. (3) మిస్ డి.లక్ష్మి ప్రసన్న, (హామీదారు), తండ్రి డి. వెంకట రామినీడు, (హామీదారు), నివాసం: డోర్ నెం.306, ఇ-బ్లాక్, ఎన్‌విఎల్ గోదావరి, జీడిమెట్ల, హైదరాబాద్-500055. (4) శ్రీమతి సమ్మెట మంజుల, (లేట్ ఎస్. రవి శంకర్, హామీదారు మరణించినప్పటి నుండి చట్టబద్ధ వారసులు) భర్త లేట్ ఎస్. రవిశంకర్, (5) శ్రీ సమ్మెట ధృవ, (లేట్ ఎస్.రవిశంకర్, హామీదారు మరణించి నప్పటి నుండి చట్టబద్ధ వారసులు) తండ్రి లేట్ రవిశంకర్, -మైనర్‌గా ప్రతినిధియైన సహజ సంరక్షకులు సమ్మెట మంజుల (తల్లి), మరియు (6) మిస్ సమ్మెట ప్రథమ్య, (లేట్ ఎస్. రవిశంకర్, హామీదారు మరణించినప్పటి నుండి చట్టబద్ధ వారసులు) తండ్రి లేట్ ఎస్.రవిశంకర్,-మైనర్‌గా ప్రతినిధియైన సహజ సంరక్షకులు సమ్మెట మంజుల(తల్లి), అందరి నివాసం: ఫ్లాట్ నెం.207, వాహిణీ టవర్స్, ఏ.ఎస్.రావునగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. డిమాండ్ నోటీసు తేది: 19.09.2024, లోన్ అగ్రిమెంట్ నెం.HMYTNTF02270001, లోన్ అగ్రిమెంట్ తేది: 27.01.2012, పూర్తి బాకీపడిన మొత్తం: ఎంటర్‌ప్రైస్ ఫైనాన్స్ రుణ ఖాతాలో 18.09.2024 నాటికి మాకుబకాయివున్న మొత్తం రూ.12,02,00,531/-(రూపాయలు పన్నెండు కోట్ల రెండు లక్షల ఐదు వందల ముప్పై ఒకటి మాత్రమే), 19.09.2024 నుండి తదుపరి వడ్డీతో.

ఆస్తుల షెడ్యూలు : షెడ్యూలు-ఎ : పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు ఉప-జిల్లా, నిడదవోలు గ్రామ ఖాతాలు.

క్ర సం.	ఆర్.ఎస్. నెం.	విస్తీర్ణం ఎక/సెంట్లు	క్ర సం.	ఆర్.ఎస్. నెం.	విస్తీర్ణం ఎక/సెంట్లు	క్ర సం.	ఆర్.ఎస్. నెం.	విస్తీర్ణం ఎక/సెంట్లు
1	D. No. 3-1-13/1	0.149	5	353/1B	1.52	9	353/1B	1.50
2	353/1B	1.475	6	353/1B and 3	1.40	10	D. No. 2-11-36/ A	0.80
3	358/2	0.65	7	353/1B	1.50	11	D.No.2-11-39	0.23
4	358/3	0.97	8	353/1B	1.70		మొత్తం	11.89

సరిహద్దులు: తూర్పు:ఆర్.ఎస్.నెం.342 & 358లోని రైల్వే ల్యాండ్-1974 లింకులు, పడమర: ఆర్.ఎస్. నెం.లు353/1-బి/10, 353/3బి, 353/3ఎలో ఏపిఎస్ఐబి ల్యాండ్-1225 లింకులు, ఉత్తరం: ఆర్.ఎస్. నెం.లు 358/3, 357, 353/1ఎలో ల్యాండ్ మరియు ఎపిఎస్ఐబి ల్యాండ్, దక్షిణం: ఆర్.ఎస్.నెం.352లో రోడ్డు-1153 లింకులు. ఈ విస్తీర్ణం ఎక.11.89 సెంట్ల ల్యాండ్. షెడ్యూలు-బి: పశ్చిమ గోదావరి జిల్లా, నడదవోలు నాప-జిల్లా, నిడదవోలు గ్రామ ఖాతాలు. క్ర.సం.1 : ఆర్.ఎస్.నెం.353/1బి, విస్తీర్ణం ఎక/సెంట్లు-0.635, క్ర.సం.2: ఆర్.ఎస్.నెం.353/1బి, విస్తీర్ణం ఎక/సెంట్లు-1.41. మొత్తం-2.045, సరిహద్దులు : తూర్పు: షెడ్యూలు-ఎ ఆస్తిలో ల్యాండ్, పడమర: షెడ్యూలు -ఎ ఆస్తిలో ల్యాండ్, ఉత్తరం : షెడ్యూలు-ఎ ఆస్తిలో ల్యాండ్, దక్షిణం: 30 అ.ల వెడల్పు రోడ్డు. విస్తీర్ణం ఎక. 2.045 సెంట్ల ల్యాండ్ కలదు.

తేది: 26-12-2024
అధీకృత అధికారి & వైస్ ప్రెసిడెంట్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్-సెక్యూర్డు క్రెడిటార్

ఫెడరల్ వ్యవస్థను ఖూనీ చేసే కుట్రలు

జమిలి ఎన్నికలు ప్రమాదకరం

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- రాహుల్ శిష్యుడు రేవంత్‌రెడ్డికి అదానీతో దోస్తీ
- రూ.12400 కోట్ల ఒప్పందాల సంగతేందీ?
- ఫార్మా విషయంలో ఈ ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలి
- ఎర్రజెండా పోరాట ఫలితమే లగచర్ల రైతుల విజయం
- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా 10వ మహాసభ బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

'జమిలి ఎన్నికలు ఈ దేశానికి ప్రమాదకరం. ఫెడరల్ వ్యవస్థను బీజేపీ ఖూనీ చేసే కుట్ర చేస్తోంది. కేంద్రీకృత పాలనకు ఒడిగడుతోంది. ప్రాంతీయ పార్టీలకు మనుగడ లేకుండా పోతుంది. జమిలి విధానంపై పోరాటం చేసేందుకు సిద్ధం కావాలి. రాష్ట్రాల హక్కులపై కేంద్రం పెత్తనం చేయాలని చూస్తోంది. ఇది అమలైతే రాష్ట్రాలు ప్రమాదంలో చిక్కుకుంటాయి' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రెండ్రోజులపాటు జరగనున్న సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా 10వ మహాసభ సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. ఆర్టీసీ డిపో నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సీపీఐ(ఎం) శ్రేణులు బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో తమ్మినేని ప్రసంగించారు.

140 కోట్ల ప్రజల మనోభావాలను కించపర్చేలా అమిత్‌షా వాఖ్యలు చేశారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులతో గద్దెనెక్కిన మోడీ అమిత్‌షా వ్యాఖ్యల విషయంలో మౌనం ప్రదర్శించడం సిగ్గు చేటన్నారు. అంబేద్కర్ ఒక కులానికో మతానికో సంబంధించిన వ్యక్తి కాదని, దేశ ప్రజలందరూ సమానత్వంతో సామాన హక్కులు కలిగి ఉండాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. మోడీకి చంద్రబాబు, నితీష్‌తో దోస్తీ ఉన్నప్పటికీ ఆయన వైఖరిలో ఎలాంటి మార్పూ రావడం లేదన్నారు. మత విద్వేషాలు, శాంతి భద్రతల విషయంలో ఏమార్పూ కన్పించడం లేదన్నారు.అదానీ విధానాలను రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నప్పటికీ తెలంగాణలో ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టడం ఏంటో అర్థంకాని విషయమన్నారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ. 100 కోట్ల చెక్కును తిరిగి ఇచ్చినట్టు బహిరంగంగా చెప్పారు కానీ అంతర్గతంగా రూ.12 వేల 400 కోట్లతో జరిగిన ఒప్పందాన్ని ఎందుకు చెప్పడం లేదని తమ్మినేని ప్రశ్నించారు. దీనిపై సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదానీ సోలార్ ప్లాంట్స్ నిర్మాణంతో విద్యుత్ ఉత్పత్తి చేసి విక్రయించే క్రమంలో ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందాల విషయంలో అమెరికా ప్రభుత్వం అదానీపై కేసులు పెట్టిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మా భూములను రైతులకు తిరిగి ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఫార్మాసిటీపై స్పష్టత ఇవ్వడం లేదన్నారు. భూములు తిరిగి ఇవ్వకపోగా మరో 1700 ఎకరాలు భూములను తీసుకోవాలని ప్రయత్నిస్తోందన్నారు. రైతుల భూములను విదేశీ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలు చేస్తోందన్నారు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం 3వేల ఎకరాలు సేకరించేందుకు పూనుకున్నారన్నారు. దీనిపై రైతులు తిరుగుబాటు చేయాల్సి వచ్చిందన్నారు. ఆ ప్రాంతంలో సీపీఐ(ఎం) బృందం పర్యటించి వివరాలు సేకరించి.. ఫార్మాను వెనక్కి తీసుకోవాలని సీఎంని కలిసి అసలు విషయాలు విన్నవించిందన్నారు. ఆ ఫలితంగానే లగచర్లలో ఫార్మాను రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. భవిష్యత్‌లో పేదల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, డీజీ నర్సింహారావు, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, సీనియర్ నాయకులు పి.జంగారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, మధుసూదన్‌రెడ్డి, జగదీష్, శోభన్, రాజు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

లాల్ సలామ్ డాక్టర్ మన్మోహన్ సింగ్

- ఆయన ఒక చురుకైన రాజకీయ వ్యూహకర్త
- భారత మాజీ ప్రధాని గురించి సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్



న్యూఢిల్లీ : రెండ్రోజుల క్రితం కన్నుమూసిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఒక చురుకైన రాజకీయ వ్యూహకర్త అనీ, ఆయనకు ఒక విజన్ ఉన్నదనని సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్ కొనియాడారు. ప్రధానిగా మన్మోహన్ పాలన, ఆయన నేతృత్వంలోని యూపీఏ పాలన గురించి జాన్ బ్రిట్టాస్ గుర్తు చేసుకున్నారు. "నేను 2021 జూన్‌లో రాజ్యసభలో చేరాను. ఆ సమయంలో మన్మోహన్‌సింగ్‌తో మాట్లాడాను. ఆయన నా సీపీఐ(ఎం) అనుబంధం గురించి తెలుసుకొని ఒక దృఢమైన స్వరంతో.. 'ఏ ప్రభుత్వానికైనా యూపీఏ-1 రోల్ మోడల్' అని అన్నారు. ఈ సంకీర్ణానికి హరికిషన్ సింగ్ సుర్జీత్, జ్యోతిబసు వంటి నా నాయకులు చేసిన కృషికి రుణపడి ఉంటా. డాక్టర్ మన్మోహన్‌సింగ్ అనుకూల నాయకత్వంతోనే ఇది సాధ్యమైంది. పెట్టుబడిదారీ విధానం లక్షలాది మందిని పేదరికం నుంచి విశ్వసించిన ముఖ్యమైన సంస్కరణల వ్యక్తి సింగ్. అయినప్పటికీ, బీజేపీని దూరం చేసేందుకు అవకాశం లేని భాగస్వామ్య పక్షాలు ఒక్కటయ్యాయి. యూపీఏ-1ను కుదిపేసిన, చివరికి కూటమి పతనానికి దారి తీసిన భారత్-అమెరికా అణు ఒప్పంద కల్లోలభరిత రోజులను నేను గుర్తు చేసుకోలేకపోయాను. అమెరికాకు ఆయనతో పాటు వచ్చిన మీడియా ప్రతినిధి బృందంలో నేనుకూడా ఉన్నాను. నేను సీపీఐ(ఎం)ఎంపీని అయినప్పటికీ, ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ.. మన్మోహన్‌సింగ్ నన్ను ఆయన పరివారంలో చేర్చుకున్నారు. ఆయన ఒక చురుకైన రాజకీయ వ్యూహకర్త అని నాకు అప్పుడు అర్థమైంది. 2009లో వామపక్షాల మద్దతు లేకుండా తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ-2 అనతి కాలంలోనే అవినీతిలో కూరుకుపోయింది. వామపక్షాలను పక్కన పెట్టటం అనేది యూపీఏ-2కి హాని కలిగించే ఒక ఖరీదైన తప్పు. అది బీజేపీ అధికారంలోకి రావటానికి మార్గం సుగమం చేసింది. యూపీఏ-1 హయాంలో వామపక్షాల ప్రభావంతో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ, ఆర్టీఐ, ఆహార భద్రత, విద్యా హక్కు, గిరిజన హక్కులు వంటి పథకాలు, కార్యక్రమాలను తీసుకొచ్చింది. ఈ విధానాలు అసమానతలను తగ్గించే లక్ష్యంతో ఉన్నాయి" అని వివరించారు. వామపక్షాలను దూరం చేసుకోవటం అటు కాంగ్రెస్ అధికారం కోల్పోవడానికీ, ఇటు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి మార్గం సుగమం చేసిందన్నారు.

మన్మోహన్‌సింగ్ సమదృష్టి, చిత్తశుద్ధి ఆయనను భారత రాజకీయాల్లో వేరు చేసిందని ఆయన తెలిపారు. "ఎల్‌కె అద్వానీ వంటి నాయకుల నుంచి వ్యక్తిగత దాడులు ఉన్నప్పటికీ.. మన్మోహన్‌సింగ్ తన సంయమనాన్ని కొనసాగించాడు. మౌనంగా ఉన్నాడు. 2004 నుంచి 2014 మధ్య ఆయన అనేక విలేకరుల సమావేశాలను నిర్వహించాడు.

ఆయన విదేశీ పర్యటనలో 72 సార్లు, వార్షిక సమావేశాలను పది సార్లు నిర్వహించటంతో పాటు 23 సంద ర్భాలలో రాష్ట్ర పర్యటనలపై పత్రికలతో మాట్లాడారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దుపై ఆయన చేసిన విమర్శ, పర్యవసానాల గురించి చేసిన హెచ్చరికలు భవిష్యవాణిగా నిరూపించబడ్డాయి. వామపక్షాలు ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్యవాదాన్ని సమర్థించాయి. మన్మోహన్‌సింగ్ కూడా తన పదవీకాలమంతా సమర్థించిన సూత్రాలివి. పాలన, జాతీయ ఐక్యతపై ఆయన అచంచలమైన దృష్టికి, చరిత్ర నిస్సందేహంగా ఆయనకు దయ చూపుతుంది. లాల్ సలామ్, డాక్టర్ సింగ్" అని జాన్ బ్రిట్టాస్ రాసుకొచ్చారు.

గౌలిపురా కబేళా స్థలంలో

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- అధికారులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్
- సీపీఐ(ఎం), ఆరెకటిక (సూర్యవంశీ) సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గౌలిపురా మున్సిపల్ కబేళాను అమ్ముకున్న జీహెచ్ఎంసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్కడ అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం), ఆరెకటిక (సూర్యవంశీ) సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌలిపురాలో నిజాం కాలం నుంచి 4.2 ఎకరాల్లో కబేళా నిర్వహణ ఉందని చెప్పారు. కొన్ని కారణాల వల్ల 2003లో హైకోర్టు ఆదేశాలతో కబేళా మూతపడిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ స్థలాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని కబ్జాదారులు యత్నిస్తున్నారని, వారికి జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు వంతపాడుతూ కోట్ల రూపాయల విలువైన స్థలం కోసం కుమ్మక్కై అమ్ముకున్నారని ఆరోపించారు. గౌలిపురాలోని 4.2 ఎకరాల భూమిని 2010లో అప్పటి హైదరాబాద్ కలెక్టర్ ప్రయివేటు వ్యక్తులకు మ్యుటేషన్ చేశారని వివరించారు. దాంతోపాటు 1961లో మరో మూడెకరాలను ఎంసీహెచ్ అధికారులు కొనుగోలు చేశారని, కానీ ఈ భూమి ఎవరి చేతిలో ఉందనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. 4.2 ఎకరాల స్థలాన్ని ప్రయివేటు వ్యక్తులు దక్కించుకోవడంతో.. మూడెకరాలపై ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో హైడ్రాకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఇప్పటి వరకు దీనిపై హైడ్రా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. ఏదైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా హైడ్రా కమిషనర్ రంగనాథ్ దీనిపై దృష్టి సారించి స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని, అఫిడవిట్ విషయంలో కుట్రలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గౌలిపురా మున్సిపల్ కబేళా స్థలంలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, కబ్జా చేసిన వ్యక్తులతో కుమ్మక్కైన రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై విచారణ జరిపించాలని కోరారు.

ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు.యశ్వంత్‌రావు, చైర్మెన్ జి.మహవీర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ.. గౌలిపురా స్థలం విషయంలో జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు ప్రయివేటు వ్యక్తులతో కుమ్మక్కై కనీసం కౌంటర్ దాఖలు చేయడం లేదని ఆరోపించారు. పైగా ఈ స్థలం తమది కాదని జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు జీహెచ్ఎంసీ కమిషనర్ పేరుతో కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ అధికారులను అడిగితే తెలియదని బుకాయిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ కె.ఇలాంబర్తిని కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) యాకత్‌పురా జోన్ సెక్రటరీ ఎం.బాలు నాయక్, హలీమ్, ఆరెకటిక సంఘం ట్రెజరర్ జె.బాబురావు, నాయకులు ఎస్.శివకుమార్, హరిలాల్, కె.రామ్, బి.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిని, సమాజాన్ని అనుసంధానం చేయాలి

- విజ్ఞానానికి మూలం ప్రశ్న : మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్
- విశ్వాసాల ప్రాతిపదికన విద్య ప్రమాదకరం : సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్
- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలో విద్యాసదస్సు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సమాజంలో జరుగుతున్న విషయాలన్నింటినీ పరిశీలించి జీవిత పాఠాలు బోధించే విధంగా తరగతి గదిని సమాజాన్ని అనుసంధానం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ప్రారంభమైన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో "భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతోంది" అనే అంశంపై నాగేశ్వర్ ప్రసంగించారు. తమ హక్కుల కోసం ఉపాధ్యాయులను సంఘటితం చేయడమే కాదు.. తరగతి గదిని సమాజాన్ని అనుసంధానం చేయాలని సూచించారు. అది యూటీఎఫ్ చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం సమాజ పరిణామాల్ని నేర్చుకోవాలని చెప్పారు. అప్పుడే నిత్య జీవితంలో సంతోషముంటుందన్నారు. నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. విజ్ఞానానికి మూలం ప్రశ్న అని ప్రస్తావిస్తూ.. ఆపిల్ పండు చెట్టుపై నుంచి కిందకు ఎందుకు పడింది, పైకి ఎందుకు వెళ్లలేదు అనే ప్రశ్న న్యూటన్‌కు ఉత్పన్నం కావడంతోనే భూమికి ఆకర్షణ శక్తి ఉందని న్యూటన్ సిద్ధాంతం వెలుగులోకి వచ్చిందని వివరించారు. "ఉపాధ్యాయుల ఆదాయంలో 30శాతం వరకు ఆదాయపు పన్ను కడుతున్నారు. అంబానీలు ఎంత ట్యాక్స్ కడుతున్నారో తెలుసా.. ఎప్పుడైనా ప్రశ్నించుకున్నారా? ఉపాధ్యాయులు కట్టే ట్యాక్స్ కంటే తక్కువ చెల్లిస్తున్నారు. కార్పొరేట్ ఐటీ కంటే పర్సనల్ ఐటీ ఎక్కువగా ఉంటుంది. కంపెనీల లాభాలు పెరుగుతున్నాయి. గత ఐదేండ్లలో కార్పొరేట్ కంపెనీల లాభాలు 4రెట్లు పెరిగాయి. అదానీ ఆస్తులు గత పదేండ్లలో 2000శాతం పెరిగాయి.. సామాన్యులకు పన్నుల రాయితీ ఇస్తే దాన్ని గృహ అవసరాలకు ఖర్చు చేస్తారు. కార్పొరేట్లకు రాయితీ ఇస్తే స్విస్ ఖాతాల్లోకి వెళ్తుంది" అని చెప్పారు. సంపద కొంతమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని, గౌతం అదానీ ఒకరోజు ఆదాయం రూ.16000కోట్లు అని, 22 కోట్ల మంది ఒక రోజు ఆదాయం ఒక్కొక్కరిది రూ.350 అని ఆర్‌ఎస్‌ఎస్ జనరల్ సెక్రటరీనే చెప్పారన్నారు.

పదేపదే అంబేద్కర్‌ను స్మరించడం వల్ల ఏమీ ప్రయోజనం దక్కదని, అదే పురాణాలను స్మరిస్తే పుణ్యం దక్కుతుందని పార్లమెంట్‌లో కేంద్రం హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారని అన్నారు. నేరుగా అంబేద్కర్‌ను విమర్శించడం కాకుండా ఆయన రచించిన రాజ్యాంగాన్ని పదేపదే స్మరిస్తే ఏమి వస్తుందనే అర్థం వచ్చేలా ఆయన మాటలున్నాయని విమర్శించారు. అయితే, మరణం అనంతరం స్వర్గం నరకం ఉందో లేదో తమకు తెలియదుగానీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని స్మరించడం వల్ల భూమి మీద ఉన్నంతకాలం నరకం నుంచి విముక్తి పొందొచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు అనవసర విషయాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకుండా ప్రశ్నలకు సోషల్ మీడియాను వేదికగా చేసుకోవాలని సూచించారు.

విద్య బాధ్యత .. ఉత్తమ పౌరులుగా తయారు చేయటం : కె. శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు



విద్య బాధ్యత ఏమిటంటే ఉత్తమ పౌరులుగా తయారు చేయటం అని సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్ చెప్పారు. "విద్యలో రాజ్యాంగ విలువలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయులకు అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకుంటూనే బోధన చేయాలని సూచించారు. సామాజిక స్పృహను కలిగి ఉండి.. మొత్తంగా విద్యారంగం సమస్యలు, దేశ సమస్యలపై తమకు తాము చైతన్యవంతం అవుతూనే విద్యార్థులను చైతన్యవంతం చేయాలని చెప్పారు. ఇది ఉపాధ్యాయులకు చాలా పెద్ద బాధ్యత అవుతుందని, అందుకు సిద్ధపడటానికి ఇక్కడ ఉపాధ్యాయులు చూపిస్తున్న చొరవకు ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగంపై అవగాహన ఉండాలన్నారు. విద్యారంగం బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా తీసుకోవడం లేదని, ఇప్పుడు పాఠశాలలను తగ్గించాలని చూస్తోందని అన్నారు. నూతన విద్యా విధానంలో రాజ్యాంగ చిత్తశుద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వాసాల ప్రాతిపదికన విద్యను ప్రోత్సహించటం ప్రమాదకరమని చెప్పారు. దేశంలో అనేక కుల, మత, భాషల సంస్కృతిని గౌరవించాలి కానీ ఇప్పుడు పాలకులు సాంస్కృతిక పెత్తందారీ విధానాన్ని తీసుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాజ్యాంగాన్ని, విద్యారంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గ్రామీణ ఉపాధ్యాయులు పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చదివించేలా ఆదర్శంగా నిలవాలన్నారు. మన పిల్లల్ని ప్రయివేటు బడుల్లో చదివిస్తూ ఇతర పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చదవమని చెప్పటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాల్లో మతతత్వ మూకలు పెచ్చరిల్లుతున్నాయని, ఇది ప్రమాదకరమని అన్నారు. మనుస్మృతి గొప్పదనే వారితోనే ప్రమాదమని చెప్పారు. ప్రశ్నించే తత్వం రాజ్యాంగ స్ఫూర్తి అని, దాన్ని నేడు అణచి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మూక సంస్కృతి వస్తోందని, గ్రామాల్లో ఉపాధ్యాయులు రాజ్యాంగ ఆదర్శాలను ప్రచారం చేయాలని సూచించారు. అమిత్‌షా వ్యాఖ్యలు కేవలం అంబేద్కర్‌ను అన్నట్టు కాదని, రాజ్యాంగం ఎందుకన్న అర్థం వచ్చేలా ఉందనేది గమనించాలని అన్నారు.

మతోన్మాద కుట్రల్ని ఎదుర్కోవాలి

ఎర్రజెండా విధానాలే దేశానికి ప్రత్యామ్నాయం

- విధ్వంసం,మత ఘర్షణలే బీజేపీ విధానం : సీపీఐ(ఎం) కేంద్రకమిటీసభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్

బీజేపీ దుర్మార్గపు మతోన్మాద శక్తుల్ని ఎదుర్కొనేందుకు, దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కునేందుకు సీపీఐ(ఎం), ఎర్రజెండా ప్రజా ఉద్యమాలు, సమరశీల పోరాటాలు అవసరమని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. స్టేషన్‌ఘనపూర్ మండల కేంద్రంలో బొట్ల శ్రీనివాస్ నగర్‌లో జరుగుతున్న సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభ రెండో రోజు ప్రతినిధుల సభకు శనివారం అధ్యక్షవర్గంగా రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బూడిద గోపి, మునిగెల రమేష్ వ్యవహరించారు.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ.. జనగామ జిల్లా పోరుగడ్డపై ఎర్రజెండా ఎగరేయడమే త్యాగాల ఉద్యమాలకు ప్రతిఫలం, అమరుల ఆశయాలకు నిజమైన నివాళిగా అభివర్ణించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చిన హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు. అమిత్‌సా తక్షణమే రాజీనామా చేయాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీకి ఇదేమీ కొత్త కాదని, 1949లో అంబేద్కర్ బొమ్మని ఆర్‌ఎస్‌ఎస్, జన సంఘ్, హిందూ మహాసభ వంటి బీజేపీ మతతత్వ శక్తులు కాల్చేసిన సంగతిని గుర్తు చేశారు. విధ్వంసం, మత ఘర్షణలే ఆ పార్టీ విధానాలని విమర్శిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయట్లేదని విమర్శించారు. రాష్ట్రంలో 31 లక్షల మంది ఇండ్లు లేని పేదలున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పోరాటాలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సింగారం రమేష్, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల వివరాలివ్వండి

- బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వేర్వేరు చోట్ల నమోదైన కేసుల వివరాలను అందజేయాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావును హైకోర్టు ఆదేశించింది. కేసులున్నాయని చెప్పి పాస్‌పోర్టు రెన్యువల్ చేయకపోవడాన్ని ఆయన హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై న్యాయస్థానం పాస్‌పోర్టు ఎందుకు రెన్యూవల్ చేయలేదో వివరణ ఇవ్వాలని కేంద్రంతోపాటు, పాస్‌పోర్టు ఆఫీసర్‌లకు నోటీసులు ఇచ్చింది. విచారణను జస్టిస్ మౌసమీ భట్టాచార్య వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేశారు.

వింతైన వంటకంబు..!

ప్రజల అనారోగ్యాలకు కారణమవుతున్న, ప్రాణాలకే ముప్పు తెస్తున్న వ్యాపారంపై ప్రభుత్వాలకు సరయిన నిఘా కానీ నియంత్రణ కానీ లేదు. అటువైపుగా ఆలోచించటమూ లేదు. ఎవరి ఆరోగ్యం వారి బాధ్యతే అన్నట్టుగా చూస్తున్నాయి ప్రభుత్వాలు. వ్యాపారాన్ని మాత్రం యథేచ్ఛగా సాగించటానికి తోడ్పాటునిస్తున్నాయి. ఈ వ్యాపారాలను నియంత్రించి ప్రజల ఆరోగ్యాలను ప్రభుత్వాలు కాపాడాలి. రుచుల మోజుల్లోపడి బయటి తిండిని తగ్గించుకుంటే మంచిదని దీనివల్ల తెలుసుకోవాలి. ఇంటివంటా.. వంట ఇల్లూ.. వర్థిల్లితేనే మనకు ఆరోగ్యం.



'వివాహ భోజనంబు వింతైన వంటకంబు వియ్యాలవారి విందు హ్హా.. హ్హా.. నాకె ముందు...' అంటూ మాయాబజారులో పాట వస్తుంటే, వంటకాల ప్రదర్శన భళే నోరూరిస్తుంది. భోజన ప్రియులకు మరీనూ. మానవ సామాజిక పరిణామంలో వంట కనుగొనడం ఓ గొప్ప ఆవిష్కరణ. పచ్చికాయలు, గడ్డలు, పండ్లు, ఆకులు, అలమలు ఏరుకుని తిన్న మానవుడు నిప్పు కనుగొన్న తరువాతనే వంట పంటకు మార్గమేసి ఉంటది. అదీ బహుశా మాంసాహారమయి ఉంటదని అనుకోవచ్చు. ఏది ఏమయినా వంట అనేది మానవుని 'రసా'యన శాస్త్ర అభివృద్ధికి ఒక సూచిక. వంటతోనే రుచుల వైవిధ్యత మరింత విస్తృతమైంది. వంటిల్లు, వంటగది, వంటగత్తె, వంట మనిషి, వంటల వల్లభుడు, నలభీములు.. ఇలా ఎన్ని ఏర్పడ్డాయి! స్త్రీలను వంట ఇంటికే పరిమితం చేసిన పరిణామాలు, సామూహిక వంటశాలలు, ఉమ్మడి వంటశాలలు ఇలా ఎన్నో వాటిని మనం చూస్తాము. వంట ఒక శాస్త్రంగా తయారైంది. మహిళల వంటపని వెలకట్టనిదిగా ఉంటోందన్న విమర్శ కూడా వెల్లువెత్తింది. వంటపని మహిళలకు ఓ గుదిబండగానూ మారింది.

అదలా ఉంచితే, అనేకానేక పనులు, ఒత్తిడి, ఆదాయ వ్యవహారాల్లోపడి ఇంట్లో వంటకు సమయాన్ని కేటాయించడం తగ్గిపోతున్నది. హోటళ్లు, కర్రీపాయింట్లు, మెస్‌లు ఇపుడు పట్టణాలలో, నగరాలలో విపరీతంగా పెరిగిపోయాయి. ఇంకేముంది హాయిగా రకరకాల రుచులకు ఒక్క ఆర్డరుతో భుజించవచ్చని భావిస్తున్నారు. అందులో స్విగ్గీ, జమాటోలాంటి ఏజెన్సీలు వచ్చేశాక పది నిముషాల్లో కోరుకున్న వంటకం ఇంటి ముందుంటుంది. ముఖ్యంగా నగరాల్లో విద్యార్థులు, కోచింగ్‌లు తీసుకునే వాళ్లు, ఉపాధి కోసం వచ్చిన వాళ్లు, ఎందరో హోటళ్ల తిండి మీదనే జీవితాలను లాగించేస్తున్నారు. ఇక వీకెండ్స్‌లో ఉద్యోగాలు, కుటుంబాలు ఇంటి వంటను దూరం పెట్టి కొత్త రుచుల కోసం, విశ్రాంతి కోసం బయట తినడం ఫ్యాషనయిపోయింది. అందుకనే ఆహార వ్యాపారం ఇపుడు అత్యంత పెద్దదిగా మారిపోయింది. ఉదయమే మనం చేసుకుని తినే అల్పాహారానికి సంబంధించిన ఇడ్లీ పండి, దోసెపిండిని షాపుల్లో ప్యాకెట్లలో తయారుగా అమ్ముతున్నారు. తినడానికి సిద్ధంగా ఉండే (రెడీటూ ఈట్) ప్యాకెట్ల ఆహారాలు ఇపుడు విపరీతంగా ఫ్రిడ్జ్‌లలో నిల్వ చేసిన, నిల్వ కోసం రసాయనాలు కలిపిన ఆహారాలను తినడం పాశ్చాత్యులకే కాదు మాకూ తెలుసని మనమూ అలవాటు చేసుకున్నాము. ఆహారం ఘనమైన వ్యాపారమయ్యాక, లాభాలు పెరిగాక, జరగకూడనివన్నీ జరిగిపోతుంటాయి.

అందువల్లనే మన దేశంలో ఊబకాయం, మధుమేహం విపరీతంగా పెరిగిపోతున్నది. అనేకరకాల అనారోగ్యాలూ తలెత్తుతున్నాయి. ప్రాసెస్డ్ ఆహార పదార్థాలవల్ల శరీరంలో కొవ్వు పెరిగి వ్యాధులబారిన పడుతున్నారు. ఇటీవల చెన్నయ్‌కు చెందిన మద్రాస్ డయాబెటిస్ రిసెర్చ్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ మొదలైన సంస్థలు పరిశోధనలు చేసిన అధ్యయన వివరాలు వెల్లడించారు. అనేక ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల పాంక్రియాస్‌పై వత్తిడి పెరిగి మధుమేహం పెరుగుతున్నదని చెప్పారు. ప్రాసెస్ చేసిన ఆహారంవల్ల కాలేయ కొవ్వు పెరిగిపోతున్నదనీ తెలిసింది. చక్కెర, సోడియం ఎక్కువగా ఉండడంవల్ల రక్తపోటు వ్యాధికి కారణమవుతోందనీ అధ్యయనం తెలుపుతోంది. ఇక పానియాలు (డ్రింక్స్) థమ్సప్, ఫాంటా, మాజా, స్ప్రైట్ వగైరాలలో కూడా చక్కెరలు, పిండిపదార్థాలు, ఇతర రసాయనాలుంటాయని, అవి అనారోగ్యానికి కారణమవుతాయని తెలిపారు. వీటిని మన సినిమా హీరోలు మరీ ప్రచారం చేసి వ్యాపారం పెంచుతుంటారు. ఆహారం నిల్వ ఉంచడం కోసం వేసే రసాయనాలు, ఆకర్షణీయంగా కనపడడం కోసం వాడే రంగులు, మొదలైన వాటితో క్యాన్సర్ వ్యాధి పెరుగుతోందని చెబుతున్నారు. ఇవిగాక ఇంకా కల్తీ పదార్థాలు, కుళ్లిన, పనికిరాని పదార్థాలనూ అమ్మటం విపరీతంగా పెరిగిపోయింది.

ఇకపోతే దేశంలో ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, పానీయాలు, మొదలైన బయటి తిండ్లపై ఖర్చు పెరిగిందని, ఇంటిలో వండే ఆహారంపై ఖర్చు తగ్గించారని కుటుంబ వినియోగ సర్వే చెబుతోంది. అందుకను గుణంగానే వ్యాధులు పెరుగుతున్నాయి. దేశంలో 56శాతం వ్యాధులకు ఈ అనారోగ్యకరమైన ఆహారమే కారణమని ఈ ఏడాది ఆర్థిక సర్వే ఉటంకించింది. ఒకవైపు సరైన తిండి దొరకక, పౌష్టికాహార కొరతతో బాధపడుతూ చస్తున్నారు. మరోవైపు అనారోగ్యకర ఆహారంతో రోగాల బారినపడి చస్తున్నారు.

ప్రజల అనారోగ్యాలకు కారణమవుతున్న, ప్రాణాలకే ముప్పు తెస్తున్న వ్యాపారంపై ప్రభుత్వాలకు సరయిన నిఘా కానీ నియంత్రణ కానీ లేదు. అటువైపుగా ఆలోచించటమూ లేదు. ఎవరి ఆరోగ్యం వారి బాధ్యతే అన్నట్టుగా చూస్తున్నాయి ప్రభుత్వాలు. వ్యాపారాన్ని మాత్రం యథేచ్ఛగా సాగించటానికి తోడ్పాటునిస్తున్నాయి. ఈ వ్యాపారాలను నియంత్రించి ప్రజల ఆరోగ్యాలను ప్రభుత్వాలు కాపాడాలి. రుచుల మోజుల్లోపడి బయటి తిండిని తగ్గించుకుంటే మంచిదని దీనివల్ల తెలుసుకోవాలి. ఇంటివంటా.. వంట ఇల్లూ.. వర్థిల్లితేనే మనకు ఆరోగ్యం.

మన్మోహన్ వ్యక్తిత్వం, లౌకిక నిబద్ధత



తెలకపల్లి రవి

రాజకీయ విభేదాలను మించి అసహన దూషణలు తాండవిస్తున్న ఈ రోజుల్లో కూడా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు దేశం ఏకోన్ముఖంగా జోహారులర్పించింది. తన అధ్యయనం, అనుభవం, అంతర్గత విలువలతో అందరికీ ప్రీతిపాత్రమైన ఆయన వ్యక్తిత్వానికి ఇది నిదర్శనం. ఆయనను పితామహుడుగా చెప్పే సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పిజి)విధానాలతో గట్టిగా విభేదించి పోరాడే వామపక్షాలు కూడా ఆయన లౌకిక నిబద్ధతను గౌరవించాయి. దేశానికి మేలుచేసేవిగా తను నమ్మిన విధానాలనే ఆయన అనుసరించారని, వ్యక్తిగా ఆయన నిబద్ధత ప్రశ్నించడానికి వీలులేనిదని పేర్కొన్నాయి. ఆ కార్పొరేట్ విధానాలకు తన మత రాజకీయాలు జోడిస్తూ కాంగ్రెస్‌ను బద్ధ శత్రువుగా పరిగణించే బీజేపీ నేతలూ ఆర్థికరంగంలో మన్మోహన్ ముద్రను కీర్తిస్తున్నారు. ఆర్థిక మంత్రిగా ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు, విధానాలు మన్మోహనామిక్స్ అనే పేరు పెట్టారు గాని నిజానికి వాటిని స్పష్టమైన చారిత్రక నేపథ్యంలోనే చూడవలసివుంటుంది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమవడం, పివి నరసింహారావు ప్రధాని పదవి చేపట్టడం కాస్త అటూ ఇటూగా జరిగాయి. భారత పాలకవర్గాలు అప్పటివరకూ కొన్ని తేడాలతో అనుసరిస్తూ వచ్చిన అలీన స్వావలంబన విధానాల నుంచి విడగొట్టుకోవడానికి సిద్ధమన్నారు. కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాల వైపు మరల ఆ ప్రక్రియను జాగ్రత్తగా అమలు చేయడానికి అటు పీవీతో పాటు ఇటు మన్మోహన్ సరైన వ్యక్తి అని ఆ వర్గాలు కూడా భావించాయనేది నిర్వివాదాంశం.


కీలక ఎంపిక

2004లో సోనియాగాంధీ ప్రధాని పదవి చేపట్టకపోవడం మంచిదని నిర్ణయించుకున్నాక ఆ స్థాయిలో విశ్వసనీయత, విషయజ్ఞత వున్న నేతగా మన్మోహన్‌నే ఎంచుకోవడానికి కూడా స్పష్టంగా ఇవే కారణమైనాయి. వ్యక్తిగతంగా ప్రణబ్ ముఖర్జీ సమర్థుడైనా ఆ విధంగా ఆయనపై ఆధారపడగల పరిస్థితి వుండదని ఆమెకు తెలుసు. ఆనాడు లోక్‌సభలో 59 మంది సభ్యులు గల వామపక్షాల మద్దతు లేకపోతే యూపీఏ-1 సర్కారు ఏర్పాటే సాధ్యం కాదు. అలాటి సర్కారుకు సారథ్యం వహించడమంటే భిన్నకోణాలను సమన్వయం చేయవలసి వుండేది. యూపీఏ-1 మొదటి దశలో 11 అంశాల కనీస కార్యక్రమం ప్రకటించడం అలా జరిగిందే. గ్రామీణ ఉపాధి హామీపథకం, అటవీ హక్కుల చట్టం, భూ సేకరణ చట్టం లాటివి ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో రూపొందడానికి వామపక్షాల మద్దతు కీలకపాత్ర వహించింది. వాటినే ఇప్పుడు ఆయన సానుకూల విజయాలుగా అభివర్ణించడం చూస్తున్నాం. అయితే చిల్లర వ్యాపారంలో విదేశీ కంపెనీ లకు ద్వారాలు తెరవడం నుంచి అమెరికాతో పౌర అణు ఒప్పందంపై సంతకాలు చేయడం వంటివి వామపక్షాలు ఏ మాత్రం ఆమోదించలేదు. అలాగే తనను కోరితెచ్చుకున్న బలాఢ్య వర్గాల ప్రభావం బలమైంది గనక మన్మోహన్ సింగ్ వెనక్కు తగ్గలేదు. 2007 ఆగస్టు 7న టెలిగ్రాఫ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏది ఏమైనా అణు ఒప్పందం తప్పదని వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకుంటే కాని వ్వండని తీవ్ర వ్యాఖ్యానంచేశారు. దాదాపు ఆ వెనువెం టనే ప్రకాశ్ కరత్, ఎబి బర్దన్‌ల ఉపసంహరణ ప్రకటన వెలువడింది.

1972లో ఆర్థిక సలహాదారుగా, అంతర్జాతీయ వేదికల్లో భారత ప్రతినిధిగా, ప్రపంచ బ్యాంకులో కీలక అధికారిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడుగా అనేక విధాల బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్‌కు దేశ విదేశీ పాలకవర్గాల ఆర్థిక నీతి బాగా తెలుసు. రాజకీయ విధానాల మూలాలు ఆర్థిక శాస్త్రంలో నిర్ణయమవుతాయనీ తెలుసు. సోవియట్ అనంతర ప్రపంచ పరిణామాలపై పాలక వర్గాల కోణం ఏమిటో ఆయనకు పూర్తి అవగాహన వుంది. రాజీవ్‌గాంధీ దారుణ హత్య తర్వాత అనూహ్య పరిస్థితుల్లో పివి నరసింహారావు ప్రధాని అవడం, తనను ఆర్థికమంత్రిగా ఎంపిక చేయడం వెనక వున్న బలీయమైనే జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ వర్గాల పట్టు కూడా ఆయనకు పూర్తిగా తెలుసు. ఆర్థికమంత్రిగా ఇన్ని తీవ్ర నిర్ణయాలు ఎలా తీసుకున్నారంటే ఎప్పుడూ జేబులో రాజీనామా లేఖ పెట్టుకుని తిరిగేవాడినని చెప్పగలిగారంటే అందుకు కారణం ఆ వర్గాలే. అణుఒప్పందం కుదరకపోతే రాజీనామా చేస్తానని అధిష్టానానికి సంకేతాలు ఇవ్వడం ఆయన ఎంత మొండి మనిషో నిరూపించింది. వామపక్ష బృందం నేతగా అప్పట్లో కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రకాశ్ కరత్ తాము అమెరికా సామ్రాజ్యవాదంతో వ్యూహాత్మక బంధం అన్న దాన్ని వ్యతిరేకించామనీ, సాంకేతికంగా అణు ఒప్పందం మాత్రమే కాదని నిన్న ఇచ్చిన వివరణ గమనించదగ్గది.

యూపీఏ-2 కష్టాలు

అణు ఒప్పందంపై తీవ్ర చర్చ తర్వాత టీడీపీ తదితర పార్టీలను చీల్చి, ఎస్‌పీని తమవైపు తిప్పుకుని యూపీఏ గట్టెక్కింది కానీ మన్మోహన్ వ్యక్తిగతంగానూ, యూపీఏ ప్రభుత్వంగానూ ఎదుర్కొన్న పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పదవులు ప్రయోజనాల బేరాలు తప్ప మరే విధాన సమస్యలు లేని ప్రాంతీయ మిత్రులను నిలబెట్టుకోవడానికి ఇష్టం లేని వారిని మంత్రులను చేయడంతోసహా ఆయన చాలా విన్యాసాలే చేయవలసి వచ్చింది. రకరకాల ఆరోపణలు కుంభకోణాల



మన్మోహన్ సింగ్‌పై ఎంతో గౌరవం ఒలకబోస్తూనే ఆయన అంత్యక్రియల ప్రదేశం, స్మృతి చిహ్నం నిర్మాణం మోడీ సర్కారు వివాదాస్పదం చేసింది. కాంగ్రెస్ నాయకత్వం నెహ్రూ కుటుంబ నేతల స్మారక కేంద్రమైన శక్తి స్థల్‌ను ప్రతిపాదించింది. దానికి సమ్మతి చెప్పకుండా మరోచోటును ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేశాక ముందు అంతిమ సంస్కారాలు పూర్తయ్యాక స్మారక నిర్మాణంపై నిర్ణయం చేస్తామన్నది. పివి నరసింహారావుకు రాజధానిలో గాక హైదరాబాద్‌లో అంత్యక్రియలు చేయడంపై బీజేపీ వివాదం మళ్ళీ తీసుకొచ్చింది. ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్ట తన తండ్రి మరణం తర్వాత కాంగ్రెస్ సరిగా వ్యవహ రించలేదని చేసిన ఆరోపణను కూడా ప్రయోగించింది. ఏమైనా గౌరవ నివాళి అంటూనే రాజకీయ వివాదం చేయడం మోడీ సర్కారు చిత్తశుద్ధి లేమిని అర్థమనస్కతనూ బయట పెట్టుకుంది. పదేళ్ల పాటు పాలించిన మూడో ప్రధాని సింగ్ మాత్రమే గనక ఈ విషయంలో వివాదమే అవసరంలేదు. కానీ తొలి ప్రధాని నెహ్రూను, హత్యకు గురైన ప్రధాని ఇందిరా గాంధీనే ఆమోదించలేని బీజేపీ ఇలా చేయడం పెద్ద ఆశ్చర్యం కాదు.

కేసులతో పెనుగులాడవలసి వచ్చింది. ఆ క్రమంలోనే మిత్రమ ప్రభుత్వం గనక రాజీపడాల్సి వచ్చిందని యూపీఏ-2 కాలంలో ఆయన బాహాటంగా ఒప్పేసుకున్నారు. మీడియా ఛానళ్ల అధినేతలతో సమావేశమై యూపీఏ అంటేనే అవినీతి అన్నట్టు చిత్రించవద్దని అభ్యర్థించాల్సి వచ్చింది. ఇన్ని ఆరోపణల మధ్యనా ఎవరూ ఆయన నిజాయితీని శంకించడం గానీ, తనకు వ్యక్తిగత బాధ్యత ఆపాదించడం గానీ జరక్కపోవడం నిజంగా ఆశ్చర్యమే. అదే ఆయన వ్యక్తిత్వ ముద్ర. ఇప్పుడు అదానీ వ్యవహారం మోడీతో సహా రచ్చకెక్కిన తీరుకు ఇది పూర్తి భిన్నం. అక్కడ అన్నీ కొల్లగొట్టుకుపోయినా హాజూర్ దోచుకుపోయిన వారి వివరాలు మాత్రం చెప్పడం లేదు అని పార్లమెంటులో ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ ఒకసారి కవితతో గేళి చేశారు. నేను మీ కళ్లకు ఆనకపోవచ్చు గానీ కనీసం నా బలమైన ఆకాంక్షనైనా చూడండి అని మన్మోహన్ ఇక్బాల్ కవితతో బదులిచ్చారు! వారిద్దరి కవితా వాగ్వాదాలు రసవత్తరంగా వుండేవి. సాహిత్యంలోనూ ఆయనదిట్ట.

బీజేపీ గురివింద నీతులు

2014 ఎన్నికల తరుణంలో వెలువడిన మీడియా సలహాదారు సంజయ్‌బారు పుస్తకంలో ప్రధానిగా మన్మోహన్ ఫైళ్ల సోనియాగాంధీకి పంపించిన తర్వాతే నిర్ణయాలు తీసుకునేవారని రాశారు. ఆ బాధ్యత ఎవరు నిర్వహించేవారో కూడా పేర్కొన్నారు. వెంటనే బీజేపీ వారు రంగంలోకి దిగిపోయారు.ఇది మోడీ బృందం ప్రచారానికి అస్త్రంగా ఉపయోగపడేందుకు వేసిన అభాండమని నాటి ప్రధాని కార్యాలయం ఖండించింది. నిజం చెప్పాలంటే కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ విధానాలు ఏకేజీ భవనం నిర్ణయిస్తుందని కేరళలో నిరంతరం దుష్ప్రచారం జరుగుతుంటుంది. ఆయా పార్టీలు తమ ప్రభుత్వాల విధానాలపై చర్చ చేయడం ప్రజాస్వామ్యబద్ధమే. రాజకీయంగా ఒక పంథా తీసుకోవడం వేరు, రాజ్యాంగ పరంగా నిర్ణయాలు ఉత్తర్వుల జారీ వేరు. నాగపూర్ ఆరెస్సెస్ రాజగురువుల ముందు మోడీతో సహా మొత్తం బీజేపీ మంత్రులు హాజరై నివేదికలిస్తారు గానీ ఇతరులపై లేనిపోని ముద్రలేస్తుంటారు. రాజ్యాంగేతర శక్తులపాత్రగా నిందిస్తారు, ఆరెస్సెస్‌కు అన్నివేళలా విధేయంగా వుంటూ ఆదేశాలు తీసుకునే బీజేపీని ఏమనాలి? మన్మోహన్‌ను కేవలం, సోనియా విధేయుడుగా మాత్రమే కొందరు మాట్లాడటం ఎంత పాక్షికమో దీన్ని బట్టే తెలుస్తుంది. ఆయన దేశ సమగ్రతకూ, మానవీయ లౌకిక విలువలకూ విధేయుడే. సోనియాగాంధీనే గాక ఒక ముఖ్యమంత్రిగా వున్న వైఎస్ రాజశేఖరరెడ్డినీ అమితంగా గౌరవించేవారట. 'వైఎస్ అక్కడ (ఉమ్మడి ఏపీలో) వున్నారు గనకే నేను ఇక్కడ వున్నాను' అని ప్రధాని తనతో ఎప్పుడూ చెప్పేవారని సంజయ్ బారు ఇటీవల కూడా వెల్లడించారు. 2005లో ప్రజాశక్తి రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మన్మోహన్ సీపీఐ(ఎం) నేత సీతారాం ఏచూరిని భారత రాజకీయాల్లో ప్రకాశవంతమైన తారగా అభివర్ణించారు. వామపక్షాలు అణుఒప్పందంపై మద్దతు ఉపసంహరించుకునే తరుణంలో కూడా వాటిపై తనకు కోపం లేదనీ, మిత్రులుగా కలసి పనిచేస్తామని ప్రకటించారు. తీవ్ర ఉద్రిక్తతలు వైరుధ్యాల మధ్య తెలంగాణ విభజన చట్టాన్ని ఆమోదించడం ద్వారా తెలంగాణకు, ప్రత్యేక హోదా ప్రకటించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ఆయన ఇష్టుడయ్యారు. ఇవన్నీ ఆయన పరిపక్వతను చెబుతాయి.

గౌరవంగా వీడ్కోలు

2002 గుజరాత్ ఘటనల తర్వాత మోడీవైపు మొగ్గిన కార్పొరేట్ శక్తులు ఆయనను ప్రధాని అభ్యర్థిగా ముందుకు తెచ్చినప్పుడు మన్మోహన్ తీవ్రంగానే ఢీకొన్నారు. కాంగ్రెస్ 1984లో సిక్కులపై హత్యాకాండతో కళంకం ఆపాదించుకున్నప్పటికీ ఆ పార్టీ తరపున దేశానికే తొలి సిక్కు ప్రధానిగా ఆయన భారత దేశ బహుళతాన్ని చాటారు. మతసామరస్యం, లౌకిక తత్వం కోసం గట్టిగా నిలబడ్డారే గాని మతపరమైన పాచికలకు పాల్పడలేదు. ఇన్ని చెప్పే మోడీ దర్యాప్తు సంస్థలు 2015లో ఆయనకు నోటీసులు పంపించాయి. అయినా తగ్గకుండా నిలబడ్డారు. నోట్లరద్దును చారిత్రక ఘోరతప్పిదం అని సంచలన విమర్శలు చేశారు. చక్రాల కుర్చీలోవచ్చి మరీ సభలో ఓటేశారు. అనారోగ్యంలోనూ మొన్నటి ఏప్రిల్ దాకా రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడుగా వున్నారేగానీ వూగిసలాడలేదు. అందువల్ల బీజేపీ అపహాస్యం చేసినట్టు ఆయన మౌనమునిగా లేరు. వాస్తవానికి నోట్ల రద్దు నుంచి అదానీ వ్యవహారం వరకూ చాలా విషయాల్లో మోడీయే సభలో సమాధానమివ్వకుండా మౌనం పాటించారు. మీడియా సమావేశాలను మోడీ దూరం పెట్టారేగాని మన్మోహన్ మాట్లాడుతూనే వచ్చారు. ఆయననూ గాంధీ కుటుంబాన్ని ప్రత్యర్థులుగా చూపడానికి బీజేపీ ఎంత రెచ్చగొట్టినా మరోవైపు ఆయన విదేశాల్లో వున్నప్పుడు రాహుల్‌గాంధీ కేంద్ర ఉత్తర్వును చించి వేసి అధికృత చూపించినా నాటి ప్రధాని సంయమనం వీడలేదు. సంఘ్ పరివార్ హిందూత్వ రాజకీయ ప్రతినిధులైన వాజ్‌పేయి వంటి దిగ్గజానికి మోడీ వంటి నిగూఢ నేతకూ మధ్యలో ఏకైక సిక్కు ప్రధానిగా తన స్థానం నిలబెట్టుకోగలిగారు. కనుకనే మన్మోహన్ ఒకసారి కోరినట్టు దేశం, చరిత్ర ఆయన పట్ల నిర్దయగా గాక గౌరవంగానే వ్యవహరిస్తున్నాయి.

అయితే మన్మోహన్ సింగ్‌పై ఎంతో గౌరవం ఒలకబోస్తూనే ఆయన అంత్యక్రియల ప్రదేశం, స్మృతి చిహ్నం నిర్మాణం మోడీ సర్కారు వివాదాస్పదం చేసింది. కాంగ్రెస్ నాయకత్వం నెహ్రూ కుటుంబ నేతల స్మారక కేంద్రమైన శక్తి స్థల్‌ను ప్రతిపాదించింది. దానికి సమ్మతి చెప్పకుండా మరోచోటును ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేశాక ముందు అంతిమ సంస్కారాలు పూర్తయ్యాక స్మారక నిర్మాణంపై నిర్ణయం చేస్తామన్నది. పివి నరసింహారావుకు రాజధానిలో గాక హైదరాబాద్‌లో అంత్యక్రియలు చేయడంపై బీజేపీ వివాదం మళ్ళీ తీసుకొచ్చింది. ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్ట తన తండ్రి మరణం తర్వాత కాంగ్రెస్ సరిగా వ్యవహరించలేదని చేసిన ఆరోపణను కూడా ప్రయోగించింది. ఏమైనా గౌరవ నివాళి అంటూనే రాజకీయ వివాదం చేయడం మోడీ సర్కారు చిత్తశుద్ధి లేమిని అర్థమనస్కతనూ బయట పెట్టుకుంది. పదేళ్ల పాటు పాలించిన మూడో ప్రధాని సింగ్ మాత్రమే గనక ఈ విషయంలో వివాదమే అవసరంలేదు. కానీ తొలి ప్రధాని నెహ్రూను, హత్యకు గురైన ప్రధాని ఇందిరా గాంధీనే ఆమోదించలేని బీజేపీ ఇలా చేయడం పెద్ద ఆశ్చర్యం కాదు. ■

మిస్ ఫైర్

ఆయా సందర్భాలను బట్టి తన పాత్రను బయటకు తీస్తాం. అన్నిచోట్ల ఒకేరకంగా కాకుండా అక్కడి పరిస్థితులను బట్టి నడవడికలో తేడా చూపుతాం. అలా వ్యవహరించని వ్యక్తిని చూసి జనం నవ్వుకుంటారు. చావుకాడ, పెండ్లికాడ, ఘర్షణకాడ ఒకే రకంగా ఉండం. చావుకాడ ఏడుస్తూ... పెండ్లికాడ నవ్వుతూ... ఘర్షణకాడ ఆవేశంగా ఉంటాం. ఈ మూడు సందర్భాలే కాదు.. నిత్యజీవితంలో అనేక సందర్భాలుంటాయి. అదేందోగానీ ఈ చిన్న లాజిక్ హీరోలా ఫ్యాన్స్ మాత్రం చావుకాడ, పెండ్లికి ఒకే భజన చేస్తున్నారు. అభిమానం వెర్రి వేషాలేస్తోంది. కొన్ని సార్లు వారి అభిమాన కథానాయకులు, నాయకీ కూడా తీవ్ర అసౌకర్యానికి గురియ్యేలా ఉంటున్నాయి. కొన్ని సందర్భాల్లో కథానాయకులు వారిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ ఎంపీడీవోను పరామర్శిం చేందుకు ఏపీ ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ఆస్పత్రికి వెళ్లారు. అది పెండ్లి పేరంటం కాదు... ఈవెంట్ అంత కంటే కాదు. అదో బాధకర మైన సంఘటన. పవన్ కళ్యాణ్ భావోద్వేగంతో ఉన్నారు. బాధితుడికి ధైర్యం చెబుతున్నారు. తమ అభిమాన కథానాయకుడు వచ్చారని తెలుసు కున్నా... అభిమానాలు కుప్పలు, తెప్పలుగా అక్కడికి చేరుకున్నారు. వచ్చారు... చూశారు... కానీ వెళ్లిపోలేదు. అక్కడ ఓజీ... ఓజీ... ఓజీ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్‌ది ఓజీ రాబోయే చిత్రం. ప్రస్తుతం ఆయన నటిస్తున్నారు. ఆయన ఓ వ్యక్తిని పరామర్శిస్తున్న సందర్భంలో అభిమానులు వెనుకా ముందు చూసుకోకుండా ఓజీ అని నినాదాలు చేయడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా అభిమానుల తీరు చావుకు... పెండ్లికి ఒకేలా వ్యవహరించినట్టు ఉందని నెటిజన్లు అంటున్నారు.

- గుడిగ రఘు

అందరూ మంచోళ్లే...

'పోయినోళ్లందరూ మంచోళ్లు.. ఉన్నోళ్లందరూ వారి తీపిగురుతులు...' అని అంటుంటారు మన పెద్దోళ్లు. దేశానికి అనేక సేవలు చేసి, మంచి పేరు సంపాదించుకుని ఇటీవల మన నుంచి దూరమైన పెద్దోళ్ల గురించి మొన్నామధ్య తెలంగాణ భవన్‌లో చర్చ నడిచింది. ఆ సందర్భంగా ఆ భవన్ ఇన్‌ఛార్జి రావుల చంద్రశేఖరరెడ్డి రాజ్యసభ సభ్యుడిగా తనకున్న అనుభవాలను మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, జర్నలిస్టులతో పంచుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను ఆయన గుర్తు చేసుకుంటూ... 'నేను టీడీపీ తరపున 2002 నుంచి 2008 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నాను. ఆ పదవికి వీడ్కోలు పలికే సందర్భంలో... తెలుగుకు ప్రాచీన హోదా రాకపోవటం, దేశంలోని ప్రజలందరికీ విద్యనందించలేక పోవటం, మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం కల్పించలేకపోవటమనేవి ఈ కాలంలో చేయలేకపోయాం. ఇది బాధాకరం. ఇది తప్ప నా పదవీ కాలమంతా సంతృప్తిగానే సాగిందంటూ నేను నా ప్రసంగాన్ని ముగించాను. అప్పుడు ప్రధానిగా మన్మోహన్ సింగ్ ముగింపు ఉపన్యాసమిస్తూ... రావుల తన చివరి ప్రసంగంలో కూడా ప్రజా సమస్యల్నే ప్రస్తావించారు. వెరీగుడ్... అంటూ నన్ను ప్రశంసించారు...' అని చంద్రశేఖరరెడ్డి చెప్పుకొచ్చారు. ఆయనే కొనసాగింపుగా... 'మన్మోహన్ ఎంత మంచోడో...' అంటూ వ్యాఖ్యానించారు. ఎదురుగా ఉన్న పొన్నాల అందుకుంటూ... 'మంచోళ్ల గురించి మంచోళ్లు ఎప్పుడూ మంచిగానే చెబుతారు...' అనగానే అక్కడ నవ్వులు విరిశాయి. ఆ వెంటనే రావుల ప్రతిస్పందిస్తూ... 'ఇలాంటి మంచి విషయాలను మీలాంటి మంచివాళ్లు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారు...' అంటూ వ్యాఖ్యానించటంతో అక్కడ నవ్వుల పువ్వులు విరిశాయి. అవి కంటిన్యూ అవుతుండగానే ఓ పాత్రికేయ మిత్రుడు అందుకుని... 'ఇలాంటి మంచి విషయాలను మీలాంటి మంచి వాళ్లు చెబుతుంటే.. మా లాంటి మంచి వాళ్లే వింటారు...' అనటంతో జర్నలిస్టులతోపాటు రావుల, పొన్నాల, అక్కడున్న మిగతా వారందరూ మరోసారి నవ్వుల్లో మునిగితేలారు. సో... అందరూ మంచోళ్లే...

-బి.వి.యన్.పద్మరాజు

పన్నూడితే పన్ను....





జంధ్యాల రఘుబాబు
9849753298

నిద్ర పట్టడం లేదని ఓ తమ్ముడు అటూ ఇటూ పొర్లుతూ చూసిన సెల్లును మళ్ళీ మళ్ళీ చూడడం ఇష్టంలేక లతా అక్కయ్య పాడిన "నిదురపోరా తమ్ముడా" పాట పెట్టుకున్నాడు. ఆహా ఎంత మంచి గొంతు, ఎంత మంచి పాట నిదురపోరా తమ్ముడా, నిదురలోన గతమునంతా, నిముసమైనా మరచిపోరా... నిజంగా పట్టాలే కాని నిదురకు మించిన వైద్యం లేదు. కరుణ లేని, ఈ జగాన కలత నిదురే మేలురా... ఓహో అక్కయ్యంటే అలా ఉండాలి. అమ్మలోనుండి "అ" ను తీసుకున్నారు మరి "క్క" ను ఎక్కడినుండి తీసుకున్నారో అనుకుంటూ తమ్ముడు గతము మాత్రమే కాదు వర్తమానాన్ని మరచి పోదామని లత అక్క పాట వినుకుంటూనే నిద్ర పోయాడు.

తమ్ముడు అమ్మను పిలుచుకొని పంటి డాక్టరు దగ్గరికి పోయాడు. ఆయన తమ్ముడి తల్లి నోరంతా చూసి

"ఈ రెండు పళ్ళు ఎప్పుడు ఊడాయి, ఎవరైనా డాక్టరు పీకాడా"

"లేదండి, అవంతట అవే ఊడిపోయాయి" అమ్మ బదులు తమ్ముడు సమాధానమిచ్చాడు.

"ఐతే ఫ్రీగా పోయాయి కాబట్టి రెండింటికీ కలిపి పద్దెనిమిది శాతం జీఎస్టీ కట్టాలి. ఒక్కో దానికి మూడు వేల చొప్పున అవుతుంది కాబట్టి రెండు పళ్ళకు ఆరు వేలు ఫీజు, దానిపై ఒక వేయి ఎనభై రూపాయలు అంటే మొత్తం ఏడు వేలా నూట ఎనభై రూపాయలు కౌంటరులో కట్టి రండి. మా క్లినిక్ మొత్తం సీసీ కెమెరా కన్నుల దృష్టిలో ఉన్నాయి. మీరు తప్పించుకున్నా లాభం లేదు. ఇక్కడ జరిగే విషయాలన్నీ ప్రభుత్వానికి అంటే నిర్మలా మేడంకు ఈపాటికి పోయే ఉంటాయి. ఏకకాలంలో జీఎస్టీ వాళ్ళకూ చేరి ఉంటాయి."

"సరే సార్ నొప్పి ఉన్న పన్నుకోసం మళ్ళీ వస్తాం, ముందు ఈ పాత ఫీజు, పన్ను రెండూ కలిపి కట్టి పోతాం" అని పైకి అని "అసలు మనిషికి పండ్లు లేకుండా ఉంటే ఎంత బాగుంటుంది" అని లోపల అనుకొని బయలుదేరాడు తమ్ముడు.

ఇంతలో అమ్మే అడిగింది డాక్టరును "ఈ కెమెరాలేవో అసలే లేని పంటి డాక్టర్లు ఉండరా నాయనా" అని.

"ఉండవమ్మా. అలా ఉంటే వాళ్ళు నెలకు ఇంత పన్ను పీకే పన్ను కట్టాలని రూలు త్వరలో వస్తుందట. అందుకే అందరూ ఈ సీసీ కెమేరాలు పెట్టేస్తున్నారు".

"ఈ పన్ను పోటు ఏమిటిరా? ఇప్పుడు ఇలాగే ఇంటికి పోవాలా?"

"ఒక్క వారం తట్టుకో అమ్మా. నా కారు అమ్మేస్తున్నాను కదా. వచ్చే వారం వచ్చి చేయించుకుందాం. ఈ లోపు నీవు ఆ లవంగాలు పంటి దగ్గర పెట్టుకుంటుంటావు కదా అలా చేయి"

ఇంతలో సీసీ కెమేరాలోనుండి ఎ.ఐలోఉండి కంప్యూటర్ గొంతు వినిపించింది

"లవంగాల పై పన్ను, లవంగాలపై పన్ను"

"ఆ మాటేదో బయట మాట్లాడొచ్చు కదమ్మా!!"

రెండేళ్ళకు ముందు మిత్రుడెవరో మంచి విదేశీ కంపెనీ కారు చవగ్గా అమ్ముతున్నాడని ముచ్చట పడి కొన్న ఆ కారును అమ్ముదామని మెకానిక్కు దగ్గరికి తీసుకుపోయాడు.

"ఏం సార్ మళ్ళీ రిపేరా"

"లేదయ్యా, దీన్ని అమ్మేద్దామనుకుంటున్నా" అనగానే మెకానిక్కు కంప్యూటర్‌లో ఏదో కొట్టాడు. మొదట కార్ల బొమ్మలొచ్చి తరువాత ఏవో అంకెలు, సంఖ్యలు కనిపించాయి.

"చెప్పండి సార్ ఎంతకు అమ్ముతారు?"

"ఎంత వస్తుంది? నేనైతే రెండు లక్షలకు అమ్ముదామనుకున్నా. ఎందుకంటే నేను కొన్నది మూడు లక్షలకు".

అవన్నీ కొట్టాడు మెకానిక్కు తమ్ముడు కంప్యూటర్లో. దాన్ని తెరపై చూపిస్తూ "చూడండి సార్ ఇరవై లక్షల కారును మీరు కొన్నది మూడు లక్షలకు. అంటే పదిహేడు లక్షలు తేడా, దానిపై జీఎస్టీ కట్టాలి. అలాగే మీరు అమ్ముదామనుకున్న రెండు లక్షలపై కూడా ఈ పన్నే కట్టాలి"

"ఐతే ఒక ఉపాయం. దీన్ని మనం పది లక్షలకు అమ్మినట్టు చూపిద్దాం".

"నల్ల ధనం, నల్ల ధనం" అంటూ సీసీ కెమేరాలోనుండి కృత్రిమ మేధ గొంతు వినిపించింది ఇంగ్లీషులో.

ఇంకో చెల్లి పది నెలలూ నిండాయని కానుపు కోసం ఆసుపత్రికి పోతుంది. లేక లేక పుట్టబోతున్న పాపనో బాబునో తలచుకుంటూ వస్తున్న నొప్పుల్ని పంటికిందే అదిమి పట్టింది. భర్త ఆటోలో నుండి దిగడానికి ముందే దిగి తనను జాగ్రత్తగా దిగడానికి సహకరిస్తున్నాడు.

ప్రసూతి వార్డులో నుండి ఒక నర్సు వచ్చింది. వచ్చీ రాగానే "మీ ఆయన ఏదీ.." అనడిగింది. అక్కడ ఆటోకు డబ్బు కట్టి వస్తున్నాడు అనేంతలో వచ్చేశాడాయన.

"ఇప్పుడు చెప్పండి మీరెంతమంది? అంటే మీ తోబుట్టువులెంతమంది"

"ఎనిమిది" భర్త బదులిచ్చాడు. ఆధార్ కార్డు నెంబరు కంప్యూటర్లో కొట్టి చూసిన నర్సమ్మ అడిగింది

"ఇందులో పదిమందిని చూపిస్తోంది?".

"అంటే ఇద్దర్ని వాళ్ళ అన్నకు ఒకరిని, అక్కకు ఒకరిని దత్తతకిచ్చాడు మా నాన్న".

"మీకు ఇది మొదటి సంతానం. అంటే ఏడుగురు తక్కువన్న మాట. ఎక్కువమందిని కనాలని ప్రభుత్వమే చెప్పింది కదా. మీరు ఆ ఏడుగురికి, అలాగే ఇద్దరిని దత్తతకిచ్చా రంటున్నారు కాబట్టి ఆ ఇద్దరికి అదనంగా జీఎస్టీ కట్టాలి"

సీసీ కెమేరాలోనుండి ఎ.ఐ. గొంతు వినిపించింది "కరెక్ట్ కరెక్ట్" అని. అలాగే ఎంత కట్టాలో కూడా చెప్పింది.

"మా నాయన సంతానానికి నా సంతానానికి సంబంధమేమిటండి. ఆ వ్యత్యాసానికి పన్నులేమిటండి?".

ఇంతలో నొప్పులు పడుతున్న తమ్ముడి భార్య "సడన్ గా నొప్పులు ఆగిపోయాయండి. మళ్ళీ రేపొద్దాం పదండి" అంది.

"మీరు ఏ ఆసుపత్రికో పోవాలని ప్లాన్ వేస్తున్నారు. ఎక్కడికి పోయినా ఇవే పన్నులే" అనింది నర్సమ్మ.

"మా నాయన సంతానానికి నా సంతానానికి సంబంధమేమిటండి. ఆ వ్యత్యాసానికి పన్నులేమిటండి?". ఇంతలో నొప్పులు పడుతున్న తమ్ముడి భార్య "సడన్ గా నొప్పులు ఆగిపోయాయండి. మళ్ళీ రేపొద్దాం పదండి" అంది. "మీరు ఏ ఆసుపత్రికో పోవాలని ప్లాన్ వేస్తున్నారు. ఎక్కడికి పోయినా ఇవే పన్నులే" అనింది నర్సమ్మ కెమేరాలోని గొంతు "కరెక్ట్ కరెక్ట్" అంది. అది నిర్మలక్క గొంతులానే ఉంది.

కెమేరాలోని గొంతు "కరెక్ట్ కరెక్ట్" అంది. అది నిర్మలక్క గొంతులానే ఉంది.

"వద్దు నిర్మలక్కా వద్దు వద్దు అన్ని పన్నులొద్దు! వచ్చే మామూలు జీతంలో అన్ని పన్నులు కట్టలేను కట్టలేను....!!"

తమ్ముడు కలవరిస్తున్నాడు. తల్లి కొడుకు మొహం పై నీళ్ళు పోసి లేపింది.

"అంటే ఇది కలా? లేక నిజమా? రెండూ కావచ్చు!!"

అప్పుడర్థమైంది తమ్ముడికి విదేశీ అప్పు లోనుండి "అ" ను, పన్నుల లెక్క నుండి "క్క" ను కలిపి ఈ నిర్మలక్కకు పెట్టారని......

కొత్త కొత్త పన్నులతో కొత్త సంవత్సరానికి స్వాగతం ... సుస్వాగతం.

ఇంతలో టీవీలో వార్త "కొత్త సంవత్సరానికి పంపే శుభాకాంక్షలపై పన్ను వేయాలని ఆర్థికమంత్రికి సూచనలిచ్చిన ఫిక్కీ..."

అమ్మా నా మీద ఓ బిందెడు నీళ్ళు చల్లవే.....

తమ్ముడు అరుస్తున్నాడు. ■

ఉపాధ్యాయులు లేకుండా చదువెలా..

- కస్తూర్బా గాంధీ విద్యార్థినుల ఆవేదన
- పాఠశాల ఎదుట ధర్నా



నవతెలంగాణ- నవాబ్‌పేట

"ఉపాధ్యాయులు లేకుండా ఎలా చదువుకోవాలి..? 20 రోజులుగా పాఠశాలకు ఉపాధ్యాయులు రావడం లేదు.. వార్షిక పరీక్షలు దగ్గరకు వచ్చాయి.. చదువు చెప్పే వారు లేరు. మా చదువులను ఆగం చేయొద్దు.." అంటూ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు ధర్నా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 20 రోజులుగా ఉపాధ్యాయులు రావడం లేదు. ఇంకెన్ని రోజులకు టీచర్లు వస్తారంటూ విద్యార్థినులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయులు రాక చదువు చెప్పే వారు లేరని, ఇంకా ఎన్ని రోజులు వేచి చూడాలని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా వార్షిక పరీక్షలు దగ్గర వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వచ్చే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో జయరాం నాయక్, ఎస్ఐ విక్రమ్ ఘటనా స్థలానికొచ్చి విద్యార్థినులతో మాట్లాడారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. ఉపాధ్యాయులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ లోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అధికారుల హామీతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

ప్రేమ వివాహం చేసుకున్నాడని దాడి

- అల్లుడి తలపై సీసాతో కొట్టిన మామ



నవతెలంగాణ-ఖమ్మం

తనకు ఇష్టం లేకుండా ప్రేమ వివాహం చేసుకున్నారని అల్లుడి తలపై మామ స్పిరిట్ సీసాతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటన శనివారం ఖమ్మం నగరంలో జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామ సమీపంలోని సీతల తండాకు చెందిన గుగులోత్ అశోక్ నగరంలోని ఓ మొబైల్ షాపులో పని చేస్తున్నాడు. 9నెలల కిందట నేలకొండపల్లి మండలం చెరువుమాధారం సమీపంలోని అజయ్ తండాకు చెందిన బాణోత్ మానసతో మొబైల్ షాపు వద్ద ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. మానస హైదరాబాద్‌లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ప్రేమ విషయం మానస తండ్రి బాణోత్ వెంకటేశ్వరరావుకు మూడు నెలల కిందట తెలియడంతో కూతురిని మందలించాడు. ఈ క్రమంలో ప్రేమికులు గత నవంబర్ 8న బలపాలలోని ఓ ఆలయంలో వివాహం చేసుకున్నారు. తరువాత కుసుమంచి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి న్యాయం చేయాలని కోరారు. పోలీసులు ఇరువురి కటుంబ సభ్యులను పిలిపించి ఇద్దరు మేజర్స్, వివాహం చేసుకున్నారు.. వారిని ఏమీ అనొద్దని కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే, తన కూతురిని చదివించాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేయగా, అందుకు అశోక్ ఒప్పుకున్నాడు. అయితే, ఇటీవల మానస కడుపులో చిన్న గడ్డ అయ్యి నొప్పితో బాధపడుతోంది. అశోక్ నగరంలోని ఓ ఆస్పత్రిలో చూపించగా.. ఆపరేషన్ చేయాలని, ఆమె తల్లిదండ్రులు ఉంటేనే చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని మానస తన దగ్గరి బంధువుకు చెప్పి.. తల్లిదండ్రులు రావాలని కోరింది. శనివారం మధ్యాహ్నం ఆమె తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చారు. అప్పటికే కోపంతో ఉన్న మానస తండ్రి వెంకటేశ్వరరావు రిసెప్షన్ వద్ద ఉన్న స్పిరిట్ సీసా తీసుకుని ఒక్కసారిగా అశోక్ తలపై బలంగా కొట్టాడు. అక్కడున్న వారు అడ్డుకోవడంతో వెళ్లిపోయాడు. గాయపడిన అశోక్‌ను వెంటనే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి గాయం బలంగా అయిందని చెప్పడంతో.. ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఖమ్మం టూటౌన్ సీఐ బాలక్రిష్ణ తెలిపారు.

'మైనర్' పాస్‌పోర్ట్‌కు సింగిల్ పేరెంట్ సంతకం చాలు-హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మైనర్ పిల్లలకు పాస్‌పోర్టు కోసం సింగిల్ పేరెంట్ సంతకం సరిపోతుందని హైకోర్టు స్పష్టం చేసింది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో పిల్లలు సింగిల్ పేరెంట్ దగ్గర ఉన్నప్పుడు తల్లిదండ్రుల ఇద్దరి సంతకాలు పెట్టాలని పాస్‌పోర్టు ఆఫీసర్ కోరడానికి వీల్లేదని చెప్పింది. మైనర్ పిల్లల సంరక్షణలో ఉన్న పేరెంట్‌పై క్రిమినల్ కేసులు లేనప్పుడు ఆ మైనర్‌కు పాస్‌పోర్టు కావాలని సింగిల్ పేరెంట్ కోరితే ఇవ్వాలని ఆదేశించింది. జైనాబ్ (4) అనే బాలిక తరపున తల్లి తినా ఫాతిమా వేసిన పిటిషన్‌లో జస్టిస్ మౌసమీ భట్టాచార్యపై ఆదేశాలిచ్చారు. ఫాతిమా భర్త అబ్దుల్‌ఖదీర్ అమెరికా పౌరుడు. వాళ్ల మధ్య విడాకుల కేసు కింది కోర్టులో ఉంది. ఈ నేపథ్యంలో ఆమె తన కుమార్తెకు పాస్‌పోర్టు కోసం అప్లికేషన్ పెడితే తిరస్కరించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది.

ఉదయం చార్జ్ అవుట్, సాయంత్రం చార్జ్ ఇన్

- సాగర్ డ్యాంపై సీఆర్‌పీఎఫ్ బలగాలు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

సంవత్సర కాలంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను పర్యవేక్షిస్తూ విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు శనివారం ఉదయం తమ విధులను ఉపసంహరించుకున్నాయి. తిరిగి సాయంత్రం విధుల్లోకి చార్జ్ తీసుకున్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో ఎన్నికల సమయంలో నాగార్జునసాగర్ డ్యాం సగ భాగాన్ని ఆంధ్రప్రదేశ్ పోలీస్ బలగాలు ఆధీనంలోకి తీసుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడిన విషయం విదితమే. డిసెంబర్ 3వ తేదీ నుంచి కేంద్ర బలగాలు అయిన సీఆర్‌పీఎఫ్ సాగర్ ప్రాజెక్టును తమ ఆధీనంలోకి తీసుకొని భద్రతా విధులు నిర్వహిస్తోంది. డ్యాంపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు వైపులా సీఆర్‌పీఎఫ్ దళాలు శుక్రవారం రాత్రి వరకు విధులు నిర్వహించాయి. గతంలో సాగర్ ప్రాజెక్టు భద్రతా విధులు నిర్వహించిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ దళాలు కేంద్ర బలగాలకు సహకారం అందించాయి. అకస్మాత్తుగా శనివారం తెల్లవారుజామున తెలంగాణ వైపు ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు క్యాంపులను ఖాళీ చేసి వెళ్లిపోయాయి. దీంతో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బలగాలు డ్యాంను తమ ఆధీనంలోకి తీసుకొని విధులు నిర్వహించాయి. అయితే, సీఆర్‌పీఎఫ్ బలగాలు తిరిగి సాయంత్రానికి సాగర్‌లోని తమ క్యాంపులకు చేరుకున్నాయి. నాగార్జునసాగర్ డ్యాం భద్రత విధులు నిర్వహించడానికి చార్జ్ తీసుకున్నాయి. ఆంధ్ర వైపు సీఆర్‌పీఎఫ్ బలగాలు విధులను కొనసాగించడంతో.. తెలంగాణ వైపు ఉపసంహరించుకున్న బలగాలు తిరిగి చార్జ్ తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నతాధికారులు ఎవరూ సరైన సమాధానం ఇవ్వడం లేదు. సాయంత్రం తిరిగి చార్జ్ తీసుకున్న సీఆర్‌పీఎఫ్ దళాల అసిస్టెంట్ కమాండర్ మాట్లాడుతూ..శనివారం తెల్లవారుజామున తమ విధులను ఉపసంహరించుకొని వెళ్లిపోయామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి డ్యాం భద్రత విషయంలో తెలంగాణ వైపు చార్జ్ తీసుకున్నట్టుగా తెలిపారు.

గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశాయి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి

విద్యతో ప్రజల హక్కులు కపాడబడాలి

ఎస్ఎఫ్ఐ జాతీయ సంయుక్త కార్యదర్శి ఆయిషి ఘోష్

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలో విద్యాసదస్సులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విద్యారంగాన్ని గత ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేశాయని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ ఆవరణలో షేక్ మహబూబ్ అలీ ప్రాంగణం, ఎస్.బలరాం వేదికగా టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ఆరో మహాసభలో భాగంగా మధ్యాహ్నం ప్రధాన కార్యదర్శి చావ రవి అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో ఆయన ప్రసంగించారు. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం కావాలని విద్యారంగాన్ని నిర్వీర్యం



చేసిందని, ఇంత నష్టం గతంలో ఎప్పుడూ జరగలేదని అన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు బడ్జెట్‌లో 6.4శాతం నిధులు మాత్రమే కేటాయించిందని, ఇది దేశంలోనే అన్ని రాష్ట్రాల్లోకెల్లా తక్కువ కేటాయింపుగా ఉందని చెప్పారు. పంజాబ్ రాష్ట్రంలో మాత్రమే పాఠశాల విద్యకు 24శాతం కేటాయింపులు జరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖకు ప్రతి ఏడాదీ రూ.65 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలు కేటాయిస్తే యూరప్ దేశాల్లో మాదిరిగా మన విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. భవిష్యత్ తరాలు సంతోషంగా ఉండాలంటే విద్యనే ఆధారమని, కానీ ప్రభుత్వాలు ప్రజలకు మంచి నాణ్యమైన విద్యను ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో పేద తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించడం వల్లే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. విద్యారంగంలో ప్రపంచంలో 202 దేశాలలో మన దేశం 134వ స్థానంలో ఉందని చెప్పారు. ప్రపంచంలో రెసిడెన్షియల్ స్కూల్ ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందన్న భావన సరికాదని, అది ఎక్కడా నిరూపించబడలేదని అన్నారు.

విద్య సామాజిక మార్పుకు దోహద పడాలి

ఎస్ఎఫ్ఐ జాతీయ సంయుక్త కార్యదర్శి ఆయిషి ఘోష్

విద్య సామాజిక మార్పుకు దోహద పడాలని ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రెటరీ ఆయిషి ఘోష్ అన్నారు. 'జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్యపై ప్రభావం' అనే అంశంపై ఆమె ప్రసంగించారు. విద్యతో ప్రజల హక్కులు కపాడబడాలన్నారు. విద్య ఉద్యోగం కోసమే కాదు మెరుగైన సమాజం కోసం కావాలని, చీకటిని పారదోలేదిగా విద్య ఉండాలని చెప్పారు. మంచి చెడు మధ్య తేడా గ్రహించే జ్ఞానం ఇచ్చేదిగా ఉండాలన్నారు. 1990 తర్వాత ప్రయివేటు విద్య బాగా విస్తరించిందని, ప్రభుత్వ బడుల్లో విద్య రాదని ప్రచారం చేసారని, దాన్ని అడ్డుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 తర్వాత తెలంగాణలో నాలుగు వేలకుపైగా ప్రభుత్వ బడులను మూసేశారని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై ఎక్కడా ప్రచారం చేయటం లేదన్నారు. జాతీయ విద్యా విధానం- 2020లో పేర్కొన్నట్టుగా.. కమర్షియలైజేషన్ ఎడ్యుకేషన్, సెంట్రలైజేషన్



మ్యునలైజేషన్, ఎన్ఈపి వల్ల ఉపాధ్యాయులకు కూడా నష్టం జరుగుతుందన్నారు. ఉద్యోగాల కోత ఉంటుందని, ఎన్ఈపి వల్ల ప్రయివేటు ప్రీ ప్రైమరీ విద్యకు ఊతమిస్తుందని, డబ్బు ఉన్నవాళ్లకి మాత్రమే మంచి విద్య దొరుకుతుంది అనేలా వ్యవస్థను మార్చే కుట్ర జరుగుతోందని చెప్పారు. ఎన్ఈపి 2020 లక్ష్యం కూడా అదే అన్నారు. దీన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా అడ్డుకోవాలని కోరారు. స్కూల్ ఎడ్యుకేషన్‌ను కాపాడుకోవా లన్నారు. పండుగలు, విగ్రహాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు కానీ, విద్యారంగం అభివృద్ధికి ఎందుకు ఖర్చు చేయరని ప్రశ్నించారు. ప్రాథమిక విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్య నేర్చుకోవాలి.. సమాజానికి తిరిగి ఇవ్వాలి.. ఈ విధానం ఉత్తమమని చెప్పారు. ఈ విద్యా సదస్సులో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె.సోమశేఖర్, ఎం.రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణి, వెంకట్, సత్యానంద్, శ్రీధర్ శాంతకుమారి, మల్లారెడ్డి, రంజిత్ కుమార్, సమ్మారావ్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య, వాయిస్ ఆఫ్ టీచర్ పత్రిక ఎడిటర్ మాణిక్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, కేజీబీవీ రాష్ట్ర కన్వీనర్ లక్ష్మి, మోడల్ స్కూల్ రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వేరు మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి

ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల సందర్శన



నవతెలంగాణ-మంచాల

ప్రయివేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, అందుకు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సలహాలు సేకరిస్తున్నామని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీని కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. అందుకు అందరూ సహకరించాలని కోరారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామస్తులు, తల్లిదండ్రులతో సలహా కమిటీలు వేసి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. ఈ కమిటీలు వారం వారం సమావేశాలు నిర్వహించి, భవిష్యత్‌లో వంద రోజుల్లో చేయాల్సిన పనులపై ప్రణాళికలు రూపొందిస్తాయని తెలిపారు. సలహా కమిటీ సభ్యులుగా కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, చీరాల రమేష్, కావలి శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్‌గౌడ్, కొంగర మధుసూదన్‌రెడ్డి, మాడుగుల కృష్ణ, దామర భూపాల్, స్వాతి, పారిజాత, నూకం రాజు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాందాస్, ఎంపీడీఓ బాలశంకర్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సిద్దగోని గిరిధర్‌గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ పాల్గొన్నారు.

ఎస్ఐకి వారం జైలు కోర్టు ధిక్కరణ కేసులో...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన తరిగొప్పుల ఎస్సై నరేశ్‌యాదవ్‌కు వారం రోజుల జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా చెల్లించాలనీ, అదేసమయంలో బాధితుడికి పరిహారంగా రూ. 50 వేలు చెల్లించాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. జనగామ జిల్లా తరిగొప్పుల పోలీస్‌స్టేషన్‌లో ధాన్యం అమ్మకాలకు సంబంధించి నమోదైన కేసులో నిందితుడు గొలుసు నర్సయ్య హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన హైకోర్టు సీఆర్‌పీసీ సెక్షన్ 41ఎ ప్రకారం నోటీసులు జారీ చేసి చట్టప్రకారం దర్యాప్తు చేయాలని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలను పట్టించుకోకుండా నాలుగు రోజుల తర్వాత నర్సయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దీంతో నర్సయ్య దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ కే సురేందర్ విచారణ చేపట్టారు. ఎస్సై నరేశ్‌యాదవ్ క్షమాపణను తోసిపుచ్చుతూ వారం రోజులు జైలు శిక్ష విధించారు. అప్పీలుకు అవకాశం కల్పించాలన్న ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థన మేరకు తీర్పు అమలును 10 రోజులపాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నాలుగు నెలలుగా పెండింగ్‌లో మెస్ బిల్లులు



- సీఎం అసెంబ్లీలో చెప్పిందీ అమలుకాని పరిస్థితి
- యువత 31న దావత్‌లు బంజేసి హాస్టల్స్‌ను దత్తత తీసుకోవాలి : ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచన

నవతెలంగాణ-సిద్దిపేట

గ్రీన్ చాలెంజ్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని, ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షిగా సీఎం చెప్పారని, కానీ నాలుగు నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని బ్రిడ్జ్ స్కూల్‌లో విద్యార్థులకు పవనసుత యూత్ సభ్యులు స్వెటర్స్, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వనందున చలికాలంలో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జీతం ఆగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని ప్రశ్నించారు. తక్షణమే అన్ని చోట్ల మెస్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని ప్రశ్నించారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీలో విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300 పెంచిన మెస్‌చార్జీలు ఇప్పటికీ అమలు కాలేదని, అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1050 మెస్‌చార్జీ ఇస్తున్నారని, కాస్మోటిక్ చార్జీలు ఇంకా రూ.100నే ఇస్తున్నారని, అది కూడా నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. అసెంబ్లీలో చెప్పిన ప్రకారం తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

యువత 31న దావత్‌లు బంజేసి, హాస్టల్స్‌ను దత్తత తీసుకోవాలని, పిల్లల భవిష్యత్ కోసం సేవ చేయాలని సూచించారు. ఈ స్కూల్‌లో ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన పవనసుత యూత్ వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా యువకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, కనకరాజు, సాయిరాం, పవనసుత యూత్ అధ్యక్షులు దొరగొల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొంక చంద్రం, యాదగిరి, రాజు, లింగం గౌడ్, కాముని నగేశ్, జడేజా, శ్రీనివాస్, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్, ఆంజనేయులు, లింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగరికత ఉన్నంత కాలం

పుస్తకముంటుంది

ఈ బుక్స్, ఆడియోల్లో లేని అనుభూతి పుస్తకంలో ఉంటుంది

శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాల్వింండి : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మానవ నాగరికత ఉన్నన్ని రోజులు పుస్తకముంటుంది. ఈ బుక్స్, ఆడియో బుక్స్‌లో లేని అనుభూతి పుస్తకంలో ఉంటుంది. బుక్ చేతిలో పట్టుకుంటే నేరుగా రచయితే విషయం చెపుతున్నట్టు ఉంటుంది. కాలం ఎంత మారినా, సాంకేతికంగా ఎంత ఎదిగినా, డిజిటల్ అక్షరాలు మనిషిని ఎంత కమ్మేసినా పుస్తక పఠనం ద్వారా పొందే జ్ఞానం అనంతం" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కొలువుదీరిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్ 37 జాతీయ పుస్తక ప్రదర్శనను శనివారం గవర్నర్ సందర్శించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ, నవతెలంగాణ, అక్షర యాన్, ట్రైబల్ వెల్ఫేర్, అక్షరాబ్యాస్, పబ్లికేషన్ డివిజన్, నేషనల్ బుక్‌ట్రస్ట్, భూమి బుక్‌ట్రస్ట్, స్టేట్ సెంటర్ లైబ్రరీ స్టాళ్లను కలియ దిరిగి పుస్తక ప్రియులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి పుస్తకంతో ఉన్న అనుబంధాన్ని వెలకట్టలేమని పేర్కొన్నారు. "శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వండి. పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంటుంది. బుక్స్ చదవడం ద్వారా మంచి సమాజం పెరుగుతుంది. మంచి విషయాలు, మంచి మనుషులు ఎప్పటికీ మారరు. విశ్వం గురించి తెలియాలంటే బుక్స్ చదవాల్సిందే.హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. జాతీయ వ్యాప్తంగా పుస్తక మహోత్సవాలు పాఠకులను ఆకర్షిస్తున్నాయి. పెద్దలు, సమాజాన్ని ప్రభావితం చేసేవారు యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి" అని గవర్నర్ పిలుపునిచ్చారు. అంతకు ముందు బుక్‌ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన బుక్ డొనేషన్ బాక్స్‌ను గవర్నర్ ప్రారంభించారు. బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షులు యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి ఆర్.శ్రీనివాస్(వాసు) స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, శోభన్ బాబు, సంయుక్త కార్యదర్శి సురేష్, సూరి బాబు, కోశాధికారి నారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పిలుస్తున్నాయ్..రారండోయ్..

- ఆ అనుభూతి మిస్సయితే.. ఏడాది ఆగాల్సిందే..
- నేటితో ముగియనున్న హైదరాబాద్ బుక్‌ఫెయిర్
- ముగింపు ఉత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బుక్‌ఫెయిర్‌లో వేలాది మంది మధ్య నచ్చిన పుస్తకాలు కొంటే వచ్చే కిక్కే వేరు. పుస్తకాలు కూడా 'నేడే ఆఖరి రోజు' అంటూ తమ ప్రియ నేస్తాలను పిలుస్తున్నాయ్. పుస్తక ప్రపంచాన్ని సందర్శించి పొందాలనుకునే అనుభూతిని మిస్సయితే..మళ్లీ ఏడాది ఆగాల్సిందే. అవును మరీ. పుస్తకాల జాతర ముగింపుకొచ్చేసింది. ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు ముగింపు సభ జరుగనున్నది. దానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారు.

అత్యధికంగా అమ్ముడవుతున్న సామాజిక, వర్గ చైతన్య రచనలు

బిజీ ప్రపంచం..అరచేతిలో సెల్‌ఫోన్..ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్..ఇలా సోషల్‌మీడియా మానియా హవా నడుస్తున్న కాలంలో... యువతలో ఏదో కోల్పోతున్నామన్న భావనలో ఉన్న వారికి పుస్తకం నేనున్నానంటూ అంటూ అక్కున చేర్చుకుంటున్నది. ఆసక్తిగల పాఠకులకు పుస్తకాలను మరింత చేరువ చేయాలనే సంకల్పం..చిన్నపిల్లలో పఠనాశక్తిని పెంచాలనే దృఢ నిశ్చయంతో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ముందుకురావడం గొప్ప పరిణామం. పుస్తకాల జాతర నిజంగా ఒక అద్భుతమే. ఒకటి కాదు..వంద కాదు..వేలు కాదు..లక్షల పుస్తకాలరాశి అబ్బురపరుస్తున్నది. అందులో ఏరికోరి నచ్చిన పుస్తకాలను కౌగిట్లో బంధించి యువత ఇండ్లకు తీసుకెళ్లడం మార్పునకు సంకేతంగా చెప్పొచ్చు. ఏ పుస్తకాలు ఎక్కువ అమ్ముడుపోతున్నాయని ఆసక్తిగా పరిశీలిస్తే సామాజిక, వర్గ చైతన్యాన్ని పెంపొందించే నవలల వైపు యువత ఎక్కువ దృష్టి సారించినట్టు కనిపించింది. యువత ప్రధానంగా ఆ పుస్తకాలను వెతికి మరీ కొంటున్నది. ఈ నేపథ్యంలోనే పుస్తకాల జాతరలోని నవతెలంగాణ, విశాలాంధ్ర, వీక్షణం, లెఫ్ట్ వరల్డ్ స్టాళ్లకు పుస్తక ప్రియుల తాకిడి బాగా ఉంది. ఒక కొత్త పుస్తకప్రియుడు కచ్చితంగా మరో ముగ్గురినైనా ప్రభావితం చేయగలరని నిస్సందేహంగా చెప్పొచ్చు. యువ రచయితలు సొంతంగా ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక స్టాళ్లల్లోనూ సందడి నెలకొంది. భావాలు పంచుకునే, సమాజాన్ని చైతన్యం చేసే కొత్త రచనలకు మార్గం వేసుకునే చర్చావేదికలుగా ఆ స్టాళ్లు కనిపించాయి. అలాంటి సందడిని చూడాలంటే పుస్తకప్రదర్శనను కచ్చితంగా సందర్శించి తీరాల్సిందే.

ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు..ఆలోచింపజేసిన చర్చావేదికలు

బయట నలుగురు కలిస్తే రాజకీయాలు, సినిమాలు, టీవీ సీరియళ్ల చుట్టే చర్చంతా వినిపిస్తుంది. కానీ, బుక్‌ఫెయిర్ దానికి భిన్నం. ఏ నలుగురు కలిసినా పుస్తకాల మీదనే చర్చ. బుక్‌ఫెయిర్‌లో ఏ ఇద్దరి నోట విన్నా 'ఆ బుక్కు కొను..ఈ బుక్కు కొను..ఇంకా ఆ పుస్తకం కొనలేదా? త్వరగా కొను. చదివి కలిగిన ఫీలింగ్ ఏంటో చెప్పు'...ఇలాంటి మాటలే వినిపించాయి. సమాజంలోని పెడధోరణులపై ఆక్రోశం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంపై ఆందోళన, మనుషులను విభజించే విద్వేషాలను తగ్గించడం..'అసలు ఈ సమాజాన్ని ఎలా మార్చుదాం' అనే దాని చుట్టే బుక్‌ఫెయిర్‌లోని కవులు, రచయితలు, మేధావుల మధ్య సంభాషణలు చోటుచేసు కున్నాయి. మెరుగైన సమాజం మెరుగైన రచనలు రావాలి..అందుకోసం యువ రచయితలను ప్రోత్సహించాలనే తపన కవులు, రచయితల ప్రతి మాటలోనూ ధ్వనించింది. పట్టణాల్లోని పిల్లలకు బట్టీ చదువులు, సెల్‌ఫోన్ గేమ్‌లు తప్ప ఏవీ తెల్వదనేది ఒట్టి మాటేనని బుక్‌ఫెయిర్ నిరూపించింది. బుక్‌ఫెయిర్‌లోని వేదికపై బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో చిన్నపిల్లలు ప్రదర్శించిన కళారూపాలు, నృత్యప్రదర్శనలు ఔరా అనిపించాయి. ఆలోచింపజేశాయి. అలాంటి మాటలు వినాలన్నా.. అనుభూతులు పొందాలన్నా..కనీసం చివరి రోజైనా బుక్‌ఫెయిర్ సందర్శించండి. మీరూ అనుభూతి పొందండి.

ప్రత్యేక ఆకర్షణగా పల్లె గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ

నగరాల్లో ఉన్నవాళ్లకు నిరంతం పుస్తకాలు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది. కానీ, అదే గ్రామాలకు పుస్తకాలు చేరడం గగనమే. మామూలుగా ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే పుస్తకాలు కనిపిస్తుంటాయి గానీ, సామాజిక స్పృహ, వ్యక్తిత్వ వికాసాలను పెంపొందించే పుస్తకాలు కనిపించడం అరుదు. అలాంటి వారి పుస్తకాలను చేరవేయాలనే తపనతో పల్లె గ్రంథాలయాలకు పుస్తకాలను ఇవ్వండి అంటూ ఏర్పాటు చేసిన బాక్స్ బుక్‌ఫెయిర్‌లో ప్రత్యేక ఆకర్షణగా చెప్పొచ్చు. సమాజంలో తమ వంతుగా కొంతమందినైనా మంచి మనుషులుగా మార్చాలనే సదుద్దేశంతో చాలా మంది రచయితలు, కవులు, పబ్లిషింగ్ సంస్థల నిర్వాహకులు, పుస్తకప్రియులు ఆ బాక్స్‌లో పుస్తకాలను వేయడం కనిపించింది. గతేడాది కొన్ని గ్రామీణ గ్రంథాలయాలను ఎంచుకుని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పుస్తకాలను ఉచితంగా అందజేసింది. ఈసారి కూడా పుస్తక ప్రియులు వితరణ చేసిన పుస్తకాలను ఎంపిక చేసిన కొన్ని గ్రామీణ గ్రంథలయాలకు ఇవ్వనున్నట్టు బుక్‌ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్, కార్యదర్శి ఆర్.వాసు తెలిపారు.



మానవహక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు మృతి

- నివాళి అర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ
- భౌతికకాయాన్ని ప్రభుత్వ వైద్యకళాశాలకు అందజేస్తామని కుటుంబీకుల వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు కన్నుమూశారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో ఆస్పత్రిలో చేరిన ఆయన శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. మాధవరావు మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అందజేయనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. నేత్రాలను లయన్స్ క్లబ్‌కు ఇవ్వనున్నారు. గొర్రెపాటి మాధవరావు స్వస్థలం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామం. సుమారు 4 దశాబ్దాలకుపైగా హక్కుల గొంతుకగా నిలిచారు. రైతుల ఆత్మహత్యలపై చలించి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించే కథనాలు పత్రికల్లో రాశారు. విప్లవోద్యమ మేధావిగా జిల్లాలో పెద్ద దిక్కుగా పనిచేశారు. ఎన్‌కౌంటర్ కేసులపై వాదించి బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేశారు. పీడీఎస్‌యు నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పేరు మీద నిజామాబాద్ కోటగల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. సామాజిక సమస్యలపై స్పందించేవారు, కదిలించేవారు. ఆయన మరణం హక్కుల ఉద్యమానికి, సామాజిక ఉద్యమాలకు, విప్లవోద్యమాలకు తీరని లోటని పలువురు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రజా హక్కులకు తీరనిలోటు : సీపీఐ(ఎం) సంతాపం

గొర్రెపాటి మాధవరావు మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల పట్ల అంకితభావంతో పనిచేసిన మాధవరావు న్యాయవాదిగా అనేకమంది అభాగ్యులకు బాసటగా నిలిచి వారిపక్షాన పోరాటం చేసినట్టు గుర్తు చేశారు. పాలకులు, యాజమాన్యాలు.. పేదల పట్ల, కార్మికుల పట్ల చేసే అన్యాయాలకు వ్యతిరేకంగా కోర్టులో వాదించి న్యాయం చేశారన్నారు. వారి మృతికి సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, నాయకులు రామ్మోహన్‌రావు, సిర్ప లింగం, ఈవీఎల్ నారాయణ, అనసూయమ్మ, కటారి రాములు తదితరులు నివాళి అర్పించారు.

రాంకీకి వాటర్‌బోర్డ్ ఎస్టీపీల నిర్వహణ బాధ్యతలు

- ఐదేండ్ల కాంట్రాక్ట్ విలువ రూ.215 కోట్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డ్ (హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్ఎస్‌బీ-వాటర్‌బోర్డ్)కు చెందిన సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్టీపీ) నిర్వహణ బాధ్యతల్ని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు అప్పగించారు. ఈ మేరకు వాటర్‌బోర్డ్ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రాంకీ మేనేజింగ్ డైరెక్టర్ యంచర్ల రత్నాకర నాగరాజ ధృవీకరించారు. తమ సంస్థకు ఉన్న మంచిపేరు వల్లే ఇంతపెద్ద కాంట్రాక్ట్ తమకు దక్కిందని ఆయన చెప్పారు. అంబర్‌పేట, నల్లచెరువు, పెద్దచెరువు సహా ఇతర ప్రాంతాల్లో ఉన్న 20 ఎస్టీపీల నిర్వహణను రాంకీకి అప్పగించారు. ఐదేండ్లపాటు అమల్లో ఉండే ఈ కాంట్రాక్ట్ విలువ రూ.215 కోట్లుగా నిర్ణయించారు. 20 ఎస్టీపీల ద్వారా రోజుకు 714.3 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ నిర్వహణలో ఎస్టీపీల పాత్ర ప్రధానమైంది. దీనిలో భాగంగానే రాంకీ సంస్థకు ఈ కాంట్రాక్ట్‌ను అప్పగించినట్టు తెలుస్తుంది. రాష్ట్రంలో ఇప్పటికే రాంకీ సంస్థ పారిశుద్ధ్యం సహా పలు విభాగాల్లో సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌లోనూ ఈ సంస్థ కీలక బాధ్యతలు నిర్వహిస్తుండటం గమనార్హం. పట్టణాల్లో మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవల్ని అందించగలుగుతామని రాంకీ చైర్మెన్ నాగరాజ తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం

- దుండగులను కఠినంగా శిక్షించాలి :కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు, అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థినికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయుడుపై 50 మంది మతోన్మాద దుండగులు మూక దాడి చేసి కులం పేరుతో దూషించారని పేర్కొన్నారు. సంబంధిత బాధ్యులపై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు పౌర సమాజం ఖండించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

- నాన్‌పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం: ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి
- అబ్కారి శాఖ వార్షిక నివేదిక విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అన్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వార్షిక ప్రగతి నివేదికను హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, నాన్‌పెయిడ్ లిక్కర్ అమ్మకాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఇందులో బాగంగానే ఆపరేషన్ దూల్‌పేట పేరిట చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో డ్రగ్స్ ఆనవాళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయనీ, వాటి నిర్మూలను ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెఇపారు ప్రత్యేక బృందాను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులు, యువత ఈ ఊబిలో ఇరుక్కోని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్రగ్స్, అమ్మకాలు, రవాణను కట్టడి చేసేందుకు 42 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తనిఖీల్లో పట్టుబడితే ఎవరిని ఉపేక్షించకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్లు ఖురేషి, కేఏబీ శాస్త్రీ, డిప్యూటి కమిషనర్ దశరథ్, అడిషనల్ ఎస్పీ భాస్కర్, అసిస్టేంట్ కమిషనర్లు అనిల్ కుమార్‌రెడ్డి, ఆర్.కిషన్, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

గతేడాదితో పోల్చితే స్వల్పంగా పెరిగిన కేసులు

గత ఏడాదితో పోల్చితే నాన్ డ్యూటీ పేయిడ్ లిక్కర్(ఎన్‌డీపీఎల్) కేసులు పెరిగినా తక్కువ మోతాదులో లిక్కర్ పట్టుబడింది. నాటుసారా, గంజాయి కేసులు గతేడాది కన్నా ఈ ఏడాది స్వల్పంగా పెరిగాయని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వార్షిక ప్రగతి నివేదిక వెల్లడించింది.

ఎన్‌డీపీఎల్	2023	2024
కేసులు	1,808	800
వ్యక్తులు	990	430
పట్టుబడ్డ లిక్కర్(లీటర్లలో)	29,561	10,613
పట్టుబడ్డ వాహనాలు	149	71

నాటుసారా	2023	2024
కేసులు	20,208	21,234
వ్యక్తులు	11,713	12,727
పట్టుబడ్డ సారా(లీటర్లలో)	1,30,696	1,04,730
పట్టుబడ్డ వాహనాలు	1,807	2,173

డ్రగ్స్	2023	2024
కేసులు	809	1,045
వ్యక్తులు	1,134	1,840
పట్టుబడ్డ వాహనాలు	264	471

దేశానికి ఫాసిస్టు ప్రమాదం

విప్లవకారులు ఐక్యం కావాలి : విలీన సభలో ఎన్‌డీ జాతీయ నాయకులు దర్శన్‌సింగ్ కట్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాల మూలంగా దేశానికి ఫాసిస్టు ప్రమాదం పొంచి ఉందని సీపీఐ (ఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్ కట్కర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేముల పల్లి వెంకట్రామయ్య, ఎస్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ జరిగింది. ఈ సందర్భంగా దర్శన్‌సింగ్ మాట్లాడుతూ దేశ ప్రజల మధ్య సోదర భావాన్ని బీజేపీ ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులు దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ సర్కారు కార్పొరేట్లకు కొమ్ముగాసి పేద ప్రజలపై పన్నుల భారంమోపుతున్నదని విమర్శించారు. సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా దాడిని కొనసాగిస్తుందని చెప్పారు. ఈ దుర్మార్గాలను నిలువరించాల్సిన ఇండియా కూటమి ధృఢంగా నిలబడలేక పోతున్నదన్నారు. ఆ కూటమి మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా తగిన విధంగా పోరాడలేకపోతున్నదని తెలిపారు.ఈ వెలితిని విప్లవకారులు, ప్రగతిశీల శక్తులు పరిపూర్తి చేయాలన్నారు. చత్తీస్‌ఘడ్‌లో విప్లవోద్యమాన్ని అణిచివేయాలనే నేపంతో ప్రజలపై దాడులు కొనసాగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దారుణమైన మారణకాండకు మోడీ ప్రభుత్వం తెగబడుతున్నదని విమర్శించారు. రైతాంగ వ్యతిరేక మూడు చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ చట్టం, నూతన విద్యావిధానం, ఒకే దేశం ఒకే ఎన్నిక తదితర అంశాలన్నీ ఫాసిజం ప్రాథమిక లక్షణాలని చెప్పారు.ఈ విధానానికి వ్యతిరేకంగా అన్ని కమ్యూనిస్టు విప్లవ సంస్థలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు వై సాంబశివరావు, జేవి చలపతిరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పి. ప్రసాద్, కె గోవర్ధన్, జి. ఝాన్సీ, వి సంధ్య ఆవునూరి మధు, సిఎస్ సాగర్ మాట్లాడుతూ ప్రజా పోరాటాల పునాదిగా ఏర్పడిన న్యూడెమోక్రసీ దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. మరి కొన్ని విప్లవ సంస్థలతో ఐక్యతా చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఐక్యం కాలేని సంస్థలతో ప్రజా సమస్యల ఎజెండాగా ఐక్య కారచరణను కొనసాగిస్తా మన్నారు. సభకు ముందుగా రెండు పార్టీలు శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అరుణపతాకాన్ని ఆ పార్టీ సీనియర్ వి కోటేశ్వరరావు ఎగురవేశారు.

బీఎస్పీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి

- రాష్ట్ర అధ్యక్షులు మోసం చేశాడని బాధితుల ఆరోపణ
- రుణాలిప్పిస్తానని పేదలు, పార్టీ కార్యకర్తల నుంచి కోట్లాది రూపాయలు దండుకున్నాడని ఆందోళన



నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్వచ్ఛంద సంస్థ ముసుగులో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పేదలను, సొంత పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్నారని పలువురు బాధితులు ఆరోపించారు. ఈ మేరకు డబ్బులు ఇచ్చి మోసపోయిన వందలాది మంది బాధితులు శనివారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ఎదుట బైటా యించి ప్లకార్డులు చేతబూనీ పెద్దఎత్తున నినా దాలు చేశారు.

ఈ సందర్భంగా బాధితులు పల్లేటి రవీందర్, గుర్రాల నాగయ్య, ముడిగి భిక్షపతి, నాతూరామ్, గ్యార జంగయ్య, పూదరి నరసింహా, జిల్లా రవి, వంగ కృష్ణయ్య, అజ్జాలపురం శ్రీనివాస్ తదితరులు మీడియాతో మాట్లాడారురాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఇండ్లు కట్టిస్తామని, రైతులకు డెయిరీ ఫామ్, చేపల చెరువుల ఏర్పాటుకు నాబార్డు నుంచి రుణాలు ఇప్పస్తామని మాల్యవి కరుణోదయ స్వచ్ఛంద సంస్థ పేరుతో రైతులు, పేదలు, పార్టీ కార్యకర్తల నుంచి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు కొండ కృష్ణమ్మ వసూలు చేశారని తెలిపారు. రుణాలు ఇప్పించాలని లేదా డబ్బులు తిరిగివ్వాలని కోరగా .. మంద ప్రభాకర్ ఒక స్వచ్ఛంద సంస్థతో సంబంధం పెట్టుకుని, మునుగోడు నియోజక వర్గంలో పేదలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పారని తెలిపారు. రెండేండ్లు దాటినా ఇప్పటి వరకు ఎవరికీ ఇల్లు కట్టించలేదని, రుణాలు మంజూరు చేయించలేదని, డబ్బులు తిరిగి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డబ్బులు ఎప్పుడు ఇస్తావని గట్టిగా అడగడంతో "ఏమనుకుంటు న్నారు.. ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో మాట్లాడుతున్నావ్.. జాగ్రత్త.. నీకు భవిష్యత్ లేకుండా చేస్తా.. నిన్ను ఖతం చేస్తా" అని తనను బెదిరించారని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంద ప్రభాకర్ వల్ల తనకు ప్రాణహాని ఉందని, బీఎస్పీ జాతీయ నాయకత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి నిరుపేద బహుజనులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభాకర్ లాంటి దుర్మార్గులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉండటం, పార్టీని నడిపించడం వల్ల పేదలకు హాని జరుగుతుందని, వెంటనే ఆయనను తొలగించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు న్యాయం చేసి, డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి ఎఫ్‌డీఐల వెల్లువ

- గతేడాది కంటే 33 శాతం వృద్ధి నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య విభాగం విడుదల చేసిన జాబితా ప్రకారం రాష్ట్రానికి ఈ ఏడాది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం గణనీయంగా పెరిగింది. 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో ఆరు నెలల్లో రాష్ట్రానికి రూ 12,864 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గతేడాది ఇదే వ్యవధిలో రూ.9,679 కోట్లు వచ్చాయి. గత ఏడాదితో పోలిస్తే రూ.3,185 కోట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చినట్టు నివేదిక తెలిపింది. మొత్తంగా 33 శాతం వృద్ధి నమోదైంది. గత ఆరు నెలల పెట్టుబడులను పరిగణనలోకి తీసుకుంటే తెలంగాణ దేశంలో ఆరో స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, ఢిల్లీ, తమిళనాడు మొదటి అయిదు స్థానాల్లో ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐలలో దాదాపు 93 శాతం హైదరాబాద్‌లోనే వచ్చాయి. రాష్ట్ర రాజధానికి రూ.11970 కోట్లు, రంగారెడ్డి జిల్లాకు రూ.680.5 కోట్లు, మహబూబ్‌నగర్‌కు రూ.116.7 కోట్లు, మెదక్‌కు 96.99 కోట్లు వచ్చాయి.



హైడ్రాను చూసి కబ్జాదారుల్లో భయం పుట్టాలి

కూల్చివేతలు ఆగవ్.. కొంత గ్యాప్ అంతే..

ఇప్పటికే నివాసగృహాల్లో ఉన్న పేదలు, సామాన్యుల జోలికెళ్లం

త్వరలో హైడ్రా పోలీసు స్టేషన్

ఇప్పటి వరకు 5800 ఫిర్యాదులు

కొనుగోలుదారులకు సమగ్ర సమాచారం కోసం త్వరలో హైడ్రా యాప్

2025లో ప్రభుత్వ పార్కులు, చెరువుల వద్ద జియో ఫెన్సింగ్ :హైడ్రా కమిషనర్ రంగనాథ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైడ్రా కూల్చివేతలు ఆగవని, కొంత గ్యాప్ మాత్రమే వచ్చిందని, ఇప్పటికే భూకబ్జాదారులో భయం పుట్టిందని, దాంతో తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్నారని హైడ్రా కమిషనర్, ఐజీ ఏవీ రంగనాథ్ అన్నారు. హైడ్రాపై తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని, హైడ్రా పనితీరుతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై చర్చ జరుగుతోందని, అధిక సంఖ్యలో ప్రజలకు అవగాహన వచ్చిందని తెలిపారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై భూములు, ఫ్లాట్స్, ప్లాట్స్ కొనుగోలుదారులు ఆరా తీస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నివాసముంటున్న పేదలు, సామాన్యుల ఇండ్ల జోలికి హైడ్రా వెళ్లదన్నారు. హైదరాబాద్ బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో వార్షిక నివేదికను, హైడ్రా పనితీరు, సమస్యలు, అధిగమిస్తున్న సవాళ్లపై కమిషనర్ వివరాలు వెల్లడించారు.

పార్కులు, చెరువులు, కుంటలను కబ్జాల నుంచి కాపాడుతున్నామని తెలిపారు. 2024, జులై 19న హైడ్రా ఏర్పడిందని, దాన్నే డెడ్‌లైన్‌గా తీసుకున్నామని, అప్పటి నుంచి ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు 5800 ఫిర్యాదులు అందాయన్నారు. అనధికార నిర్మాణాలపైనే ఎక్కువగా ఫిర్యాదులున్నాయని, ప్రజలు, కమ్యూనిటీపరంగా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. 200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని, 1025 వాటర్ బాడీలను గుర్తించామని తెలిపారు. 12 చెరువుల పునరుద్ధరణకు డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. మూసీ రివర్ ప్రాజెక్టుకు హైడ్రాకు సంబంధం లేదన్నారు. హైడ్రా ఆధ్వర్యంలో త్వరలో 'ఎఫ్ఎం' ఛానెల్ ప్రసారం జరగనుందన్నారు. జులై 2019 తరువాత వచ్చే అనుమతులపై హైడ్రా కఠిన చర్యలు ఉంటాయన్నారు. కొత్తగా కొనుగోలు చేసే వాళ్లు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశాకే కొనుగోలు చేయాలన్నారు. చెరువుల వద్ద ఉన్న షెడ్స్ అద్దెకు తీసుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎఫ్‌టీఎల్ మారడానికి ఎన్నో కారణాలుంటాయన్నారు. సర్వే ఆఫ్ ఇండియా నుంచి ఇమేజ్ రికార్డులు సేకరించామని, శాటిలైట్ టెక్నాలజీ ఉపయోగించి చెరువుల వద్ద ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించి హైడ్రా యాప్‌లో పెడ్తామన్నారు. 2025లో ప్రభుత్వ పార్కులు, చెరువుల వద్ద జియో ఫెన్సింగ్ చేయబోతున్నామని తెలిపారు.

త్వరలో ఒక హైడ్రా పోలీస్ స్టేషన్ రానుందని కమిషనర్ చెప్పారు. 70 డీఆర్ఎఫ్ టీమ్స్ కూడా రాబోతున్నాయన్నారు. 'డీజీఐఎండీ' నుంచి వెదర్ రేడార్ రాబోతుందన్నారు. అనాధికారిక నిర్మాణాలపై హైడ్రా కఠినంగా ఉంటుందని, అనాధికరిక కట్టడాలను కోర్టులు సైతం కూల్చమనే చెప్తాయన్నారు. ఒక ఎకరాను కాపాడుకోగలిగితే దాదాపు 4వేల మిల్లీలీటర్ల నీరు రక్షించినట్టు అవుతుందన్నారు. నల్లకుంటలోని బతుకమ్మకుంట చెరువు వ్యవహారంలో కోర్టులో పిటిషన్లు ఉన్నాయని, వాటిపై విచారణ జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతినలేదని, పేదలను ముందు చూపి వెనకాల మాఫియా వేరే ఉంటుందని, అలాంటి వారే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆక్రమణదారులకు సహకరించిన వారితోపాటు, అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను సైతం వదిలిపెట్టబోమని, వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు ఏ ఒక్కరి సొంతం కాదని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ నెల 30న జాబ్‌మేళా

- 100 ఫార్మసిస్ట్, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడిప్లస్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. కంపెనీలోని 100 ఫార్మసిస్ట్, అసిస్టెంట్ పోస్టులను ఈ జాబ్‌మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డి.ఫార్మసీ, డిగ్రీ చేసిన 18 నుంచి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్టు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ శైలేష్ (ఫోన్ నెంబర్ .96666 62486) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్లతో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా డిసెంబర్ 30 న హాజరు కావాలని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం బతకాలంటే... రాజ్యాంగం బతకాలి

- అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి
- కత్తి పద్మారావు రాసిన 'మనదేశం-మన రాజ్యాంగం' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే రాజ్యాంగం బతకాలని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి అన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు రాసిన "మన దేశం మన రాజ్యాంగం" పుస్తకాన్ని హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కొలువుదీరిన హైదరాబాద్ బుక్‌ఫెయింలో బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ బిఎస్.రాములుతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పండేండ్లుగా దేశంలో కొత్త తరహా భయానక వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. మనం తినే తిండి నుంచి మొదలుకుని చదివే చదువు, మాట్లాడే మాట వరకు అన్నింటిని నియంత్రిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దళిత, ముస్లిం, మహిళలను టార్గెట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చారిత్రక సందర్భంలో కత్తి పద్మారావు తన 91 పుస్తకంగా రాజ్యాంగం దాని ఆవశ్యకతను వివరిస్తూ రాశారని కొనియాడారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో దేశానికి బైబిల్, భగవద్గీత, ఖురాన్ కన్నా రాజ్యాంగమే గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. ప్రధాని మోడీ నుంచి మొదలుకుని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి మాట్లాడాల్సిన పరిస్థి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మెన్ రియాజ్, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకుబ్, సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు కోయ వెంకటేశ్వర్‌రావు, కత్తి చేతన్, జర్నలిస్టు బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

30న నల్లగొండలో సీపీఐ భారీ బహిరంగసభ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభ సభకు ప్రధాన వక్తలుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు హాజరు కానున్నారని తెలిపారు. శనివారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహా, ఎం. బాలనరసింహాలు పాల్గొన్నారు.

తొలుత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, ప్రముఖ సినీ దర్శకులు శ్యామ్ బెనగల్ మరణం పట్ల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశమే గర్వించదగ్గ కమ్యూనిస్టు నేతలు రావి నారాయణరెడ్డి, ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి లాంటి ఎంతో మంది గొప్ప నాయకులను అందించిన నల్లగొండ నుంచే సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. గత వందేళ్లుగా అంతరాలు లేని సమాజమే లక్ష్యంగా అనేక సమరశీల పోరాటాలను సీపీఐ నిర్వహించిందని గుర్తుచేశారు. శతాబ్ద కాలంలో సీపీఐ నాయకులపై అనేక అక్రమ కుట్ర కేసులు బనాయించి జైళ్లలో నిర్బంధించడం మొదలు అనేక ఒడిదొడుగులు ఎదుర్కొన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో నేటికి పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని చెప్పారు.

ఒకనాడు దేశంలోనే ప్రతిపక్ష పార్టీగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ ఆ తర్వాత చీలకల ద్వారా వామపక్షాలు కొంత బలహీన పడినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాని ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు కమ్యూనిస్టుల ఉద్యమాలు, ఒత్తిడి ఫలితమేనని చెప్పారు. వాపపక్ష పార్టీలు పునరేకీకరణ జరిగితే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

బోద్‌ఘాట్‌లో నిర్వహించడం సరికాదు : సయ్యద్ అజీజ్ పాషా

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను బోధ్‌ఘాట్‌లో నిర్వహించడం సరికాదనీ, కేంద్ర ప్రభుత్వం ఆయనకు సముచిత స్థానం కల్పించలేదని విచారం వ్యక్తం చేశారు. సంపూర్ణ స్వాతంత్ర్యమే లక్ష్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన సీపీఐ, స్వాతంత్ర్యానంతరం దేశ ప్రజల అభ్యున్నతికి నేటికి పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని చెప్పారు. 2025 డిసెంబర్ 26న జాతీయ స్థాయి ఉత్సవాలు ఖమ్మంలో బహిరంగ సభ ద్వారా ముగియనున్నాయని తెలిపారు. పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో కమ్యూనిజం బలహీనపడలేదని తెలిపారు. దేశంలో సంకీర్ణ రాజకీయ శకం నడుస్తున్నదని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలన్ని ఐక్యం కావాలని సీపీఐ అనేక సంవత్సరాలుగా కోరుకుంటున్నదని తెలిపారు. సీపీఐ శత వసంతాల శుభ సందర్భంగా దేశ ప్రజలకు ఆశా జ్యోతిగా కమ్యూనిస్టులు ఉండాలంటే వామపక్ష పార్టీలన్ని ఐక్యం కావాలని ఆకాంక్షించారు. ఇందుకు కమ్యూనిస్టు పార్టీల నాయకులు,అభిమానులకు సీపీఐ పిలుపునిస్తోందని తెలిపారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించనుంది. ఈ నెల 30న నల్లగొండ వేదికగా నిర్వహించనున్న బహిరంగ సభలో సీనియర్ నాయకులు, సీపీఐ శాసనసభాపక్ష మాజీ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, కందిమళ్ల ప్రతాపరెడ్డి, ఎం.కె.మొహినుద్దీన్, దొడ్డ నారాయణరావు లను సన్మానించనున్నట్టు సీపీఐ నాయకులు తెలిపారు.



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని శనివారం శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ మధుసూదన చారి సందర్శించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా మాజీ స్పీకర్‌ను కలిశారు. తర్వాత శాలువాతో సత్కరించి..పూల బొకేను అందజేశారు. మాజీ స్పీకర్‌ను కలిసిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, బడంగ్ పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, ధనలక్ష్మి రాజ్ కుమార్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -ఎల్బీనగర్

సంకీర్తన ఫౌండేషన్ సేవా సంస్థ యొక్క 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా సంకీర్తన ఫౌండర్ ప్రెసిడెంట్ సంతోష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ ద్వారా గతంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు మేలు చేశారని గుర్తు చేశారు. అలాగే గత కరోన సమయంలో పేద ప్రజలకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు వివిధ ఆశ్రమాల్లో దుపట్లు, అనాథ పిల్లలకు పాఠ్య పుస్తకాలు, బ్యాగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మెగావత్ అనిత, జనరల్ సెక్రటరీ మల్లేష్ యాదవ్, హనుమంత్, సైదులు, వినోద్, కొంపల్లి దివ్య, మమత, దివ్య పాల్గొన్నారు.

మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసిన ఆటో డ్రైవర్లు



నవతెలంగాణ -ఎల్బీనగర్

బీఎన్ రెడ్డి నగర్, ఎల్బీనగర్ నుండి ఐఎస్‌సదన్ వరకు ఆటోలు నడిపే దాదాపు 300 మంది ఆటో డ్రైవర్లు శనివారం రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ (టీజీఆర్‌డీసీ) చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని చైతన్యపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు మాట్లాడుతూ చాలా ఏండ్లుగా బీఎన్‌రెడ్డి నగర్ మరియు ఎల్బీనగర్ నుండి ఐఎస్ సదన్ వరకు ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తమ కుటుంబాలను పోషించుకునేందుకు ఈ మార్గంపై పూర్తి స్థాయిలో ఆధారపడి ఉన్నట్లు వెల్లడించారు. గత మూడు రోజులుగా పోలీసులు ఎస్ఎన్ రెడ్డి గార్డెన్, గ్రీన్‌పార్క్ కాలనీ వరకు మాత్రమే అనుమతి ఇస్తున్నారని, దీని వల్ల ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయి ఆటో డ్రైవర్స్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. తాము తిరిగి ఐఎస్ సదన్ వరకు ఆటోలు నడుపుకోవడానికి అనుమతించాలని మల్‌రెడ్డి రాంరెడ్డికి ఆటో డ్రైవర్స్ విజ్ఞప్తి చేశారు.

స్పందించిన మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యను పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా చర్చించి.. వారి పరిస్థితిని వివరించారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీసులకు అధికారిక లేఖను పంపించినట్టు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్లు మల్‌రెడ్డి రాంరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే సబితమ్మ



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ మిథిలా నగర్ కాలనీలో 16వ డివిజన్ కార్పొరేటర్ గురుస్వామి ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ముద్రించిన 2025 వార్షిక క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల పద్మ అంజయ్య, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు ముడవత్ దీపులాల్ చౌహన్, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎనుగుల అనితా అనిల్‌కుమార్ యాదవ్, మీర్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కర్మాన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, నవీన్ పిల్లై గురు స్వామి, జి.కిరణ్ రాజ్ గురుస్వామి, మీర్‌పేట్, జిల్లెలగూడ అయ్యప్పస్వామి దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

చితికిన కుటుంబాలకు దోసపాటి రాము చేయూత



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లోని రాక్‌టౌన్‌లో ఉన్న రైస్ ఏటీఎం సెంటర్ వద్ద పేద కుటుంబాలకు కుట్టు మిషన్, తోపుడు బండ్లు, టీ షాప్స్‌ను శనివారం ఏటీఎం సెంటర్ అధినేత దోసపాటి రాము ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ రకరకాల కారణాల వలన భర్తను కోల్పోయి కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న కుటుంబాలకు పంపిణీ చేశారు. తమ పిల్లల చదువులు భారంగా మారి తమ కష్టాలు చెప్పుకోవడానికి ఇష్టపడని వారికి చేయూతను అందించినట్టు పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి భరోసా ఇచ్చి బతకడానికి కావాల్సిన నిత్యావసర సరుకులు ఇవ్వడంతో పాటు, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు బతకడానికి కావాల్సిన పని కల్పిస్తూ ఉపాధి కల్పించిన్నట్టు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా 4వేల కుటుంబాలకు కుట్టు మిషన్స్, తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు, టీ డబ్బాలు, టిఫిన్ సెంటర్ సామానులు పంపిణీ చేస్తూ ఉపాధి కల్పిస్తున్నట్టు దోసపాటి రాము, యశశ్విని జొన్నలగడ్డ తెలిపారు. రైస్ ఏటీఎం దగ్గర 5 కుట్టు మిషన్లు, 4 తోపుడు బండ్లు, 2 టీ స్టార్‌ని అర్హులైన కుటుంబాలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి రాము, యశశ్విని జొన్నలగడ్డ, రాఘువేంద్ర, సూర్య, రాఘువ్ పాల్గొన్నారు.

గొప్ప సంఘసంస్కర్త వీరబ్రహ్మేంద్ర స్వామి

మాజీ స్పీకర్ మధుసూదన చారి



నవతెలంగాణ - మీర్‌పేట్

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కేవలం కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి మాత్రమే కాదు.. అంతకు మించి సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త అని మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదన చారి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఏర్పాటు చేసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహన్ని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలసి శనివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలజ్ఞానాన్ని బోధించిన యోగి ప్రపంచానికి ఆత్మబోధ చేసిన గొప్ప ప్రభోధకులని కొనియాడారు. సకల జనుల హితం కోరిన గొప్ప సంఘ సంస్కర్త, విపత్తులో మునిగిన హిందూ సమాజాన్ని రక్షించడానికి ఆ విధాత సృష్టించిన హిందూ ధర్మ రక్షా కవచమే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని, స్వామిని స్మరించుకుంటూ మనమందరం సమసమాజం బాటన నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు, మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, స్థానిక కార్పొరేటర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వకర్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పేదల గొంతుక నవతెలంగాణ పత్రిక



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మీర్‌పేట్

పేద ప్రజల గొంతుకగా పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపుతూ.. నిరంతరం ప్రజల పక్షాన వార్తలు ప్రచురిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ప్రజల పక్షాన వార్తలు ప్రచురించే నవతెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజల గొంతుక కోసం ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జోన్ నవతెలంగాణ 2025 వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ చంద్రప్రకాష్ రెడ్డి తదితరులు..

ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముందు వరుసలో నవతెలంగాణ పత్రిక

నవతెలంగాణ- బడంగ్‌పేట్



నేటి సమాజంలో ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు కార్మిక, కర్షక, రైతుల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం కోసం నవతెలంగాణ పత్రిక ఎంతో కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిని వెలికితీయడం, ప్రజా సమస్యలను పరిష్కారం చేయడం కోసం నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుందన్నారు. నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఈ పత్రిక..ప్రభుత్వ అవినీతి అక్రమాలను బయట పెట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, జీ.ఇంద్రసేన, మాజీ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ పి.పుల్లారెడ్డి, డైరెక్టర్లు తోట ప్రతాప్ రెడ్డి, నాయకులు మంత్రి మహేష్ ముదిరాజ్, నర్సింగ్ యాదవ్, యాతం వెంకటేష్, తోట అరవింద్ రెడ్డి, మంత్రి కృష్ణ, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



చలో ఇబ్రహీంపట్నానికి బయల్దేరిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎన్టీఆర్‌నగర్ ఆర్కేపురం డివిజన్ సీపీఐ(ఎం) పార్టీ సరూర్ నగర్ సర్కిల్ ఆధ్వర్యంలో నాయకులు చలో ఇబ్రహీంపట్నానికి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యం. చంద్రమోహన్, సరూర్‌నగర్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్, యం. గోపినాయక్, యం. వీరయ్య, కే. రాములు, పర్శరాములు, యాదయ్య, చైతన్య, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు చదువే ఆయుధం

బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి ఆడపిల్లలకు చదువే ఆయుధమని, విద్యను పూర్తి స్థాయిలో చదివినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలపూర్ పోలీసు స్టేషన్‌లో బాలికను చదివించడమే దేశ అభివృద్ధికి మన పెట్టుబడి అనే పోస్టర్‌ను శనివారం బాలపూర్ పోలీసు స్టేషన్ సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్న బాలికలందరూ చదువుకోవాలని, చదువుతోనే తన ఇల్లు, ఊరు, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మాయిల చదువు ఇంటికి, దేశానికి వెలుగు అని అన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలు చదువుకోవాలని రంగారెడ్డి జిల్లా క్రై సంస్థ కోఆర్డినేట్ కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. కొమ్ము తిరుపతి మాట్లాడుతూ ఆడపిల్లలను తల్లీదండ్రులు తప్పనిసరి చదివిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, బాలల హక్కుల రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ కొమ్ము తిరుపతి, హ్యూమన్ రైట్స్ జిల్లా నాయకులు సాల్వాది రమేష్, జర్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న యువకులు అరెస్ట్

నవతెలంగాణ- నాగోల్

గుట్టు చప్పుడు కాకుండా తట్టిఅన్నారం చెరువు వద్ద గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను నాగోలు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నాగోలు ఎస్ఐ శివనాగ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం.. నాగోలు జైపురికాలనీ హనుమాన్ నగర్ కాలనీకి చెందిన తన్నీరు మహేష్ నగరంలోని మియాపూర్‌లోని ఓ కళాశాలలో యానియేషన్ చేస్తున్నాడు. రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన ఎండి అమన్ ఫరక్ ప్రయివేట్ ఉద్యోగి. బండ్లగడలోని రాజీవ్ గృహకల్పకు చెందిన బోజి షయాద్ అలీ ఖాన్, తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీ చెందిన ఎట్లా అశ్రుత్‌రెడ్డి డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈ నలుగురు కలిసి ఇతర ప్రాంతాల నుండి గంజాయి తీసుకొచ్చి తట్టిఅన్నారం చెరువు కట్ట మీద కూర్చొని సేవిస్తున్నారు. అక్కడ మఫ్టీలో ఉన్న పోలీసులకు ఆనలుగురు యువకులు అనుమానస్పందంగా కనిపించారు. పోలీసులు దగ్గరికి వెళ్తుండగా..వాళ్లు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దూల్పేటలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి నుండి గంజాయిని తెచ్చారని, తమ వద్ద గంజాయి లేదని పేర్కొన్నారు. తన్నీరు మహేష్ ఇంటర్ చదివే సమయంలో తన స్నేహితుడి ద్వారా గంజాయికి బానిస అయ్యాడని తెలిపారు. దీంతో దూల్పేట నుండి గంజాయి ప్యాకెట్ తీసుకుని వచ్చి తన స్నేహితులైన అమన్ ఫరూక్, బోజి షయాద్ అలీఖాన్, అశ్రుత్‌రెడ్డితో కలిసి గంజాయి సేవిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు పోలీసులు నలుగురికి టెస్ట్‌లు చేసి.. వారి వద్ద నుండి 4 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మానవ అక్రమ రవాణలో మన దేశం మూడో స్థానం



హ్యూమన్ ట్రాఫికింగ్ రాచకొండ ఎస్ఐ రాములు నాయక్

నవతెలంగాణ-హయత్‌నగర్

మానవ అక్రమ రవాణాలో ప్రపంచంలో మన దేశం మూడవ స్థానంలో ఉండడం సిగ్గుచేటని హ్యూమన్ ట్రాఫికింగ్ రాచకొండ ఎస్ ఐ రాములు నాయక్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హయత్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్ లేబర్, బాండెడ్ లేబర్, బాలికలు, మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు అమ్మేయడం, బెగ్గింగ్, యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, ప్రయాణంలో టీ సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత త్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ రైడింగ్,హెల్మెట్, మైనర్ రైడింగ్,బైక్,డ్రగ్స్,ఈవ్ టీజింగ్ కొత్త చట్టాలపైన అవగాహన కల్పించినట్టు వివరించారు. మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాలపై అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలు, బస్సులలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. మహిళలు పలు జాగ్రతలు పాటించి ధైర్యంగా ముందుకు సాగి.. ఎట్టి పరిస్థితిల్లోనూ ఎవరికీ కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్స్ డయల్-1930 ఉమెన్ హెల్ప్ లైన్-1091 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 & రోడ్ సేఫ్టీ, ముందు జాగ్రత్త చర్యల గురించి వివరించినట్టు తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ అనురాధ, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

బుక్ ఫెయిర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-హయత్‌నగర్

కళాశాలలోని గ్రంథాలయ శాస్త్ర విభాగం, తెలుగు విభాగం, అర్థశాస్త్రం, హిందీ విభాగం, అన్ని శాఖల ఆధ్వర్యంలో శనివారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న పుస్తక మహెూత్సవం హైదరాబాద్ బుక్ ఫెయిర్-2024 సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథపాలకులు డా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ పుస్తకం ప్రచురణలు, అకాడమిక్ పరిశోధన పుస్తకాలు, జీవిత చరిత్రలు, నిఘంటువులు, వివిధ రకాల పుస్తకాలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా విద్యార్థులకు పుస్తకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ముఖ్యంగా పౌర గ్రంథాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న స్టాల్‌లో రిప్లిక ఆఫ్‌ఇండియన్ కాన్స్టిట్యూషన్, దాదాపుగా 100 సంవత్సరాల పైగా పబ్లిష్ అయినటువంటి పుస్తకాలను ఈ జాతీయ బుక్ ఫెయిర్‌లో విద్యార్థులు చూశారని తెలిపారు. ప్రత్యక్షంగా రచయితలతో, పబ్లిషర్లతో ఇంటరాక్షన్ అయ్యారని, విద్యార్థులు వ్యక్తిత్వ వికాసము కమ్యూనికేషన్స్ స్కిల్స్, పోటీ పరీక్షలకు ఉపయోగపడేటువంటి పుస్తకాలను కూడా సందర్శించారని పేర్కొన్నారు. తెలుగు విభాగ అధిపతి డాక్టర్. నరసింహ మాట్లాడుతూ బుక్ ఎగ్జిబిషన్లో అన్ని భాషలకు సంబంధించిన పుస్తకాలు, ప్రభుత్వ ప్రచురణలు తెలుగు అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్, చిల్డ్రన్ బుక్ ట్రస్ట్, అన్ని రకాల పబ్లిషర్లు ఇక్కడ పుస్తకాలు ఉంచారని తెలిపారు. విద్యార్థులు వాటిని ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరికిందని, తద్వారా పుస్తక సంపదపై, జీవిత చరిత్రలపై అవగాహన పెంచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అపర్ణ చతుర్వేది, మల్లేశం, వెంకటలక్ష్మి, సుబ్రమణ్యం, యాదయ్య ప్రవీణ్, అవేస్, శేఖర్, బాల నరసింహ, యాదగిరి, మక్ల, నరసింహ, మహబూబ్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- బడంగ్‌పేట్



ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ స్టేషన్ పరిధిలో ఉన్న వాది హే సలేహిన్ కాలనీలో మహ్మద్ వాసీం అనే వ్యక్తి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెతో కలసి సెంట్రీగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న రాత్రి సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య హజీర్ ఫాతిమా ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరిసరాల శుభ్రతకు సహకరించాలి



నవతెలంగాణ-కాప్రా

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కాలనీవాసులు సహకరించాలని కాప్రా శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కార్యదర్శి సుభాష్ రెడ్డి కోరారు. శనివారం కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్‌ను కమిటీ సలహాదారులు కృష్ణాన్, ఠాగూర్, చంద్రమౌళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ సహకారంతో కాలనీలో రోడ్లు, విద్యుత్, డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శంకర్రావు, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, కొండల్ రెడ్డి, సుబ్బారావు, పాల్గొన్నారు.

అప్పుల బాధ తట్టుకోలేక యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

అప్పుల బాధ తట్టుకోలేక ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆలకొంట రాధ, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులతో కలిసి చర్చ్ మల్కారంలో నివాసముంటున్నారు. అమె చిన్న కుమారుడు, ప్రకాష్ కూలీగా పని చేస్తాడని, అప్పులు ఎక్కువగా కావడంతో ఒత్తిడి కారణంగా బుధవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్ళి తిరిగి రాదని తెలిపారు. స్నేహితులు, బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించక పోవడంతో శనివారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు సహాయం చేయడంలోనే ఆనందం



- గ్రేస్ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్, కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్
- 100 కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు, బట్టలు పంపిణీ

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదలకు సహాయం చేయడంలోనే ఆనందం ఉందని గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్, మదర్ థెరిస్సా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ అన్నారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్ ఖమ్మం వారి సహకారంతో కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో లెప్రసీ పెషేంట్లు, వృద్దులు, వితంతువులకు సుమారు వంద కుటుంబాలకు 5 కేజీల బియ్యం, దుప్పట్లు, చీరలు, బట్టలు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు మా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటామని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం రమేష్, సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, అనసూయ, గంగాధర్, సుజాత, రవి, శారద, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి నివాళులు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో అన్నోజిగూడ ఎన్‌టీపీసీ వద్ద భారత్ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించడంతో పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి అర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని అన్ని రంగంలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్. ఆయన మరణం ఈ దేశానికి తీరాని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ మెట్టు గణేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికల కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు సగ్గు శ్రీనివాస్, ఘనపూర్ మాజీ సర్పంచ్ రూప్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వినయ్, మధుకర్ రెడ్డి, నరేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, తిరుమలరెడ్డి తదిరులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి



- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

భారత ప్రధాని, ఆర్థిక సంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ సంతాప సభలో ఆయన చిత్ర పటానికి పూలా మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ దేశంలో ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో తనదైన శైలిలో దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడిన దిశాలి, పది సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు ప్రధానిగా ఏలాంటి మచ్చ లేకుండా పరిపాలన అందించి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యర్థరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-ఆల్వాల్

హైదరాబాద్‌ను స్థిరమైన, శుద్ధమైన, హరిత నగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో విశ్వ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన 'విశ్వ వ్యర్థరహిత హైదరాబాద్ 2027' కార్యక్రమం మంగళ వారం ఇందిరానగర్‌లోని కమ్యూ నిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజ రైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాంతాన్ని కాలు ష్య రహిత వ్యర్థ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్వ సస్టైనబుల్ ఫౌండేషన్ నిర్వా హకులు వెంకటనారాయణ మాట్లాడుతూ.. వ్యర్థాలను ఉత్పన్నమైన చోటనే నిర్వహించి, భూమికి చేరకుండా నిరోధించడం ద్వారా పర్యావరణ పరిరక్ష ణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, పెద్ది రమే ష్, అరుణ్ కుమార్, వినయ్, మంచాల బ్రహ్మాచారి స్థానికులు పాల్గొన్నారు.

మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు చిత్రానికి మరో అవార్డు

నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక 'మహా మనీషి డాక్టర్ ఏఎస్ రావు డాక్యుమెంటరీ' బయోపిక్ సినిమా నిర్మించారు. ఈ సినిమా సోషల్ మీడియా లోనూ యూట్యూబ్ ఛానల్ లోనూ ప్రదర్శించారు. ఇప్పటికే సోషల్ మీడి యా ద్వారా 25 వేలకు పైగా సినిమా చూసి ప్రశంసలు కురిపిస్తున్నారు. అం తేకాకుండా 2024 సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ నాలుగో తేదీ వరకు వివి ధ బస్తీల్లోనూ, విద్యాసంస్థల్లోనూ ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టి వల్ ఒడిస్సా వారు అక్టోబర్ 27 తేదీన భువనేశ్వర్‌లో మహా మనీషి డాక్టర్ ఏ ఎస్ రావు చిత్రానికి ఉత్తమ బయోపిక్‌గా అవార్డు ఇచ్చారు. అంతేకాకుండా నే డు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ వైజాగ్ వారిచ్చే ఉత్తమ డాక్యుమెంటరీ ఫిల్మ్ అవార్డు అందుకుంటుంది. ఈ అవార్డును అధ్యక్షుడు గౌడుగు యాదగిరిరావు, ప్రధాన కార్యదర్శి పి.బి చారి, ఉపాధ్యక్షులు జి శివరామకృష్ణ, డైరెక్టర్ రఘురా ఆమచంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బిడిఎల్ సత్యనారాయణలు అవార్డు స్వీకరిస్తారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో

'నవతెలంగాణ' పాత్ర ప్రత్యేకమైంది

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ తెలుగు దిన పత్రిక పాత్ర ప్రత్యేకమైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్‌లోని ఆయన నివాసంలో నవతెలంగాణ అధ్వర్యంలో రూపొం దించిన క్యాలెండర్-2025ను నవతెలంగాణ రీజియన్ జనరల్ మేనేజర్ లింగారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వాలకు వారాధిగా పనిచేసే పత్రికలకు ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్మికుల పక్షాన, కర్షకుల సమస్యలపై అణగారిన వర్గాల తరుపున తనదైన శైలిలో అక్షర యుద్ధం చేస్తూ తనదైన పాత్రను పోషించడంలో నవతెలంగాణ తెలుగు దినపత్రికు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, నవతెలంగాణ మేడిపల్లి మండల రిపోర్టర్ కల్యాకారి ఎల్లయ్య, ఎడీవీటీ డివిజన్ ఇన్‌చార్జ్ గోపి, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, భూక్య సుమన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గా, బోడుప్పల్ కార్పొరేషన్ 13వ డివిజన్ ఇన్‌చార్జ్ జెన్న రాజు, పడతం లోకేష్, వల్లపు ఐలేష్ యాదవ్, జలేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జోగు సుధాకర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, చింతల నరసింహా రెడ్డి, కాటపాక కుమార్, కృష్ణమా చారీ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జ్ వజ్రేష్ యాదవ్‌కు వినతిపత్రం అందజేసిన వెంకటాచారి



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి కేంద్రంగా జవహర్ నవోదయ నోట పాఠశాలను ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవరకొండ వెంకటాచారీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం బోడుప్పల్‌లో వజ్రేష్ యాదవ్‌ను కలసి వినతిపత్రం అందించారు. అనంతరం వెంకటాచారి మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రానికి 7 జవహర్ నవోదయ పాఠశాలలను కేంద్రం మంజూరు చేసిందని అందులో ఒకటి మేడ్చల్ జిల్లాకు కేటాయించడం హర్షనీయమని అన్నారు. మేడ్చల్ జిల్లాకు కేటాయించిన జవహర్ నవోదయ పాఠశాలను మేడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రితో పాటు సంబంధిత అధికారులతో చర్చించాలని కోరారు. పౌరుల ప్రాథమిక హక్కు అయిన ప్రభుత్వ విద్యను పూర్తిగా ప్రయివేట్ పరంచేసి తనకుటుంబం పేరిట అనేక విద్యాసంస్థలు స్థాపించి పేదప్రజలకు ఉచిత విద్య అందని ద్రాక్షగా మార్చిన ఘనుడు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అని ఆయన విమర్శించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించే విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి, వారి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వపాఠశాలలకు గులాబి రంగు పులిమి పాఠశాలలను బీఆరెఎస్ పార్టీ ఆఫీసులుగా మార్చిన ఘనత మల్లారెడ్డికె దక్కుతుందని వెంకటాచారి దుయ్యబట్టారు. గత పదేండ్ల పాలనలో విధ్వంసమైన ప్రభుత్వ విద్యను తిరిగి గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చొరవ అంతా ఇంతా కాదాని అందులో భాగంగానే నవోదయ విద్యాలయాల ఏర్పాటు అని అన్నారు.

త్వరలోనే ఆస్పత్రి ప్రారంభమయ్యేలా చూస్తా...

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-ఓల్డ్‌ఆల్వాల్

ఆల్వాల్‌లో నిర్మించిన ప్రభుత్వ ఆస్పత్రి ఇంకా ప్రారంభం కాలేకపోవడంపై ఎంపీ ఈటల రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తయి నెలలు కావస్తున్నా ఆస్పత్రి ప్రారంభానికి నోచుకోకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఆస్పత్రిని పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి త్వరలోనే ఆస్పత్రిని ప్రారంభించేలా చూస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడ ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ పేదలకు మంచి వైద్యం అందించేదని గుర్తు చేస్తూ, కొత్త భవనం నిర్మాణం పూర్తయినా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో ఆస్పత్రి ప్రారంభం వాయిదా పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత బిల్డింగ్ స్థానంలో కొత్త భవనం కడితే మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని భావిస్తే.. బిల్డింగ్ పూర్తి చేసిన కాంట్రాక్టర్‌కి డబ్బులు రాలేదని తాళాలు వేసుకోవడంతో అనేక నెలలుగా వైద్య సేవలు నిలిచిపోయాయి. రాజకీయ పట్టింపులు, కాంట్రాక్టు బిల్లులు రాకపోవడం, పెద ప్రజల వైద్యంపట్ల పట్టింపు లేకపోవడం బాధ కలిగిస్తుంది అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్టాఫ్‌ను సంపూర్ణంగా నియమించి, వైద్య పరికరాలు తెప్పించి, పేద ప్రజానీకానికి వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి, మల్లికార్జున గౌడ్, కార్తీక్ గౌడ్, లక్ష్మణ్, గోపి, రాజిరెడ్డి, అనిల్ రాజ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీజేఆర్

- మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

మాజీ సీఎల్పీ నాయకులు పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిజేఆర్ కార్మికనాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా సేవలు అందించి ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని కొనియాడారు. అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజేఆర్ అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఉదండపురం సత్యనారాయణ, నాయకులు మురళీ గౌడ్, జీడిపల్లి రామకృష్ణ, నర్సింగ్ రావు, పత్తి ఆంజనేయులు, వేముల రంజిత్ రెడ్డి, ఎర్ర విజయ్ రావు, శేఖర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం పనులు ప్రారంభించాలి

- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి
- అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-చర్లపల్లి

అభివృద్ధి పనులపై అధికారులతో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, కాప్రా సర్కిల్ అధికారులు ఈఈ నాగేందర్, డిఈ రూపా, ఏఈ శ్రవంతితో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కార్పొరేటర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కెఎల్ రెడ్డి నగర్, బ్రహ్మపురి కాలనీ, ఎస్వీ నగర్, గోకుల్ నగర్, బాబానగర్ కాలనీల్లో సీసీ రోడ్డు పనులు, వివిధ కాలనీల్లో సెవరేజ్ పనులు ముఖ్యంగా అన్నపూర్ణ కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, మల్లికార్జున్ నగర్, నెహ్రూ నగర్ కాలనీ బ్లాక్ 1, 2లో కమ్యూనిటీ భవనాల మరమ్మతులు, బ్లాక్ 3లో నూతన కమ్యూనిటీ భవనం పనులకు సంబంధించి టెండరు పనులు పూర్తి చేసి, పనులు మొదలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-మేడ్చల్

విద్యా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన, సమాజాభివృద్ధి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్‌ను ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అందుకున్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి, ప్రజా రవాణాను మెరుగుపరచడానికి వెంకటేశ్వర్లు చేసిన అవిశ్రాంత కృషికి ఈ ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్నారు. ఎన్నో ఎండ్లుగా వెంకటేశ్వర్లు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ఐటీ పార్క్ ఏర్పాటుతో సహా ఈ ప్రాంతం సామాజిక ఆర్థిక పరిస్థితులను గణనీయంగా ప్రభావితం చేసే వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో రైలు అనుసంధానం కోసం ఆయన చేసిన ప్రయత్నాలు సమాజం యొక్క క్లిష్టమైన రవాణా అవసరాలను పరిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామని పలువురు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలకు మద్దతుగా సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. విద్యార్థి, మహిళా సాధికారత కోసం వెంకటేశ్వర్లు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.

ప్రజల పక్షాన నవతెలంగాణ అక్షర సమరం



- మంద సంజీవరెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజల పక్షాన "నవతెలంగాణ నిరంతరం అక్షర సమరం కొనసాగించాలని మాజీ జడ్పీటీసీ, బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో నవతెలంగాణ-2025 క్యాలెండర్‌ను నవతెలంగాణ తెలుగు దినపత్రిక హైదరాబాదు రీజియన్ జనరల్ మేనేజర్ లింగారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకుల తప్పిదాలను సరి చేసేలా పత్రిక బాధ్యతలు ఉండాలని అందులో కార్మికులు పక్షపాతిగా పేరొందిన నవతెలంగాణ ఇంకా మరింత బాధ్యతగా ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ మేడిపల్లి మండల రిపోర్టర్ కల్యాకారి ఎల్లయ్య, ఎడీవీటీ ఇన్‌చార్జ్ గోపి, జర్నలిస్టు యూనియన్ నాయకులు సైరెడ్డి సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ నగర ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూడిక తీసిన వెంటనే మట్టి కుప్పలు తొలగించాలి



- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ-చర్లపల్లి

నాచారం డివిజన్‌లోని వివిధ కాలనీలలో చాలాకాలంగా నెలకొన్న భూగర్భ డ్రయినేజీ సమస్యలను పరిష్కరించడానికి కొత్తగా భూగర్భ డ్రయినేజీ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని జలమండలి మేనేజర్ సిరాజ్‌కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సూచించారు. శనివారం నాచారం డివిజన్‌లోని భూగర్భ డ్రయినేజీ మంచినీటి సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నాచారంలో దాదాపు 95% మంచినీటి సమస్యలు పరిష్కారమయ్యావి, మిగిలిన కొద్ది ప్రాంతాలలో పైప్ లైన్లు మార్చే అవసరం ఉండడంతో, వాటి కూడా ప్రతిపాదనలు తయారు చేయించారు. అలాగే పూడిక తీసిన వెంటనే మట్టి కుప్పలు తొలగించాలని జలమండలి మేనేజర్ సిరాజ్‌కు సూచించారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీనియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మల్లాపూర్ డివిజన్‌కి చెందిన కార్మిక సంఘం నాయకుడు మారుతీ రావుని పరామర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

సీఎం సహాయనిధి పేదలకు వరం

- నడికొప్పు నాగరాజు



నవతెలంగాణ-మేడ్చల్

సీఎం సహాయనిధి పేద ప్రజల వరం లాంటిదని మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నడికొప్పు నాగరాజు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని16వ వార్డుకు చెందిన ఎస్.వినయ్ రెడ్డికి మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారిడు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం



- అందజేసిన జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ నాయకులు

నవతెలంగాణ-పోచారం

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి రాజీవ్ గృహకల్పలో నివాసముండే జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ సభ్యుడు ఆటో డ్రైవర్ బాలు సింగ్ నాయక్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ..శనివారం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ అధ్యక్షులు మందుల మహేందర్, వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు, క్యాషియర్ పాండుల ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కమిటీ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆటో యూనియన్ తరపున రూ.10 వేల మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మందుల మహేందర్ మాట్లాడుతూ.. మృతుడు బాల్ సింగ్ అందరితో కలివిడిగా ఉంటూ జీవనం సాగించేవాడని దురదృష్టవశాత్తు అనారోగ్యం కారణంగా ఆయన మరణించడం చాలా బాధాకరమని, భగవంతుడు మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నానని, మృతుల కుటుంబానికి మా ఆటో యూనియన్ తరపున అండగా ఉంటామని ఆయన తెలిపారు.

'జాస్మిన్ భాసిన్'తో డాబర్ ఓడోనిల్ సరికొత్త క్యాంపెయిన్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

డాబర్ ఇండియా లిమిటెడ్ నెం.1 ఎయిర్ ఫ్రెషనింగ్ బ్రాండ్ ఓడోనిల్ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించిందని డాబర్ ఇండియా లిమిటెడ్, హెూమ్‌కేర్ మార్కెటింగ్ హెడ్ వైభవ్ రాఠీ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రముఖ సినీ తార, టాప్ మోడల్ జాస్మిన్ భాసిన్ భాగమైన ఈ ప్రచారం దాని ప్రసిద్ధ ఉత్పత్తి 10 సంవత్సరాల టీవీసీని పునఃసృష్టించి, కొత్త సంవత్సరంలో పాత ప్రచారానికి సంబంధించిన మధురమైన జ్ఞాపకాలను తిరిగి తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రకటనలో 'జాస్మిన్ భాసిన్' నటించి అలరించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని శనివారం కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్నటు వంటి వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. వెంటనే చర్య లు తీసుకునే విధంగా అధికారులకు సూచనలు చేస్తామని హామీ ఇచ్చారు.

డివైడర్ పనులు పరిశీలించిన గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని, వివేకానంద నగర్ కాలనీ కమాన్ నుంచి రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయంతో, చేపడుతున్న రోడ్డు డివైడర్ (విభాగిని) పనులను జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, రోడ్డు మధ్యలో డివైడర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, పూర్తయి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వివేకానంద నగర్ కాలనీలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా, ట్రాఫిక్‌ను నియంత్రించడానికి రోడ్డు డివైడర్ ఎంతగానో తోడ్పడుతుంది అని పేర్కొన్నారు. కాలనీ వాసులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈ.ఈ.గోవర్ధన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురువా రెడ్డి, నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, పురెందర్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, శివ సాగర్, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్ సేవలు మరువలేనివి





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పీజేఆర్ సేవలు మరువలేనివని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా.. వారి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లా డుతూ... పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి... అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజిఆర్ అని వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి, ముత్యం రెడ్డి, పరశురాముల గౌడ్, కుమార్ యాదవ్, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





పిజేఆర్ వర్ధంతి సందర్భంగా.. మూసాపేట వడ్డెర బస్తీలో, గూడ్స్ షెడ్ రోడ్డులో గల పిజేఆర్ విగ్రహం వద్ద కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్మిక, పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జనార్దన్ రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

సీఎల్పీ నాయకుడు స్వర్గీయ పీజేఆర్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనిదని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కార్మిక నాయకుడు, సీఎల్పీ నాయకుడు స్వర్గీయ పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీలో ని ఎస్ఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీజేఆర్ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి

పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు నేటి తరం నాయకులకు అనుసరణీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. సీఎల్పీ నాయకుడు స్వర్గీయ పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా.. బాలనగర్, మూసాపేట ,ఐడియల్ కంపెనీ దగ్గర ఖైరతాబాద్ అభిమానులు ఏర్పాటు చేసిన చిత్రపటాలకు, విగ్రహాల కు ఆయన పూలమాలలు వేసి నివాళుల్లర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ రాష్ట్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన పీజేఆర్ అని అన్నారు. కార్మికుడి నుండి కార్మిక నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మంత్రిగా సిఎల్పి నాయకుడిగా ఎదిగిన పి.జనార్దన్ రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులు చేయాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులు వెంటనే చేయాలి అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూములు అందించిన ప్రాంతాలలో, నీటి సమస్యలు, కరెంటు సమస్యలు, డ్రయినేజీ సమస్యలను, వీలైనంత త్వరగా పరిష్కరించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్‌లు అందుకున్న లబ్దిదారులు, వారి ఇండ్ల వద్ద వర్షపు నీరు సెల్లార్లోకి రావడంతో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అదేవిధంగా మంచినీటి సమస్య, కరెంటు సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు.. నిజాంపేట్ కమిషనర్, అధికారులతో కలిసి, నీళ్లలో మునిగిన సెల్లార్ ప్రాంతాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు అందించిన ప్రాంతాలలో, నీటి సమస్యలు, కరెంటు సమస్యలు, డ్రయినేజీ సమస్యలను, వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని.. పేదలు నివసిస్తున్న ఇండ్ల అద్దెలు కట్టుకోలేకపోతున్నారన్నారు. ఇకనైనా అధికారులు త్వరితగతిన సమస్యలను పరిష్కరించి, నిరుపేదలకు ఇండ్లను అందించే విధంగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నిజాంపేట్ కమిషనర్, ఎలక్ట్రికల్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-దుండిగల్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధి దారులకు పంపిణీ చేశారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కొలను హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన.. బాధితులకు రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000, సీఎం సహాయనిధి నుంచి (సీఎం రిలీఫ్ ఫండ్)ని కొలన్ హన్మంత్ రెడ్డి మంజూరి చేయించారు. దుండిగల్ మున్సిపాలిటీ, 130, 125, 126డివిజన్‌లోని చెందిన వాసులు పి.సుజాత, వెంకమ్మ, క్రిష్ణ, షేక్ నూరిస్సా, శ్రీలతకు రూ.60,000, నరేష్‌కి రూ.40,000, లలితకి రూ.47,500 సీఎంఆర్ఎఫ్-మంజూరి పత్రాలను (చెక్కులు) శనివారం అందజేశారు. అనంతరం కోలన్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

చింతల్ భాగ్యరధి జూనియర్ కాలేజ్‌లో గెట్ టు గెదర్ కార్యక్రమం





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చింతల్‌లోని భాగ్యరధి జూనియర్ కాలేజ్ 2024-2025 బ్యాచ్ 1వ, 2వ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో.. ఎస్ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ గాంధీనగర్‌లో శనివారం గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్, డైరెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు జీవిత లక్ష్యాలు, కెరీర్ సాధన, విజయవంతమైన జీవితాన్ని నిర్మించుకోవడానికి సరైన మార్గదర్శకత్వ సూచనలు అందించారు. ఇతర డైరెక్టర్లు విద్యార్థులకు పలు మేధో భరితమైన వ్యక్తుల విజయ గాథలను వివరిం చి ప్రేరణనిచ్చారు. ముఖ్య అతిథులుగా నల్ల జై.శంకర్ గౌడ్, రమేష్ బాబు, రామకృష్ణ, గోవింద రెడ్డి హాజరై విద్యార్థులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన టాపర్లను ప్రత్యేకంగా సత్కరించి, వారి తల్లిదండ్రులను గౌరవించారు.

ప్రతిష్టాత్మక ప్రోత్సాహకాలు..

రాబోయే నీట్ 2025-2026 పరీక్షలో 5000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 25,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. 1వ సంవత్సరం, 2వ సంవత్సరం ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ఫీజు మాఫీ చేయనున్నట్లు తెలియజేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు..

కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం వరకు ఈ కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపి, వారి విజయానికి దారితీసేలా మారిందని అందరూ అభినందించారు.

రవీంద్ర భారతి గ్లోబల్ స్కూల్ రాప్సోడి వార్షికోత్సవ వేడుకలు..





నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మలో గల రవీంద్ర భారతి గ్లోబల్ స్కూల్లో రాప్సోడి-2024 వార్షికోత్సవ ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమినెంట్ సైకాలజిస్ట్ ఫౌండర్- ది నీవురోన్స్ గ్రూప్‌కు చెందిన జి హేమంత్ కుమార్ రవీంద్ర భారతి విద్యా సంస్థల డైరెక్టర్ ఎం.రేవంత్ అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా మొదట జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్యఅతిథి తమ అమూల్యమైన ప్రసంగంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో ఏ విధమైన మెలకువలతో ఉండి, పురోభివృద్ధి సాధించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవంత్ తమ అమూల్యమైన సందేశాన్ని తెలియజేస్తూ.. పాఠశాల ప్రిన్సిపల్ ఈ సంవత్సరంలో ఏర్పాటు చేసినటువంటి అన్ని యాక్టివిటీ బేస్ టీచింగ్ గురించి విద్యార్థుల యాక్టివిటీస్ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ వార్షికోత్సవంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు డిస్కో డాన్స్ ప్రదర్శన చేశారు. తెలంగాణలోని ముఖ్య పండుగ అయిన బతుకమ్మ పండుగ పిల్లలు చేసిన నృత్యం వీక్షకులను ఎంతగానో అలరించింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మైఖేల్ జాక్సన్ డాన్స్, అలాగే గర్బ నృత్యంతో పాటు విద్యార్థులు కరాటేలో తమ యొక్క మెలకులను చూపుతూ నైపుణ్యతను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులు, మన జాతీయ సమైక్యతను చాటుతూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఎంతో సమాచారం ఆకట్టుకుంది. ఈ వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు ఇంకా ఎన్నో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నాటికలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్య క్రమానికి అకాడమిక్ డైరెక్టర్ రాణి, పాఠశాల ప్రిన్సిపల్ అనూష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా.. విద్యుత్ మరమ్మతుల కారణం గా 11 కెవి వివేకనగర్ ఫీడర్ సబ్ స్టేషన్ పరిధిలోని హుడా ట్రాక్ పార్క్ నుంచి ఆదివారం ఉదయం 10: గం॥ నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీనగర్ విద్యుత్ ఎఈ బీమా లింగప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివేకనగర్ ఫీడర్ సబ్ స్టేషన్ పరిధిలోని వివేక్‌నగర్ ప్రధాన రహదారి, వివేకనగర్ పోలీస్ స్టేషన్, శివాలయం ఆలయం, వివేకనగర్ రోడ్ నెం. 1,2,3, ఓమిని హాస్పిటల్, బాలాజీనగర్ దర్గా ప్రాంతాలలో విద్యుత్ ఉండదని తెలిపారు. అలాగే 11కెవి రాఘవేంద్ర ఫీడర్ పరిధిలోని (హుడాట్రాక్ పార్క్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, డిమార్ట్, చెన్ని సిల్క్, వివేకనగర్ ప్రధాన రహదారి, రాఘవేంద్ర కాలనీ, హబ్బేబ్ నగర్, హిమామి అపార్ట్‌మెంట్, అంజనేయ నగర్, శక్తి నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగుతుందని తెలిపారు. వినియోగ దారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

టీడీపీని బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీని బలోపేతం పరిచేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కొడాలి రవికుమార్ అన్నారు. శనివారం హైదర్ నగర్ డివిజన్‌లోని రవికుమార్ ఆధ్వర్యంలో.. భాగ్యనగర్ ఫేస్ - 3 లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదులో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న పాల్గొని సభ్యత్వ నమోదు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజలో ఎర్రబెల్లి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఉజ్జయిని మహంకాళి నగర్‌లో, ఏనుగంటి శ్రీనివాస్ స్వామి ఆహ్వానం మేరకు.. అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు సీనియర్ నాయకులు రాములు గౌడ్, సాయి గౌడ్, పాండు, బలస్వామి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడి పూజ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు..

శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ వాంబే కాలనీకి చెందిన, శ్రీనివాస్ స్వామి ఆహ్వానం మేరకు.. అయ్యప్ప ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలు దేరుతున్న సందర్భంగా.. ఇరుముడి పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.

వేలం పాటలో కనకాభిషేకం దక్కించుకున్న తూము



నవతెలంగాణ-కూకట్‌పల్లి

భరత్ నగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం మండల పూజల సందర్భంగా.. స్వామి వారి కనకాభిషేకాన్ని వేలంపాటలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ రూపా యలు రెండు లక్షల యాభై రెండు వేలకు దక్కించు కున్నారు. గతేడాది సైతం వేలంపాటలో రెండు లక్షల ఏడు వేల రూపాయలకు దక్కించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో పూజారి విష్ణు నంబూద్రి, వెంకటేష్ గురుస్వామి, సత్తయ్య గురుస్వామి, కృపాకర్, సంతోష్, బాలు, తదితరులు ఉన్నారు.

బోయిన్‌పల్లిలో పీజేఆర్ వర్ధంతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ లో కార్మిక నాయకుడు, మాజీ మంత్రి పి. జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతి నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై పీజేఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కార్మికనాయకుడిగా కార్మికుల సంక్షేమానికి, సీఎల్పీ నేతగా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం, నగరానికి గోదావరి జలాల తరలింపునకు గళమెత్తిన మొదటి నాయకుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్, సాయిబాబా యాదవ్, హరికష్ణ, కట్టెలమంది కుమార్, కుమార్, వరప్రసాద్, రాజు, ముకేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై డిప్యూటీ మేయర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడ డివిజన్ పరిధిలో చింత బావి, దూద్ బావి ప్రాంతాల్లో బస్తీ వాసులు ఎదుర్కొంటున్న కలుషిత మంచినీటి సమస్యపై శనివారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని వారి నివాసంలో బస్తీ వాసులు కలిశారు. సమస్యపై వివరాలు అందజేస్తూ ఫిర్యాదు పత్రం సమర్పించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు డిప్యూటీ మేయర్ జలమండలి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి బస్తీ వాసులకు నాణ్యమైన మంచినీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు.



ఉత్తరయ్య గుడిసెల్లో పోస్టల్ అధికారులు క్యాంపెయినింగ్

- పోస్టల్ పథకాలు తెలిపేందుకు ప్రచారం.. డిపాజిట్ల సేకరణ

నవతెలంగాణ-కంటోన్మెంట్

కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా పోస్ట్ ఆఫీస్ ద్వారా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు పాలసీలు చేరే విధంగా సుకన్య పథకం, అలాగే పోస్టల్ విభాగం ద్వారా చేపట్టిన పథకాలకు మంచి ఆదరణ లభిస్తుందని కాంగ్రెస్ మూడో వార్డు సీనియర్ నాయకుడు ఉత్తరయ్య అన్నారు. శనివారం మనోవికాస్ నగర్ పోస్టల్ అధికారులు ఉత్తరయ్య గుడిసెల్లో క్యాంపెయినింగ్ నిర్వహించారు. పోస్టల్ సిబ్బంది పోస్ట్‌మ్యాన్ శ్రీనివాస్ చెన్నయ్య, చలమయ్య, వహీద్, తదితరులు ఉత్తరయ్య బస్తీల్లో అంబేద్కర్ నగర్‌లో ఇంటింటికి తిరిగి వందమందిని వివిధ పథకాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఉత్తరయ్య మాట్లాడుతూ సుకన్య స్కీము కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్తమ పథకమని చెప్పారు. పథకంలో చేరిన వారికి 15 సంవత్సరాలలో వారు పెట్టిన పెట్టుబడికి రెట్టింపు వస్తుందని చెప్పారు. ప్రజలు తెలుసుకుని ఈ స్కీముకు ముందుకు రావడం సంతోషంగా ఉందని వారన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం

త్వరలో వసతి గృహం ఏర్పాటు

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం త్వరలో వసతి గృహం ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వికలాంగుల హక్కుల చట్టము 2016 హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా కమిటీ చైర్మెన్ అనుదీప్ దురిశెట్టి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం హెూమ్ త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన విషయాలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కమిటీ మెంబర్ సెక్రటరీ, సహాయ సంచాలకులు, వికలాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారిక శాఖ హైదరాబాద్ జిల్లా. రాజేందర్ జిల్లాలో వికలాంగుల కోసం చేపడుతున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను వివరించారు

కమిటీ సభ్యులు పద్మశ్రీ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అనేక స్వచ్ఛంద సంస్థలు. వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయని అన్నారు. ఎఫ్ఈడి ఫౌండర్ ప్రెసిడెంట్ గంగారం మాట్లాడుతూ అంధులకు బస్సులలో అన్ని విధాలుగా ప్రయాణానికి వీలుగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. మరొక మెంబరు నాగభూషణం మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల లో ఉన్నటువంటి ఉద్యోగ ఖాళీలను గుర్తించి అర్హులైన వికలాంగులకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు కమిటీ మెంబర్ కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కొన్ని థెరపీ సెంటర్లను తనిఖీ చేసి నిబంధన ప్రకారం లేని సంస్థలను మూసివేయాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలలో లిఫ్ట్ లలో వికలాంగులకు లిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. మెంబర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగుల చేత నడుపుతున్న చిన్నచిన్న దుకాణాలను జీహెచ్ఎంసీ వారు తొలగించకుండా తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా అంతేకాకుండా ప్రభుత్వ అంధుల వసతి గృహాలకు స్థలాలను కేటాయించి పక్కా భవనాలు కట్టించాలని కోరారు. సభ్యులు శాంతి వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఒక హెూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. కమిటీ సభ్యులు చెప్పినటువంటి విషయాలన్నీ విన్నటువంటి జిల్లా కలెక్టర్ అన్ని అంశాలపై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ మెంబర్లు జిల్లా స్థాయి అధికారులు కోటాజి, జీహెచ్ఎంసీ ఖజాన% జాయింట్ కమిషనర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవల కోసం నిత్యం పోరాడుతూనే ఉంటా

- ప్రముఖ వైద్యుడు మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రముఖ వైద్యుడు పన్యాల మహేందర్‌రెడ్డిని ఐఎంఏ జీవితసాఫల్య పురస్కారం వరించింది. నగరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ సదస్సులో డాక్టర్ మహేందర్‌రెడ్డికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ పురస్కారాన్ని అందజేశారు. జీవిత సాఫల్య పురస్కారం అందుకన్న అనంతరం డాక్టర్ మహేందర్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమాజంతో పాటు ఐఎంఏకు అందించిన సేవలకు ఈ పురస్కారం అందించినట్టు నిర్వాహకులు వెల్లడించారన్నారు. తనకు జీవిత సాఫల్య పురస్కారం దక్కడం ఆనందంగా ఉందని ఇది తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఐఎంఏకు సెక్రటరీగా, అధ్యక్షుడిగా పని చేయడంతో పాటు వైద్య రంగంలో ఎదురైన ఎన్నో సవాళ్లను జాతీయ స్థాయిలో తాను పోరాడి సాధించినట్టు తెలిపారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం జాతీయ స్థాయిలోనే నేతల వరకు తీసుకెళ్ళి పరిష్కరించినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు సెక్టార్ హాస్పిటల్స్, వైద్యులు, నర్సింగ్ హెూమ్‌ల సమస్యలు పరిష్కరిం చేందుకు ఓ వేదికను సైతం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినట్టు ఆయన వెల్లడించారు.

ప్రజలకు సేవలందించిన మహా నాయకుడు పీజేఆర్

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..



నవతెలంగాణ - బంజారాహిల్స్...

హైదరాబాద్‌లోని బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా, పార్టీలకతీతంగా సేవలందించిన మహా నాయకుడు మాజీ సీఎల్పీ నాయకులు పీజేఆర్ అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని అన్నారు. శనివారం మాజీ మంత్రి, దివంగత పి జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ ఖైరతాబాద్ చౌరస్తాలో గల పీజేఆర్ విగ్రహానికి ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి మంత్రి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పార్టీలకతీతంగా ప్రజలే తన బలం బలగం అంటూ పార్టీలు మారకుండా నగరంలో అతిపెద్ద నియోజకవర్గనీకి సుమారు మూడుసార్లు కంటే ఎక్కువగా ప్రాతినిధ్యం వహించి అనేక బస్తీలు కాలనీలు ఏర్పాటు చేసిన మహా నాయకుడు పీజేఆర్ అన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో తనకెవరూ సాటి లేరని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజలే తన బలంగా భావిస్తూ వారందరికీ కావలసిన నిధులు సరైన సమయంలో తీసుకువచ్చి హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవించేలా తోడ్పాటునందించిన పీజేఆర్ లాంటి మహా నాయకులు మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో అభివద్ధి పేరుతో అనేక బస్తీల్లోని ప్రజలను డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో నగరం బయటకు వెళ్లేలా చేసి వారి గూడును వారికి లేకుండా చేసిన పార్టీలకు ప్రజలు సరైన రీతిలో సమాధానం చెప్పారన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెప్పిందే చేస్తుందని అన్ని వర్గాల ప్రజలకు సమానమైన పాలన కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పీజేఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కార్పొరేటర్, పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి, నాయకులు బండి రమేష్, జగదీశ్వర్ గౌడ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పీజేఆర్ అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

నిమ్స్ సెక్యూరిటీ అధికారిని సస్పెండ్ చేయాలని ఆందోళన





నవతెలంగాణ-బంజారా హిల్స్

నిమ్స్ ఆస్పత్రిలో కార్మికుడు లింగయ్యపై దొంగతనం నేపం నెట్టి అతన్ని పోలీసులు తీసుకువెళ్లేలా చేసిన నిమ్స్ ఆస్పత్రి సెక్యూరిటీ అధికారి రామారావును సస్పెండ్ చేయాలని శనివారం నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో నిమ్స్ సీఐటీయూ యూనియన్ ప్రెసిడెంట్ వెంకటేష్, తెలంగాణ యూనియన్ ప్రెసిడెంట్ రాంబాబు,సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్,సేమిస్కిల్ రమేష్ తో పాటు కార్మికులు నిరసన వ్యక్తపరిచారు. తక్షణం అతన్ని విచారించి బాధిత కార్మికుడికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వారు మాట్లాడుతూ నిమ్స్ ఆస్పత్రిలో సెక్యూరిటీ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కార్మికుడు లింగయ్యనుగా విచారణ పేరుతో తీసుకువెళ్లి అకారణంగా చితకబాది అత్యవసర చికిత్స పొందేలా చేశాని తెలిపారు. కనీసం ఆస్పత్రిలో కూడా చేర్పించకుండా గేటు వద్దే వదిలేసి మానవతా దృక్పథాన్ని మరిచి కక్ష సాధింపు చర్యలకు ప్రోత్సహించేలా చేసిన సెక్యూరిటీ అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నిమ్స్ ఆస్పత్రి యజమాన్యం డైరెక్టర్ సూపరింటెండెంట్ ఇతర ఉన్నతాధికారులు కలగజేసుకొని కార్మికుడికి లింగయ్యకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం పరవాలేదని చెప్పారు. ఘటనకు కారణమైన పర్మనెంట్ సెక్యూరిటీ రామారావునూ వెంటనే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆందోళనకు కార్యక్రమాలు నిర్వహిస్తామని సీఐటీయూ యూనియన్ నాయకులతోపాటు నిమ్స్ ఆస్పత్రి లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ప్రకటించారు.



అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ గొప్ప కార్యక్రమం

- ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ గణేష్

నవతెలంగాణ-బేగంపేట్

ఎంతో నిష్టతో అయ్యప్పస్వామిని పూజించే అయ్యప్ప స్వాములకు అల్పాహారం, నిత్య అన్న ప్రసాదం వితరణ నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమమని ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ గణేష్ అన్నారు. శనివారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని ఆవులమందలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ ధర్మశాస్త్ర భక్త బందం ఆధ్వర్యంలో అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గత 22 సంవత్సరాల నుంచి అయ్యప్పలకు సేవలు అందిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. 41 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండటం అభినందనీయం అన్నారు. ప్రతిరోజూ సుమారు వెయ్యి మంది అయ్యప్పలకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, రాత్రి అల్పాహారం వితరణ చేస్తున్నట్టు నిర్వాహకులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యేలను శాలువాలతో సత్కరించారు. మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, గణేష్, ధర్మశాస్త్ర భక్తబందం ప్రతినిధులు సోమా ఆనంద్, కొవ్వూరి వెంకటేష్, వెంకటనారాయణ, సూర్య ప్రకాష్, ఆలయ కమిటీ అధ్యక్షులు బాలేందర్, తమ్మి వెంకటేష్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ అంటరానితన జీవితాన్ని గడుపుతున్న బీసీలు



- జనగణనలోనే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలి
- మేధోమథన సదస్సులో వక్తలు

నవతెలంగాణ - బంజారా హిల్స్

ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధమైన వాటాలో బీసీలు రాజకీయ అంటరానితన జీవితాన్ని గడుపుతున్నారని వక్తలు అన్నారు. వచ్చే జనాభా గణనలో కులగణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "75 సంవత్సరాల భారత దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినా రాజకీయ అంటరానితనంలో బీసీలు" అనే అంశంపై మేధోమథన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మెన్ జాతీయ సామాజిక న్యాయవేదిక సమన్వయ కర్త డా.వకుళాభరణం కష్ణమోహన్‌రావు అధ్యక్షత వహించగా ఆచార్య కె.మురళీమనోహర్, సామాజిక తత్త్వవేత్త బి.ఎస్.రాములు కీలక ఉపన్యాసాలు చేశారు. కార్యక్రమ సమన్వయ కర్తలుగా దేవళ్ల సమ్మయ్య,కొట్టె సతీష్‌లు వ్యవహరించి ప్రసంగించారు.

వారు మాట్లాడుతూ...జనాధిక్య కులాలు, జనంలేని కులాలుగా బీసీలను విడదీసి ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలు ఇన్నాళ్లుగా బీసీలలో అనైక్యతను పెంచుతున్నాయనే దిశగా సుదీర్ఘంగా చర్చలు జరిగాయన్నారు. ఆధిపత్య వర్గాలు రాజకీయంగా తమ ఎదుగుదలే లక్ష్యంగా పైకి కనిపించని ఎజెండాలతో బీసీలను వాడుకుంటున్నాయని విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే బీసీలను ఏకం చేసే విధంగా రాజకీయ సిద్ధాంత భావజాలాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని మేధోమథనం ఏకగ్రీవంగా తీర్మానించింది. దేశంలోని బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో బీసీలే పార్టీలను పెట్టుకొని రాజ్యాధికారాన్ని కైవసం చేసుకుంటున్నప్పుడు తెలంగాణలో అది ఎందుచేత సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. అనే దిశగా చర్చోపచర్చలు జరిగాయి. అధికారాన్ని కైవసం చేసుకునే దిశగా స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయాలని, వచ్చే ఎన్నికల నాటికి అధికారంలోకి రావలసిన కార్యాచరణను రూపొందించాలని, ప్రణాళికబద్ధంగా ఉద్యమాలను నిర్మించాలని మేధోమథనంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు బీసీలకు అన్ని రంగాలలో జరిగిన అన్యాయాలపై సోదాహరణంగా, సాధికారికంగా అనేక సంఘటనలు, గణాంకాలు, సమాచారాలతో సవివరంగా పలువురు మేధోమథనంలో చర్చించారు. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విశ్రాంత, ప్రస్తుత ప్రొఫెసర్‌లు, సామాజిక వేత్తలు, జర్నలిస్టులు, వివిధ రంగాల నిపుణులు, కవులు, సాహితీవేత్తలు, కళాకారులు, కులసంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ప్రధానంగా రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాడి వేడిగా సాధికారికంగా చర్చ కొనసాగించారు. ఈ మేధోమథన సమావేశంలో ప్రొఫెసర్లు పి.ఎల్. విశ్వేశ్వరరావు,నరేంద్ర బాబు, పార్థసారథి, ఎస్.పథ్వీరాజ్, భాస్కర్,సాగర బేగమ్, భాగయ్య, కోరె రాజ్‌కుమార్, కవిత, రమాదేవి, అంకం,లయన్ వేణు మాధవ్, దుంద్ర కుమార స్వామి,అధ్యక్షులు,జాతీయ బిసి దళ్,ఆకర్ష్ పాల్వాయి శ్రీనివాస్ నాయీ, గుజ్జ రమేష్, పులిపాటి శ్రీనివాస్, మేరు భాస్కర్‌రావు వివిధ రంగాల నిపుణులు, సామాజిక వేత్త లు, కులసంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి డా"మన్‌మోహన్ సింగ్‌కు మేధోమథనం సభ ఆరంభానికి ముందు సంతాప సూచకంగా మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.మేధోమథనం అనంతరం కార్యక్రమ వివరాలను, తీర్మానాలను, భవిష్యత్ కార్యాచరణను వకుళాభరణం కృష్ణమోహన్‌రావు,ఆచార్య కె.మురళీ మనోహర్‌లు మీడియాకు వివరించారు.

సామాజిక స్ఫూర్తితో పనిచేస్తున్న 'నవతెలంగాణ'

విజయ డెయిరీ అభివృద్ధికి పత్రికలు కృషి చేయాలి : చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

సామాజిక స్ఫూర్తితో నవతెలంగాణ' దినపత్రిక పనిచేస్తోందని తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మెన్ గుత్తా.అమిత్ రెడ్డి అన్నారు. పత్రికలు సామాజిక బాధ్యతతో ప్రభుత్వ రంగ సంస్థల పురోభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. శనివారం డెయిరీ కార్యాలయంలో నవ తెలంగాణ ఓయూ సీనియర్ పాత్రికేయుడు తలారి. శ్రీనివాసరావుతో కలిసి నవ తెలంగాణ 2025 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో డెయిరీకి పూర్వవైభవం వస్తుందన్నారు. పాడి రైతులు, తమ వినియోగదారు, అధికారుల కృషితో రానున్న రోజుల్లో డెయిరీని అభివద్ధి చేయడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు.హైదరాబాద్ నగరంలో 50 పార్లర్స్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని,వీటి ద్వారా పాలు, పాల ఉత్పత్తులు నగర వాసులకు మరింత అందుబాటులో వస్తాయన్నారు. నమ్మకం నాణ్యమైన విజయను ప్రజలు ఆదరిస్తున్నారని.. రానున్న రోజుల్లో మరింతగా ఆదరించాలని కోరారు.సీఎం ప్రత్యేక చొరవతో ప్రభుత్వ సంస్థలకు, ఆలయాల్లో పాలు, నెయ్యి, పెరుగు సరఫరా చేస్తున్నట్టు చైర్మెన్ చెప్పారు. తమ కు నవతెలంగాణ లాంటి సామాజిక స్ఫూర్తితో పనిచేస్తున్న పత్రిక తోడ్పాటు ఇవ్వాలని సూచించారు.



తాడ్బండ్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తాడ్ బండ్‌లోని హనుమాన్ దేవాలయాన్ని శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

- స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో..



నవతెలంగాణ-ఓయూ

స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 9వ అంతర్జాతీయ సదస్సు 'రీసెర్చ్ ఇంటిలిజెంట్ కంప్యూటింగ్ ఇన్ ఇంజినీరింగ్' శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సదస్సు మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ అండ్ యూనివర్సిటీ ఆఫ్ డాన్ బాస్కో ఎల్ సాల్వడార్ సంయుక్తంగా నిర్వహించాయి. సదస్సుకు నిర్వాహకులైన డాక్టర్ విజయేందర్ కుమార్ సోలంకి అధ్యక్షత వహించగ, ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రొ.శ్రీరాం వెంకటేష్, గౌరవ అతిథిగా ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రొ. శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య సామాజిక ప్రగతికి ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉందని చెప్పారు. కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మొదలగు విభాగాలలో కత్రిమ మేధ నేడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా కత్రిమ మేధను అభివద్ధి చేయడానికి అన్ని రంగాలలోనూ చర్యలను తీసుకుంటుందన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ఒక్కో విభాగానికి ఒక్కో ప్రాధాన్యత ఉందన్నారు. కత్రిమ మేధ అనునది అన్ని విభాగాలను కలిపి కొత్త కొత్త ప్రయోజనాలను చేకూర్చే విధంగా ఉంటుందని చెప్పారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత, అకాడమిక్ సామాజిక బాధ్యత విభాగాలను ఏర్పాటు చేసి పరిశోధనలను ప్రోత్సహించాలని పరిశోధకులను కోరారు.ప్రిన్సిపాల్ ప్రొ. పి చంద్రశేఖర్ మాట్లాడుతూ. పరిశోధనలలో నాణ్యతకు పెద్దపీటవేయాలని హాజరైన రీసర్చ్ స్కాలర్లను ఉద్దేశించి చెప్పారు. ఇంజినీరింగ్ లో పరిశోధనలను కళాశాలలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తు అంతా కత్రిమ మేదపై ఆధారపడి ఉంటుందని, నేటి నుంచే పరిశోధనలను కత్రిమ మేధతో అనుసంధానించేలా బోధన ఉండాలని సూచించారు. పారిశ్రామిక రంగంలో కత్రిమ మేధ చేత బహుళ ఉత్పత్తులను సృష్టించగలమని తద్వారా పారిశ్రామికోత్పత్తి లో అభివద్ధి జరుగుతుందని చెప్పారు. బహుళ విభాగాలలో జ్ఞానాన్ని సంపాదించినప్పుడు మాత్రమే నూతనమైన ఆవిష్కరణలను చేయగలమని విద్యార్థులకు, అధ్యాపకులకు సూచించారు. రెండు రోజులు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రదర్శించిన పరిశోధన పత్రాలలో ఉత్తమమైన పరిశోధనా పత్రాలకు అతిథులు బహుమతులను అందజేశారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.కష్ణా రావు, డైరెక్టర్స్ టి రాకేష్ రెడ్డి, ఆర్ ప్రదీప్ రెడ్డి, డా. సత్య ప్రసాద్ లంక, ప్రిన్సిపాల్‌డా. బివి రమణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ఎ.వినయ్ బాబు, డీన్ అకడెమిక్స్టాక్టర్ వి.అనురాధ డైరెక్టర్ ఎ .రమేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కన్వీనర్ డా. ఎం. స్వప్న, డా. శివాని యాదవ్, డా. జి. కార్తిక్ విద్యార్థులు, పరిశోధకులు ,డా. సత్య ప్రసాద్ లంక, ప్రిన్సిపాల్ అండ్ చైర్, ఆర్ఐసీఈ-2024 , అడ్మినిస్ట్రేషన్ ఎ. రమేష్ పాల్గొన్నారు.



నచ్చిన , మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తకం..

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో శనివారం వాగ్గేయకారులతో నచ్చిన , మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తకం జరిగింది. ఈ కార్యక్రనికి డా. పసునూరి రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వాగ్గేయకారుల పాటలు అలరించాయి. గౌరవ అతిథి విమలక్క అమ్మ పుస్తకం ఎప్పటికీ ప్రభావితం చేసే పుస్తకం అని చెప్పారు. అనంతరం పాట పాడుతూ సందర్శకులను ఉర్రూతలూగించాయి. గుడిపల్లి రవి మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఎదురీత, జానపద పుస్తకాలు, ఆర్థిక శాస్త్ర పుస్తకాల గురించి చెప్పారు. యశ్ పాల్ మాట్లాడుతూ 10,15 సంవత్సరాలు పుస్తకాలు చదివే పనిలోనే ఉన్నానని.. చలం, దాశరథి, అమ్మ పుస్తకాలు ప్రభావితం చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సురేందర్, అంబటి వెంకన్న, నలిగంటి శరత్, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, జక్కా గోపాల్ పాల్గొన్నారు.



ప్రతి ఒక్క రచన ఆలోచనలను ప్రభావితం చేసింది







- మాజీ సంపాదకుడు కె.శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్క రచన ఆలోచనలను ప్రభావితం చేసిందని మాజీ సంపాదకుడు కె.శ్రీనివాస్ అన్నారు. నచ్చిన, మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తక కార్యక్రమం మొదటి సెషన్‌కు మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ అల్లం నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ సంపాదకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ... చలం రాసిన పుస్తకాల్లో అన్నిటికీ ప్రతినిధిగా చలమ ఆత్మకథ ఇష్టమని చెప్పగలనన్నారు. చిన్నతనంలో బాల సాహిత్యం ఎంతో ఆకట్టుకుందన్నారు. పుస్తకం ఆలోచనల విస్తృతిని పెంచుతుందని శ్రీనివాస్ తెలిపారు. చంగీస్ ఖాన్ మళ్ళీ మళ్ళీ చదివానని, ఆ పుస్తకం చదుతువుతుంటే చంగిస్ ఖాన్ నవల మనలని ఆ ప్రయాణంలోకి తీసుకెళ్తుందన్నారు. వట్టికోట ఆళ్వారు స్వామి, దాశరథి రంగాచార్య ప్రభావితం చేశాయని, వినయ పిటకం బాగా నచ్చిందన్నారు. అనేక పుస్తకాలు ప్రభావితం చేశాయన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ.. సుబ్బారావు పాని గ్రాహి పుస్తకం జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. మా అల్లం రాజయ్యే మా పుస్తకం ఉస్మానియా ఇంకో మలుపు తిప్పిందన్నారు. చిన్న ప్రపంచం నుంచి యిక్కడి వరకు వచానంటే పుస్తకాలే కారణం అని అన్నారు. రెక్క విప్పిన రెవల్యూషన్, రక్తక్షరాలు ఎంతో ప్రభావం చేశాయన్నారు. ప్రొఫెసర్ ఎస్‌వి.సత్యనారాయణ మాట్లాడుతూ.... అంబ నవల జూలియస్ ఫ్యూజిక్, జాక్ లండన్ పుస్తకం నచ్చాయన్నారు. కంచె ఐలయ్య మాట్లాడుతూ... యువల్ నోవా హారారి పుస్తకం చదవాలన్నారు. ఈ ప్రపంచం మీద మానవ జాతి ఎలా కంట్రోల్ సాధించిందని ఆ పుస్తకంలో పరిశోధించారన్నారు. సూరేపల్లి సుజాత మాట్లాడుతూ...అంటరాని వసంతం ప్రభావితం చేసిందన్నారు. వేద కుమార్ మాట్లాడుతూ... జిడ్డు కృష్ణ మూర్తి, రైలు బడి, పగటి కలలు, బాల చెలిమే పుస్తకాలు ఎంతో ప్రభావితం చేశాయన్నారు. ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ... రాహుల్ సాంకృత్యయన్ పుస్తకాలు అన్ని చదివానని, సిద్ధాంత రచనలే ప్రభావితం చేశాయన్నారు. డికెన్స్, గుగువ తీయంగో పుస్తకాలు ఎన్నో నచ్చాయన్నారు. కన్యాశుల్కం తప్పకుండా చదవాల్సిన పుస్తకం అని అన్నారు.

మట్టిలో పుట్టి పుస్తకాలు రాసేవాళ్ళు మట్టి మేధావులు : కంచె ఐలయ్య ..

మట్టిలో పుట్టి పుస్తకాలు రాసేవాళ్ళు మట్టి మేధావులు అని ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. కార్మిక నాయకుడు కొల్లూరి సత్తయ్య ఆత్మకథ " మట్టి మేధావి కొల్లూరి సత్తయ్య" పుస్తకం శనివారం హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా రిలీజ్ అయింది. కొల్లూరి సత్తయ్య సొంత మాటల్లో పసునూరి రవీందర్ రాసిన ఈ పుస్తకాన్ని ప్రొఫెసర్ కంచె ఐలయ్య ఆవిష్కరించారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ... బీద కుటుంబంలో అట్టడుగు వర్గంలో ఒక చదువురాని కూలీగా సత్తెయ్య జీవితం మొదలైందన్నారు. టాయిలెట్స్ కడిగే కార్మికుడై, ఆ తర్వాత కార్మిక నాయకుడిగా ఎదిగారన్నారు. తన వేతనం 10 రూపాయలు ఉన్నప్పుడు, 2 రూపాయలు ఖర్చు చేసి బీదలకు చీరలు అందించి సేవ చేయడం మామూలు విషయం కాదన్నారు. అంతే కాదు చదువొచ్చి ఇంగ్లీష్ రాని యువతరానికి అవకాశం ఇస్తూ మేధావులుగా తీర్చుదిద్దుతున్నారన్నారు. పుస్తకాలు చదివి పుస్తకాలు రాసేవాళ్ళు ఉట్టి మేధావులు అని అన్నారు. పుస్తక రచయిత పసునూరి రవీందర్ మాట్లాడుతూ... కొల్లూరి సత్తయ్య గొప్ప మానవతా వాది అని, ఆయన చదువు విలువని గుర్తించడమే కాదన్నారు. చదువు ద్వారానే జీవితం మారుతుందని నమ్మి దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను మేధావులుగా తీర్చు దిద్దుతున్నారన్నారు. ఈ పుస్తకం రాస్తున్నప్పుడు ఆయన గొప్పతనం తెలిసిందని, ఇలాంటి జీవితాలు చరిత్రలో నిలిచిపోవాలనే ఈ పుస్తకాన్ని రాయడానికి పూనుకున్నానని అన్నారు. "కల్లూరి సత్తయ్యని చూస్తుంటే కాలా సినిమాలో రజినీకాంత్‌ని చూసినట్టు ఉంటుందని మణికంఠ అన్నారు. ఈ కార్యక్రమలో కొల్లూరి భరత్, జర్నలిస్టు బుచ్చన్న, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

బంగ్లా హిందువుల అజ్ఞాత మారణకాండ పుస్తక ఆవిష్కరణ..

హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా బంగ్లా హిందువుల అజ్ఞాత మారణకాండ పుస్తక ఆవిష్కరణ జరిగింది. కె.అరవిందరావు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... 1971లో బంగ్లాలో హిందువులపై జరిగిన దారుణాల ప్రస్తావిస్తూ ఇంగ్లీష్‌లో వచ్చిన పుస్తకం వచ్చిందన్నారు. ఆ పుస్తకానికి తెలుగు అనువాదం ఇది అని అన్నారు. ఇందులో చాలా ఆనాటి చాలా సంఘటనలను ప్రస్తావించారన్నారు. ఆ హింస ఎందుకు జరిగింది ? ఇప్పటి ఎలా అర్థం చేసుకోవాలనేది తెలుసుకోడానికి ఈ పుస్తకం చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్, రాజేశ్వరి, సంతోష్, పరిమళ, ఆయూష్ పాల్గొన్నారు.

నచ్చిన , మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తక కార్యక్రమం..

బుక్ ఫెయిర్‌లో నచ్చిన, మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కరుణ కుమార్ మాట్లాడుతూ... యండమూరి వీరేంద్రాథ్ పుస్తకం డబ్బు తోనే పవర్ ఆఫ్ డబ్బు నా టీనేజ్‌లో నచ్చిన పుస్తకమన్నారు. వస్తేండ్ల తెలుగు కథ, అతడు అడివిని జయించాడు అనే పుస్తకం .. నాకు నచ్చిన పుస్తకాలు అని అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ... నవల, సినిమా పాటల పుస్తకాలు ఎంతో ప్రభావితం చేశాయన్నారు. పి.జ్యోతి మాట్లాడుతూ...ఒక రచయిత్రి ఆత్మహత్య, హంసలను వేటాడొద్దు, ప్రేమ్ చంద్ సేవా సదన్, పుస్తకాలు ఎంతో నచ్చాయన్నారు. శివలక్ష్మి మాట్లాడుతూ.... సినిమా సాహిత్యం ఎక్కువ ప్రభావితం చేశాయన్నారు. సత్యజిత్ రే సినిమాలు ఎంతో ప్రభావితం చేశాయని తెలిపారు. అక్షర కుమార్, మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ... రంగుల వల నవల, పడమటి సంధ్యారాగం, యండమూరి పుస్తకం, భారతీయ ఇతిహాస సాహిత్యాన్ని చదివామన్నారు. శేషేంద్ర, నారాయణ రెడ్డి, గోపి కవిత్వం ఎంతో ఉపయోగ పడ్డాయన్నారు. గోపిని కరుణాకర్ మాట్లాడుతూ... దేవరకొండ బాల గంగాధర్ తిలక్, శ్రీ శ్రీ, అమృతం కురిసిన రాత్రి, షేక్సిపియర్, చిలకలు వాలిన చెట్టు, పుస్తకాలు బాగా ఇష్టమన్నారు.

"సైన్స్ కూ చరిత్ర ఉంది" పుస్తకావిష్కరణ :

కె.ఎల్. కాంతారావు రాసిన "సైన్స్ కూ చరిత్ర ఉంది" పుస్తకం బుక్ ఫెయిర్ వేదికగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా రిలీజ్ అయింది. జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన ఈ పుస్తకాన్ని కె.సత్య ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంతారావు 4 సంవత్సరాల పాటు రాసిన వ్యాసాలను పుస్తకంగా తీసుకొచ్చారన్నారు. చరిత్ర లేనిది ఏది ఉండదుని, ఆఖరికి పనికిరాని దానికి కూడా ఒక చరిత్ర ఉంటుందన్నారు. సైన్స్ చరిత్ర మీద ఇంగ్లీష్‌లో చాలా పుస్తకాలు వచ్చాయి కానీ, కె.ఎల్. కాంతారావు చాలా సులువుగా పిల్లలకు కూడా అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకాన్ని రాసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.రజిని, ఎమ్.మమత, ఎమ్.శ్రీనివాస రావు, ఎస్పీ లింగుస్వామి, శరణ్య, కస్తూరి, శుభ జన విజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రతన్ టాటా 86వ జయంతి ఉత్సవాలు



రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డ్స్, ఉద్యోగ పతి అవార్డులు ప్రదానం....

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రతన్ టాటా తన జీవితంలో వ్యాపార విజయాన్ని సాధించడమే కాకుండా, పారిశ్రామిక విజయానికే పరిమితం కాకుండా సమాజ, దేశ సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని ఉస్మానియా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్మెన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో రతన్ టాటా 86వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి జాతీయ పురస్కారాలు, కేంద్ర ప్రభుత్వం టాటా సేవలను గుర్తించి.. సన్మానించి ప్రధానం చేశారని అన్నారు. ఆరోగ్యం విద్య, గ్రామీణాభివృద్ధి , సాంఘిక సంక్షేమం కొరకు తొమ్మిది వేల కోట్లకు పైగా విరాళాలు అందించారని వివరించారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ రతన్ టాటా తన జీవితంలో వ్యాపార విజయాన్ని సాధించడమే కాకుండా సామాజిక రంగంలో తన సహకారంతో ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సృష్టించుకున్నారన్నారు .తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కార్యదర్శి శ్రీమతి ఇట్టా ఉదయశ్రీ, ప్రోగ్రాం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవితేజ, కుమారి మేఘన ,సబవత్ మీనాక్షి, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు మరియు బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్లు ,బిజినెస్ మేనేజర్ మేనేజ్మెంట్లో సేవలందిస్తున్న ప్రొఫెసర్ వై జహంగీర్ ,ప్రొఫెసర్ హెచ్ ఓ డి బిజినెస్ మేనేజ్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీ, ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఛైర్మన్ శ్రీ . సి .భాస్కర్ రెడ్డి ,సరోజిని నాయుడు వనిత మహా విద్యాలయ బిజినెస్ మేనేజిమెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీణపాణి, సిఐఎస్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మార్కిలి జయరాజ్, రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి మహిళా పీజీ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ రేణుక సాగరులకు రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు 2024 ను ప్రఖ్యాత ఇండస్ట్రీస్ సెక్యూరిటీ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఛైర్మెన్ శ్రీ బండారి దయానంద్ యాదవ్‌కు ఉద్యోగ పతి అవార్డుతో శాలువా, జ్ఞాపిక ,పూలమాలతో ముఖ్య అతిథి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎంబీఏ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ మరియు జ్ఞాపికలను ముఖ్య అతిథి ఘనంగా సన్మానించి అందజేశారు. అంతర్జాతీయ ఇంద్రజాలికుడు డాక్టర్ బి ఎల్ ఎస్ రాజు మ్యాజిక్ షో ఆహుతులను అలరించాయి.

గోషామహల్ నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరాలి..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

టీడీపీ పోలీటి బ్యూరో మేంబర్ బక్కని నరసింహులు గోషామహల్ నియోజకవర్గంలో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బేగంబజార్‌కి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు పై చర్చించారు. గోషామహల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున టీడీపీ సభ్యత్వం చేస్తామని రామ్ నారాయణ యాదవ్, ఊర్మిళాదేవి, కేడి దినేష్, టి.అనిల్, గన్శ్యామ్ భాటి, అమర్నాథ్ సింగ్, ఏ శివరాజ్‌లు ఆయనకు తెలియజేశారు.

LOST ORIGINAL DOCUMENT

My client G.Lakshmi Narayana, S/o. Late G.Yellaiah, R/o. 8-4-544/74/1/B, Sanjay Nagar, Erragadda, Hyderabad - 18, lost his original document bearing No. 4960/2005 in respect of House Property bearing No. 8-4-544/74/1/B, admeasuring 156.20 Sq. yds. or 130.60 Sq. mtrs. situated at Sanjay Nagar, Erragadda, Hyderabad - 18.
If any person/s are find out my client's document please return to him or contact to me through my Phone No.9959501779.

Sd/- **T.M.VANI,** B.A. LL.B,
Advocate & Notary,
7-2-1087/76/2,
Sanath Nagar, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT, AT: SANGAREDDY
O.S No.276 OF 2024

Between:
Smt. Thalla @ Tadlolu Balamani and others
……Plaintiffs
AND
Parale Sanjay and another
....Defendants

SUMMONS

To
All Concerned,
Sir,
Please take Notice that, the Plaintiff has filed above for declaration of the Plaintiffs as legal heirs/successor in interest of deceased i.e Late Thalla @ Tadlolu Babu Rao in respect of Suit Schedule properties of above suit. The Hon'ble Court has ordered to publish the summons on above named defendant i.e Defendant no.2 to be published in Nava Telangana Telugu Daily News Paper for his appearance on 10-01-2025 at 10:30 AM before the said Hon'ble Court. Hence, if any one has objection make it convenient to appear before the Prl. Junior Civil Judge, Sanga reddy dist at Sangareddy on the said date and time otherwise, the case will be decided on merits and on the material available, in your absence.

//By Orders of the Court//
B.SRINIVAS
ADVOCATE,
SANGAREDDY
Cell : 9618458785

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHALMALKAJGIRI DISTRICT, AT:MEDCHAL
I.A.NO.78 OF 2020
AND
I.A.NO. 79 OF 2020
IN
O.S.No. 276 OF 2020

BETWEEN:
Mamidlall eshwar and others
...Petitioners/Plaintiffs
AND
Peddagolla Krishna and others
...Respondents/Defendants

To:
1.Peddagolla Krishna, S/o.Late Peddagolla Mallaiah, Aged about 52 yrs, Occ: Agriculture,
2.Peddagolla Anjaneyulu, S/o. Late Peddagolla Mallaiah, Aged about 48 yrs, Occ: Agriculture,
3.Peddagolla Santhosh Kumar, S/o.Late Peddagolla Mallaiah, Aged about 45yrs,Occ:Agriculture No.1 to 3 are R/o. Ravalkole Village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
4.Maganti Madhusudan Rao, S/o. Late Venkateshwar Rao, Aged about 60yrs, Occ: Agriculture,
5.Maganti Seshirekha, W/o. M.Madhudan Rao, Aged about 58yrs, Occ: Housewife, No.4 & 5 are R/o.H.No.1-5-382 and 1-5-70/A, Surya Nagar Colony, Old Alwal, Secunderabad.
...DefendantsNo.1to5

NOTICE

Please take notice that the above-said i.e. I.A No.78 of 2020 and I.A.NO.79 of 2020 IN O.S. No. 276 of 2020 is filed against all of you i.e., Defendant No.1 to 5 on the file of Hon'ble II Addl.Junior Civil Judge Court, Medchal-Malkajgiri District, at Medchal, the above-said Suit is posted to 31-12-2024 for your appearance, make it convenient to appear on the said date at 10:30 am either in person or through your counsel failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.BURMACHAKRAPANI
ADVOCATES
OFFICE: Burma & Co, 2ndFloor, Near St. Martins Engineering college, Kompally, Medchal-Malkajgiri District- 500100

IN THE HON'BLE PRINCIPAL RENT CONTROLLER, AT: SECUNDERABAD.
IN
I.A.No.72 of 2024,
IN
I.A.No.56 of 2024.
IN
R.C.No.28 of 2012

Between:
St.Thomas (SPG)Tamil Church Society, Station Road, Secunderabadrep.by its Legal Secretary Einstein Samuel, r/o 7-1-1 to 7-1-6, St. Thomas (SPG) Compound, Station Road, Secunderabad.
...Petitioner/Landlord
National Plastics Rep By L.Shankar (Died As PerLR) Lalaji Ravindranath S/o Late L Shankar Rao, aged 51 years. Caring Out Business @ 7-3-13/2, Opp to Alpha Hotel Station Road Secunderabad
...Respondents/Tenant.

Please take notice that the above R.C is filed by the petitioners herein before the above court for the Eviction of the Petition Schedule Propriety and the Hon'ble Court was pleased to order paper publication in I.A. No. 72 of 2024 In I.A. No. 56 of 2024 for Legal Hairs. You are hear by informed that the matter is coming up for hearing before the above said Hon'ble court on 06-01-2025 at 10:30 AM you may approach the Hon'ble court in person or through your advocate, failing which the matter would be adjudicated as per law.

//By order of the court//
S.N.Veerender Singh
Advocate
Advocates for petitioner
RadhanandNivas 10-3-54/32/B, East Marredpally, SECUNDERABAD

IN THE HON'BLE PRINCIPAL RENT CONTROLLER, AT: SECUNDERABAD.
IN
I.A.No. 71 of 2024
IN
In I.A.No. 55 of 2024
IN
R.C No. 26 of 2012

Between:
St.Thomas (SPG)Tamil Church Society, Station Road, Secunderabadrep.by its Legal Secretary Einstein Samuel, /o 7-1-1 to 7-1-6, St. Thomas (SPG) Compound, Station Road, Secunderabad.
...Petitioner/Landlord.
Bombay Lodge Rep by its Partners Ramesh Kolaria (Died As per LR) Now its Partners Dhanraj and Ghulam Jelani. Caring Out Business @ 7-3-13/F, Opp to Alpha Hotel Station Road Secunderabad
...Respondents/Tenant.

Please take notice that the above R.C is filed by the petitioners herein before the above court for the Eviction of the Petition Schedule Propriety and the Hon'ble Court was pleased to order paper publication in I.A. No. 71 of 2024 In I.A. No.55 of 2024 for Legal Hairs. You are hear by informed that the matter is coming up for hearing before the above said Hon'ble court on 06-01-2025 at 10-30 AM you may approach the Hon'ble court in person or through your advocate, failing which the matter would be adjudicated as per law.

//By order of the court//
S.N.Veerender Singh
Advocate
Advocates for petitioner
RadhanandNivas 10-3-54/32/B, East Marredpally, SECUNDERABAD

PUBLIC NOTICE

The PUBLIC in General is hereby informed that, my clients (1) **M/s. Pigeon Ideal Infratek Pvt Ltd.**, Represented by its Managing Director **Sri Mohammed Ilyas Khan**, S/o. Late Mohammed Abdul Hameed Khan, Aged about 45 years, Occ: Business, R/o. Plot No.1746/1/P, Shastripuram, Ansari Road, Hyderabad - 500 052 and (2) **M/s. Finland Farms and Resorts, Builders & Developers**, Registered in the Office of The Sub Registrar, Red Hills, Regd. No.2083/12, having registered Office at Flat No.101, Ground Floor, Mawa Residency, Opp. NPA, Aram Ghat Road, Hyderabad, T.G., Represented by its Managing Partner Sri. Mohammed Ahmed Ali, S/o. Late Ali Mohammed Yousuf, Aged about 57 years, R/O.H.No.12-6/2, Finland Village, Jalpally, Ranga Reddy District, have entered into an Agreement of Sale with (1) **Mr. Mohammed Abdul Azeem**, S/o.Late Mr.Mohammed Abdul Hameed, Aged about 57 years, Occ: Business, R/o.Flat No.204, Second Floor, Maphar Avenue Apartments, Asif Nagar, Hyderabad and (2) **Mr.Y.V.Sudhakar,** S/o.Late Y.J.Rayudu, Aged about 58 years, Occ: Advocate, R/o. 87, Beside Dr. Rama Naidu Studio, Nanakramguda, R.R.District to purchase the Residential Houses bearing Municipal Nos.10-5-1 and 10-5.1A, in Sy. No.162 (Old), New Sy.No.11, T.S.No.17/1 and 17/2, comprising of land total admeasuring 2000 Sq. yards or equivalent to 1672.20 Sq.mtrs, situated at Masab Tank, Hyderabad, Telangana with the boundaries NORTH - Neighbour's Property H.No.10-5-4, SOUTH 40' feet wide Road, EAST - 60' feet wide Road, WEST - 30' feet wide Road and my clients have also paid substantial amount towards advance-cum-part of sale consideration.
If any person or persons having any sort of objections, claims, right, title or interest of whatsoever in nature in respect of the above mentioned property, than they shall contact the undersigned along with all relevant/authenticated documents relating to their claims, within (7) days from the date of publication of this notice, thereafter my clients shall proceed and complete the sale transaction and any claims or objections received thereafter shall be deemed to have been waived.

M.KRISHNAIAH, Advocate
Flat No.401, Prasoona R'Square Apartments, Road No.7, Sri Sai Nagar Colony, Nagole, Hyd-068 **Ph.No.98482 72113, 8465855566**

CAUTION NOTICE

Know all men through this notice that my clients, **Sri Edla Surender Rao and Sri Kiran Samindla** are the joint owners and possessors of Ac 04-31 gts in Sy No.23 part situated at Pocharam Village, Ghatkesar Mandal, Medchal-Malkajigiri District. This land was jointly purchased by Sri Dasoju Chandra sekhar, Sri Dasoju Swadesh, Sri Dr. Ram Murthy, Sr. Dr Purushotham Rao, Dr Ram Murthy, Smt. Parvathamma, Sri K Ambaji, Sri Edla Surender Rao, and late Sri Ranga Rao (father of Sri Kiran Samindla) through a registered sale deed dated 25-06-1990 from Sri. Bal Reddy and Damoder Reddy, R/o: Pocharam Village. All the vendees did not partition the land by metes and bounds till date, as such of them have equal rights over the land. Sri. Mundra Venkateshwarlu, R/o: Guntur claiming he to have purchased Ac 0-11 gts of land through one of the original vendees Dr.Ram Murthy is trying to occupy a specific portion of the joint property and alienate to gullible purchasers by representing that he acquired the specific portion of land within the boundaries mentioned in his sale deed. The public in general is hereby cautioned not to enter into any sale transaction with Mundra Venkate shwarlu or his GPA Sri.Mundra Nageshwar Rao for the reason that Sri. Mundra Venkateshwarlu cannot specifically hold and is not competent to deliver a particular portion of the joint property without there being any partition by metes and bounds among the joint owners. If any person/s purchases the land, they cannot claim possession of the land without filing a suit for general partition among all the joint owners or keep waiting till the land is partitioned between the original vendees either amicably or by a decree of partition.

(By the instructions of Clients)
PNV Mahalakshmi Venanka Srija
Advocates
H.No: 24-144-6/1A, Vimala Devi Nagar, Anand Bagh, Malkajgiri, Hyderabad-50047
Cell No. 9000733433 & 8688939520

IN THE COURT OF HON'BLE PRL DISTRICT JUDGE COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT:: KUSHAIGUDA
O.S.No.84 of 2019

Between:
Smt. Garlapati Shyamala W/o Guruprasad and Others
...Plaintiffs
AND
Sri.Chinnamraju Venkateswar Rao & Others,
...Defendants

summons

To,
1.Sri. Chinnamraju Venkateswar Rao S/o Late Manik Rao Aged about 66 yrs Occ: Retired Employee,
2.Sri.Chinnamraju Srinivas Rao S/o Late Manik Rao Aged about 57 years Occ: Retired Employee,
3.Sri.Chinnamraju Satish S/o Late Muralidhar Rao Aged about 45yrs Occ: Business,
4.Mrs.Shanaz Jabeen W/o MD. Tajuddin, Aged about 46yrs Occ: pvt Service,R/o H.No.1-1-9/5 near old municipal Office, Kapra, Hyderabad-62.
5.Smt Anukashyap Durr W/o William Fedrick Durr Aged about 55Yrs, Occ: Service, R/O H.No. Vijayapuri Colony, South Lalaguda, Taranaka, Secundrabad.
...Defendants No.1,4,6,16 and 17.

Whereas the above named Plaintiffs filed a suit against defendants for injunction in said suit you are defendant No.1, 4,6,16 and 17 in O.S.NO 84 of 2019 you are defendants No.1,4,6,16and 17 You are hereby required to appear in this court on the Day of 20/01/2025 at 10-30 A.M. (Fore noon) in person or by a pleader duly instructed able to answer all material questions relating to the proceedings.

// BY COURT ORDER//
Talla Ajay Kumar Goud
Advocate
R/o H.No. 1-10-1/B, Kushaiguda, Hyderabad
Cell. No.9440143817

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి..



నవతెలంగాణ-ధూల్ పేట్

గోషామహల్ మంగళ్‌హాట్ డివిజన్ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి, మంగళ్‌హాట్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ లోధ్ కాంగ్రెస్ నాయకులు నరేష్ సింగ్, శశిరాజ్ సింగ్, సంతోష్ సింగ్, రాకేష్ సింగ్, రాబర్ట్, ధర్మేష్ సింగ్, గులాబ్, శంకరమ్మ, అనితా బాయి, పి శాంత తదితరులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ధూల్ పేట్

సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్థన నత్యం, కరోల్ గానంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. పిన్సిపాల్ రెవరేండ్ బ్రదర్ షోరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రెవరేండ్. బ్రదర్. ఆంథోనీ, రెవరేండ్ బ్రదర్ టోనీలు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. షోరెడ్డి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. అపరిచితులను కూడా ద్వేషించకూడదని, ఇతరులపై సహితం ప్రేమ చూపాలన్నారు. ఇది శాంతి, సంతోషాలను పంచుకోవడం, ఇతరులకు సహాయం చేయడంలో పాలుపంచుకోవాలని ప్రోత్సహించాడు. ఈ సందర్భంగా విద్యార్థులు నేటివిటీ స్కిట్, కరోల్ గానం, చిన్న పిల్లల నత్యాలు వేడుకకు హైలైట్‌గా నిలిచాయి. క్రిస్మస్ స్ఫూర్తిని కలిగిస్తూ విద్యార్థులను అలరించింది.

పట్టాలెక్కిన ప్రాజెక్టులు

- గోదావరి రెండోదశకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
- మూసీలోకి మురుగురాకుండా ఎస్టీపీలు
- ఎండీ ప్రత్యేక చొరవతో వినియోగదారుల సేవలో పరుగులు
- జలమండలి ఇయర్ రౌండప్-2024







నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఎండీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌రెడ్డి ప్రత్యేక చొరవతో జలమండలి గతంలో చేపట్టిన ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. గోదావరి రెండోదశకు సర్కార్ గ్రీన్ సిగ్నలిచ్చింది. ప్రతిరోజు తెల్లవారుజామునుంచే ఎండీ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేయడంతో పనులు చెకచెకా జరిగిపోతున్నాయి. జలమండలికి వచ్చే ఫిర్యాదులు సైతం తగ్గడంతోపాటు వినియోగదారుల సేవలో ఎంతో మెరుగైంది. మెట్రోపాలిటన్ సిటీ అయిన హైదరాబాద్‌కు జలమండలి తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ సేవలు అందిస్తోంది. 1.3 కోట్లకుపైగా ఉన్న జనాభాకు ఇలాంటి సేవలు అందించడం సవాలుతో కూడుకున్న పని. అంతటి మహత్తరమైన పనినిబసమర్థంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డు దాకా సేవలు వ్యాపించాయి. ఔటర్ చుట్టూ ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, గ్రామపంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలకు సైతం తాగునీరు సరఫరా చేస్తోంది. ఇంతటి సేవా పరిధి కలిగిన జలమండలి ఈ ఏడాది సాధించిన లక్ష్యాలను ఓసారి నెమరువేసుకుందాం.

బోర్డుకు కొత్త సారథులు

జలమండలికి ఈ ఏడాది కొత్త మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వచ్చారు. వీరిలో ఎండీ అశోక్ రెడ్డికి గతంలో ఇక్కడ ఈడీగా పనిచేసిన అనుభవముంది. కొత్త ఈడీగా వచ్చిన మయాంక్ మిట్టల్ నారాయణపేట్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

గోదావరి ప్రాజెక్టు రెండో దశ పనులు..

రాష్ట్ర ప్రభుత్వం గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు పచ్చజెండా ఊపింది. ఈ పథకం ద్వారా నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలను తరలించడంతో పాటు, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర జలాశయాల్ని పునరుజ్జీవం చేయనుంది. ప్రస్తుతం 560 ఎంజీడీల నీరు సరఫరా చేస్తుండగా 2030వ సంవత్సరం వరకు హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 867 ఎంజీడీలకు పెరుగుతుంది. 2050 నాటికి ఈ సంఖ్య 1114 ఎంజీడీలుగా ఉండనుంది.

గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు 5 టీఎంసీలను ఉపయోగించనున్నారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, నీటి శుద్ధి కేంద్రాలు, భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ - 1 ద్వారా 163 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు.

ఎస్టీపీల నిర్మాణం - వంద శాతం మురుగు శుద్ధి లక్ష్యం

హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమయ్యే మురుగు నీటిని 100 శాతం శుద్ధి చేసే దిశగా జలమండలి అడుగులు వేస్తోంది. ఇందుకోసం పలు చోట్లు మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) నిర్మిస్తోంది. హైదరాబాద్ అర్బన్ అగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఎంఎల్డీలుగా ఉంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నారు. ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 1106 సామర్థ్యంతో ఎస్టీపీల ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగును వీటి ద్వారా శుద్ధి చేస్తారు. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమై మురుగు నీటిని శుద్ధి చేస్తున్నాయి. 443 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన మరో 9 ఎస్టీపీలు నిర్మాణం చివరి దశలో ఉన్నాయి. వీటిని త్వరలోనే ప్రారంభిస్తారు. ఇవే కాకుండా అమత్ - 2.0 మూడో దశ కింద మరో 39 ఎస్టీపీల నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగింది. అలాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లల్లో మురుగు చేరకుండా మరో నాలుగు నిర్మాణం చెయ్యనున్నారు.

90 రోజుల ప్రత్యేక కార్యాచరణ

హైదరాబాద్‌ను సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడంతోపాటు ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా జలమండలి 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఈ 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో జలమండలి ప్రధానంగా రెండు అంశాలపై దష్టి సారించింది. హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలికంగా ఉన్న సీవరేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భవిష్యత్తులో నీటి కరవు రాకుండా ఇంకుడు గుంతల నిర్మించుకునేలా చర్యలు చేపట్టింది. ఈ మహత్తర కార్యక్రమాన్ని గాంధీ జయంతి రోజున సీఎం ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హెూళ్లలో పేరుకుపోయిన సిల్ట్ తొలగించారు. తద్వారా రోజూ వచ్చే ఫిర్యాదులను 30 శాతానికి తగ్గించారు. ఈ 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో డిసెంబర్ 28నాటికి మొత్తం 16,395 ప్రాంతాల్లో 2106 కీ.మీ. పైపులైన్లు, 1 లక్ష 68 వేల మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ చేశారు. ఇదే కాకుండా మురుగు నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోవాలని జలమండలి విస్తత అవగాహన కల్పిస్తోంది. కమ్యూనిటీలు, కాలనీలు వాటి నిర్మాణం చేపట్టాలని సూచించింది. దీని వల్ల మ్యాన్ హెూళ్లలో వ్యర్థాలు వెళ్లకుండా ఉంటాయి.

వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీమ్

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న నల్లా బిల్లుల వసూలుకు వన్ టైమ్ సెటిల్ మెంట్ పథకం-2024 ప్రవేశపెట్టింది. రెండు నెలలు ఈ పథకం అందుబాటులో ఉండగా 1.17 లక్షల మంది వినియోగదారులు రూ.102 కోట్ల విలువైన బిల్లులు చెల్లించి, రూ.35 కోట్ల రాయితీ పొందారు.

వందేళ్ల గండిపేట్ కాండూట్ కు మరమ్మతులు

హైదరాబాద్ నగరంలో చరిత్రాత్మక గండిపేట్ కాండూట్‌ను పదేళ్లుగా వేధిస్తున్న లీకేజీ సమస్యకు జలమండలి అడ్డుకట్ట వేసింది. ఈ కాండూట్‌కి గత 10 సంవత్సరాల నుంచి గండిపేట్, కోకాపేట్, మణికొండ, సీబీఐటీ కాళాశాల, పుప్పాల గూడ, జానకీ నగర్, కౌసర్ కాలనీ, ఎంఈఎస్ క్యాంపస్ తదితర ప్రాంతాల్లో తీవ్ర లీకేజీలు ఏర్పడ్డాయి. అయితే, ఈ లీకేజీలను అరికట్టడానికి మరమ్మతులు చేపడితే నీటి సరఫరాలో నెల రోజుల పాటు అంతరాయం ఏర్పడుతుంది. నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కాకుండా చెన్నైకి సంబంధించిన కంపెనీ జర్మన్ టెక్నాలజీతో లీకేజీలు అరికడతామని ముందుకొచ్చి అధికారులు కెమికల్ ట్రీట్ మెంట్ పద్ధతిని ఉపయోగించి మరమ్మతులు పనులు చేపట్టింది.

వేసవిలో నీటి సరఫరా...

ఈ వేసవిలో నగరంలో భూగర్భ జలాల స్థాయి భారీగా పడిపోవడంతో తాగునీటి సరఫరాకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. దీంతో ప్రజలకు నీరు సరఫరా చేసే జలమండలిపై ఒక్కసారిగా ఒత్తిడి పెరిగింది. వేసవి ప్రారంభంలో చిన్నపాటి ఒడుదొడుకులు ఎదుర్కొన్నా, తర్వాతి కాలంలో పుంజుకుని ప్రజలకు తాగునీటి సేవలందించింది. ఈ సమయంలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రావొద్దని, ప్రధాన వనరులైన నాగార్జున సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టుల్లో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించింది. ఇప్పటికే ఉన్న ట్యాంకర్లు, డ్రైవర్లు, ఫిల్లింగ్ స్టేషన్లు, పాయింట్లు పెంచి.. రోజూ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసింది. జలమండలి పరిధిలో దాదాపు 733 కి పైగా ట్యాంకర్లు, 78 ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా ఈ ఏడాది జనవరి 1 నుంచి మొత్తం ఇవాళ్టి వరకు 16,43,660 ట్యాంకర్ ట్రిప్పులను డెలివరీ చేశారు.

పరిష్కార మార్గంగా

ఈ స్థితికి భూగర్భ జలాలు కారణమని వెల్లడైన నేపథ్యంలో వాటి స్థాయిని పెంచేందుకు ఇంకుడు గుంతల నిర్మాణమే సరైన పరిష్కారమార్గంగా సర్వే చేశారు. ప్రజలు వాటిని నిర్మించుకునేందుకు విస్తతమైన అవగాహన కల్పించింది. ముఖ్యంగా తమ వినియోగదారుల ప్రాంగణాల్లో ఇవి నిర్మించుకునేందుకు తగిన సాంకేతిక సాయం అందించింది. ఇంకుడు గుంతలు లేని వినియోగదారులకు నోటీసులు జారీ చేసింది.

ట్యాంకర్లకు డిమాండ్

40 వేల క్యాన్ నంబర్ల వినియోగదారులు ఈ వేసవిలో తరచూ ట్యాంకర్లు బుక్ చేసినట్లు గుర్తించారు. బోర్లు ఎండిపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. వీరికి ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించారు. ఈ వినియోగదారులు వాటిని నిర్మించుకోవాలని సూచించారు. నిర్మించుకోని వారికి నోటీసులు జారీ చేశారు. 300 చదరపు మీటర్లు ఆపై విస్తీర్ణం ఉండి ఇంకుడు గుంతలు లేని వినియోగదారులు ఇక నుంచి ట్యాంకర్ బుక్ చేసుకుంటే రెట్టింపు ఛార్జీలు వసూలు చేయనున్నారు.

కంటోన్మెంట్ బోర్డుకు అదనపు నీటి సరఫరా

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీరు కాకుండా అదనంగా 1 ఎంజీడీని పెంచింది. అక్కడున్న 40 వేల నల్లా కనెక్షన్లకు 5.9 ఎంజీడీల నీరు సరఫరా చేస్తుండగా అవి సరిపోవడం లేదని ఎమ్మెల్యే శ్రీగణేష్ సీఎం దష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎండీ అశోక్ రెడ్డి ఎమ్మెల్యేతో సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

తమిళనాడు అధికారుల పర్యటన



తమిళనాడులోని చెన్నై వాటర్ బోర్డు అధికారులు జలమండలిని సందర్శించారు. చెన్నై వాటర్ బోర్డు ఎండీ డాక్టర్ టీజీ వినయ్ సారథ్యంలో ప్రతినిధులతో కూడిన బందం జలమండలికి వచ్చింది. హైదరాబాద్ నగర ప్రజలకు జలమండలి అందిస్తున్న సేవలు, మంచినీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణలో అవలంబిస్తున్న పద్ధతులు, సాంకేతిక వినియోగం, చేపట్టిన సంస్కరణలు, రెవెన్యూ అంశాల గురించి అధ్యయనం చేశారు.

ట్రైనీ ఐఏఎస్‌ల పర్యటన

తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన ట్రైనీ ఐఏఎస్ బందం జలమండలిని సందర్శించింది. ఒకరోజు ఓరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా వారు బోర్డు పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు.. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి తెలుసుకున్నారు.

కారుణ్య నియామకాలు

జలమండలిలో ఈ ఏడాది మొత్తం 25 మందికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలిచ్చారు. సర్వీసు పిరియడ్‌లో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించారు. జనవరిలో-3, జూన్-3, జులై-3, సెప్టెంబర్-7, నవంబర్-5, డిసెంబర్ లో 4 చొప్పున మొత్తం 25 మందికి ఉద్యోగాలిచ్చారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..



నవతెలంగాణ-ధూల్ పేట్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జంగయ్య అన్నారు. బేగం బజార్ లేబర్ అడ్డా వద్ద గోషామహల్ జోన్ కమిటీ భవన నిర్మాణ కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికుల సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటయ్య, కిషన్, బాల్ రాజు, నారాయణ, దశరథ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో శనివారం నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ తుడుం పద్మారావు, నవ తెలంగాణ మేనేజర్ జే.ఉపేందర్, నవతెలంగాణ రిపోర్టర్ వి.రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'పీజేఆర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి'

- ఇండియన్ నేషనల్ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కార్మికుడి నుంచి కార్మిక నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, మంత్రిగా, సీఎల్పీ నాయకుడిగా ఎదిగిన పి.జనార్దన్ రెడ్డి (పీజేఆర్)ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇండియన్ నేషనల్ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు సూచించారు. పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా శనివారం హిమాయత్ నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు పీజేఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ రాష్ట్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు నేటి తరం నాయకులకు అనుసరణీయమన్నారు. పీజేఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక వ్యక్తిగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, సీఎల్పీ నాయకుడిగా, ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఎన్నో పదవులు ప్రాతినిధ్యం వహించి ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉండేవారన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని,పీజేఆర్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి పి.జనార్దన్ రెడ్డి



- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రఫుల్ రాంరెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మిక పక్షపాతిగా పి జనార్దన్ రెడ్డి చెరగని ముద్ర వేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. కార్మిక నాయకులు పి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గాంధీ నగర్ లోని రాహుల్ గాంధీ చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రఫుల్ రెడ్డి మాట్లాడుతూ. పి జనార్దన్ రెడ్డి అంటేనే ముఖ్యంగా గుర్తుకు వచ్చేది కార్మికులన్నారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేసే వారిని గుర్తుచేసుకున్నారు. వీఎస్‌టీ యూనియన్ అధ్యక్షులుగా అహర్నిశలు కార్మికుల తరఫున తప్పించేవారని ఆయన ఆశయ సాధనకు నిరంతరం కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జనరల్ సెక్రెటరీ ప్రఫుల్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ అభిషేక్ కెనెడి, భాస్కర్ రెడ్డి,హరి కష్ణ,సాయిరాం, గండయ,వెంకటేశ్వర రావు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి
- విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహా సభలు
- జనవరి 11న చలో తిరుపతి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కష్ణయ్య కోరారు. ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభ డైరీని, గోడ పత్రికను శనివారం విద్యానగర్ బీసీ భవన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శి రామకష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మరియు మురళీకష్ణ, గంగాధర్ తదితర విద్యుత్ ఉద్యోగుల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.19వ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో డైరీ ఆవిష్కరణ చేసినట్టు తెలిపారు. ఎస్ఎస్‌బీ కళ్యాణ మండపం నందు జనవరి 11వ జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ బీసీ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అతిథిగా ఆర్.కష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితా పాల్గొం టారనివిద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రయ్య తెలిపా రు.ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిం చాలని, వచ్చే పార్లమెంటు సమావేశాలలో రాజ్యాం గ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీల ఉద్యమానికి బీసీ ఉద్యోగులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. బీ.సీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగ పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవని, రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్ ద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందన్నారు.ఎన పార్లమెంటరి కమిటీ చైర్మెన్ నాచియప్పన్ కమిటీ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందని చెప్పారు.ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం బీసీ ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పిందన్నారు.

అన్ని వైపుల నుంచి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయని.. ప్రమోషన్లలలో రిజర్వేషన్లు పెట్టడానికి ఎలాంటి అవరోధాలు లేవన్నారు.

రాజకీయ నాయకులు రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు

- ఆస్తులు కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేటి రాజకీయ నాయకులు రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు.బై ది పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో "వేక్ అప్ డెమోక్రసీ మూమెంట్" పేరుతో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఏపీ మాజీ లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి, ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్.వి.సుబ్రహ్మణ్యం, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరహత్ అలీలతో కలిసి గుమ్మడి నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు వ్యాపారంగా మారాయని, గతంలో సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చే వారని, ఇప్పుడు ఆస్తులను కూడబెట్టుకోడానికి, కాపాడుకోవడానికో రాజకీయాల్లోకి వస్తున్నారని విమర్శించారు. అనంతరం బై ది పీపుల్ ఫౌండేషన్ ఫౌండర్ గణేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి అవసరమైన సంస్కరణలను పార్లమెంట్ దష్టికి తీసుకెళ్లాలని ఈ పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు.ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్తున్నారన్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఒక్క పెన్షన్ మాత్రమే ఉండాలని, ఎంపీ, ఎమ్మెల్యేలకు రెండు పెన్షన్లు ఉండకూడదని, ఒక నాయకుడు మరొక పార్టీలో చేరే ముందు తన పదవికి రాజీనామా చేయాలన్నారు.ఒక అభ్యర్థి ఒక్క నియోజకవర్గం నుంచి మాత్రమే ఎలక్షన్లలో పోటీ చేయాలన్నారు.ఒక పదవిలో ఉన్న రాజకీయ నాయకుడు మరొక స్థానానికి పోటీ చేయకూడదనే డిమాండ్లు అమలయితే దేశ భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమాన పర్చడం హేయం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

అంబేద్కర్‌ను అవమాన పర్చడం హేయమైన చర్య అని కాంగ్రెస్ గోషామహల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ముండ్రాయి శ్రీనివాసులు ఒక ప్రకటనలో అన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడటం, నగరంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్‌లు అంబేద్కర్ విగ్రహం ముందు కార్యక్రమం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు వారు చేసిన కార్యక్రమంలో ఎక్కడా అంబేద్కర్ ఫోటో, నీలం రంగు జెండా లేకపోవడం దారుణమన్నారు. ఇది దేశ ప్రజలకు అవమానమన్నారు. దీనికి నిరసనగా గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశామని గుర్తు చేశారు. బీజేపీ ప్రజలను మోసం చేస్తున్నదన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి దేశ ఆర్థిక వ్యవస్థకు తీరని లోటు




- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మతి మన దేశ ఆర్థిక వ్యవస్థకు తీరని లోటు అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మెన్ ఎలికట్టే విజయకుమార్ గౌడ్‌లు అన్నారు. శనివారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ఆర్థిక వ్యవస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో గాడిలో పెట్టేందుకు ఆయన ఎంతగానో కషిచేశారని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థిక వేత్తగా గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆర్బిఐ గవర్నర్ , యూజీసీ చైర్మెన్ గా, ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గా ఉండి అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సహకారం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాంటి వ్యక్తిని స్మరించుకోవడం గర్వకారణం అని అన్నారు. సమన్వయ కమిటీ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు

2024... ఎన్నో ఆనందాలను.. కొన్ని చేదు జ్ఞాపకాలను మనకు మిగిల్చి వెళ్లిపోతోంది. మరి రెండు రోజుల్లో నూతన ఉత్సాహంతో మరో ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్నాము. తమ శక్తిసామర్థ్యాలను నిరూపించున్న మహిళలు మన మధ్య ఎందరో ఉన్నారు. రాబోయే కొత్త ఏడాదికి మహిళా సాధికారతకు వారు చిహ్నంగా నిలిచారు. 2024 ఏడాదికి గాను హార్పర్స్ బజార్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ ఈవార్డు అందుకున్న వారి పరిచయాలు క్లుప్తంగా...

విభిన్న రంగాల్లో తమదైన ముద్ర



1 2024

అవని లేఖరా, షూటింగ్



అవనీ లేఖరా షూటింగ్‌లో భారతదేశంలోనే పారాలింపిక్‌లో డబుల్ గోల్డ్ మెడల్స్ అందుకున్న మొదటి మహిళ. ఇప్పుడు ఆమె ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. పారా షూటింగ్ ప్రపంచ కప్, ప్రపంచ షూటింగ్ పారా స్పోర్ట్ ఛాంపియన్‌షిప్‌ల వంటి అంతర్జాతీయ పోటీలలో బహుళ పతకాలతో ఆమె విజయం పారాలింపిక్స్‌కు మించి విస్తరించింది. వీటితో పాటు 2021లో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు, భారతదేశపు అత్యున్నత క్రీడా పురస్కారం అందుకున్నారు. అలాగే భారతీయ క్రీడలకు ఆమె చేసిన విశేష సేవలను గుర్తించి ప్రభుత్వం 2022లో పద్మశ్రీతో సత్కరించింది.

పాయల్ కపాడియా, దర్శకురాలు



స్క్రీన్ రైటర్ డైరెక్టర్‌గా పాయల్ కపాడియా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఆమె ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్ చిత్రానికి కేన్స్ గ్రాండ్ ప్రిక్స్ గెలుచుకున్నారు. భారతదేశం నుండి దీన్ని గెలుచుకున్న మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. కపాడియా మొదటి పూర్తి నిడివి చిత్రం ఎ నైట్ ఆఫ్ నథింగ్ 2021లో విడుదలయ్యింది. ఇది 74వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ డాక్యుమెంటరీకి గోల్డెన్ ఐ అవార్డును గెలుచుకుంది. ఆమె తన వినూత్న కథనం, లోతైన సినిమా కళాత్మకతతో ప్రపంచ ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు.

జోనితా గాంధీ, సంగీత కళాకారిణి



ఈమె బహుముఖ గాయకురాలు. అనేక భాషలలో తన మనోహరమైన స్వరంతో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. దేశ విదేశాలలో అనేక మంది లెజెండ్స్‌తో కలిసి పని చేశారు. ఆమె ఏ దిల్ హై ముష్కిల్‌లో 'ది బ్రేకప్ సాంగ్', కలంక్‌లో 'ఘర్ మోర్ పర్దేశియా', 'వాట్ జుమ్కా' వంటి ప్రసిద్ధ ప్లేబ్యాక్ హిట్‌లతో సంగీత పరిశ్రమలో తనదైన స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'తో సంగీత ప్రేమికుల మనసు దోచుకున్నారు.

నమ్రతా సోని, మేకప్ ఆర్టిస్ట్



ప్రసిద్ధ మేకప్ ఆర్టిస్ట్, బ్యూటీ ఎంటర్‌ప్రెన్యూర్ అయిన నమ్రతా సోని తన వినూత్న పద్ధతుల ద్వారా గొప్ప మేకప్ ఆర్టిస్టుగా గుర్తింపు తెచ్చుకున్నారు. రూపాంతర కళాత్మకతకు ప్రసిద్ధి చెందారు. నమ్రతా 2020 నుండి శరీరానికి హాని చేయని సహజ సౌందర్య ఉత్పత్తులపై దృష్టి పెట్టారు. దీనికోసం సింప్లీ నామ్‌ను ప్రారంభించారు. అలాగే ఆమె తన సొంత బ్యూటీ అకాడమీ, మేకప్, హెయిర్ అకాడమీని కూడా ఏర్పాటు చేశారు.

కనికా గోయల్, ఫ్యాషన్ డిజైనర్



అవాంట్-గార్డ్ సెన్సిబిలిటీస్‌తో బోల్డ్ స్ట్రీట్‌వేర్ సౌందర్యాన్ని మిళితం చేయడంలో పేరుగాంచిన డిజైనర్ కనికా గోయల్. న్యూయార్క్, లండన్ ఫ్యాషన్ వీక్స్‌లలో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకోరు. ప్రపంచ సాంస్కృతిక ధోరణిలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కనిక తన ప్రత్యేకమైన డిజైన్ విధానాన్ని మెయిన్ స్ట్రీమ్ అప్పీల్‌తో విలీనం చేస్తూ ప్రముఖ గ్లోబల్ బ్రాండ్‌లతో కూడా భాగస్వామిగా ఉన్నారు.

అనన్య పాండే, యాక్టర్



భారతీయ సినీ ప్రపంచంలో వర్ధమాన తార అనన్య పాండే. పెద్ద స్క్రీన్‌తో పాటు ఓటీటీ లోనూ తన అద్భుతమైన నటనతో తనదైన ముద్ర వేసుకున్నారు. గెహ్రైయాన్, ఖో గయే హమ్ కహాన్, సీటీఆర్ ఎల్ వంటి చిత్రాలలో పట్టణ జీవితం, సాంకేతికత వల్ల ఎదురయ్యే ప్రమాదాలను ఎదుర్కొనే యువతిగా ఆమె నిత్యం ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యి ఉన్నారు. ముఖ్యంగా సైబర్ బెదిరింపుల గురించి యువతలో అవగాహన కల్పించేందుకు పాండే సో పాజిటివ్ అనే డిజిటల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రచారాన్ని కూడా ఈమె ప్రారంభించారు.

అనితా డోంగ్రే, ఫ్యాషన్ డిజైనర్



భారతీయ ఫ్యాషన్‌లో దార్శనికురాలు అనితా డోంగ్రే. తన టైమ్‌లెస్ డిజైన్‌లతో గ్రామీణ కళాకారులను శక్తివంతం చేయడంలో నిబద్ధతతో కృషి చేస్తున్నారు. ఒక్క డిజైనింగ్‌లోనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ ఓ శక్తివంతమైన మహిళగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. మహిళా సాధికారతకు కట్టుబడి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. అలాగే మూగజీవాల సంక్షేమం కోసం తన వంతు సాయం చేస్తున్నారు.

అవనీ రాయ్, ఫోటోగ్రాఫర్, ఫిల్మ్ మేకర్



ఒక ప్రత్యేకమైన ఫోటోగ్రాఫర్, డాక్యుమెంటరీ చిత్రనిర్మాత అవనీ రాయ్. భోపాల్ గ్యాస్ ట్రాజెడీ, కాశ్మీర్ కాన్ఫ్లిక్ట్, చెన్నై వాటర్ క్రైసిస్ వంటి ముఖ్యమైన సామాజిక సమస్యలపై తన పదునైన ఫోటో వ్యాసాల ద్వారా తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నారు. ఆమెది చెప్పుకోదగ్గ రచన రఘు రాయ్. యాన్ ఫ్రేమ్డ్ పోర్ట్రెయిట్‌తో చిత్రనిర్మాణంలోకి ప్రవేశించారు. ఆమె తన మేక్‌డాక్స్ (మాసిడోనియా)కు మోరల్ అప్రోచ్ అవార్డును గెలుచుకున్నారు. ఇది గత 50 ఏండ్లలో భారతదేశ చరిత్రతో ముడిపడి ఉన్న తన తండ్రి ఫొటోగ్రాఫిక్ ప్రయాణాన్ని వర్ణించే డాక్యుమెంటరీ.

కృతి సనన్, యాక్టర్



2023లో కృతి సనన్ మిమీలో సరోగసి పాత్రను పోషించినందుకు జాతీయ అవార్డును గెలుచుకున్నారు. అలాగే హర్రర్ కామెడీ భేదియా, హీస్ట్ ఫిల్మ్ క్రూ వంటి విభిన్న పాత్రలతో కళాకారిణిగా కనిపించి తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. సనన్ 2023లో తన ప్రొడక్షన్ హౌస్ బ్లూ బటర్‌ఫ్లై ఫిల్మ్స్, ప్రీమియం స్కిన్‌కేర్ బ్రాండ్ హైఫెన్‌ని ప్రారంభించి తన నైపుణ్యాన్ని మరింత విస్తరించుకున్నారు. ఇటీవలె నెట్‌ఫ్లిక్స్‌లో దో పట్టీతో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు.

దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

(మొదటిపేజీ తరువాయి)

వరకు వేలాది మంది ఉపాధ్యాయులు మహాప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కె.జంగయ్య, చావ రవి, సీనియర్ నాయకులు రాములు, శాంతికుమారి, పి.మాణిక్‌రెడ్డి, ఎస్టీఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త ఉన్నారు. టీఎస్‌యూటీఎఫ్

జిందాబాద్, ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలి, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి, నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి, సీపీఎస్, యూపీఎస్‌ను రద్దు చేయాలి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి అంటూ నినాదాలు చేయడంతోపాటు ప్లకార్డులను ప్రదర్శించారు. గతంలో నిర్వహించిన ఐదు మహాసభలకు సంబంధిం చిన ఐదు జాతాలను టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులకు అందజేశారు. అనంతరం జాతీయ పతాకాన్ని టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ ఆంజనేయులు, ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు పి విద్యాసాగర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని నల్లగొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వి.బంగారయ్య ఆవిష్కరించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో అమరులైన వారికి నాయకులు నివాళులర్పించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అధ్యక్షతన ప్రారంభ సభను నిర్వహించారు.

విద్య ఎక్కడుంటే అభివృద్ధి అక్కడే : గుత్తా

విద్య ఎక్కడుంటుందో అభివృద్ధి అక్కడే ఉంటుందని ముఖ్యఅతిథిగా హాజరైన గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలున్నాయనీ, వాటిలో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వివరించారు. ఏటా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సర్కారు స్కూళ్లలో 18.50 లక్షల మంది పిల్లలే చదువుతున్నారని వివరించారు. ఎందుకు తగ్గుతున్నారో ఉపాధ్యాయులు ఆలోచించాలని చెప్పారు. ప్రభుత్వ లోపమా?, నిర్వహణ లోపమా?, పర్యవేక్షణ అధికారులు లేకపోవడమా?, ఉన్నవారు సరిగ్గా బాధ్యతలను నిర్వహించలేక పోవడమా? అనే అంశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం తమ సహకారం అందిస్తా మన్నారు. ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వంతోపాటు ఉపాధ్యాయుల బాధ్యత కూడా ఉందని అన్నారు. అంచెలంచెలుగా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాయంత్రం నాలుగు దాటితే పంతుళ్లు బడుల్లో ఉండటం లేదని చెప్పారు. నల్లగొండ జిల్లాలో 66.6 శాతం అక్షరాస్యత ఉందన్నారు. చందంపేట, నేరెడుకొమ్ము, డిండి వంటి ప్రాంతాల్లో 44



శాతమే ఉందని వివరించారు. టీఎస్‌యూటీఎఫ్‌లోని టీచర్లపై తనకు నమ్మకముందనీ, విద్యావ్యవస్థ బాగుకోసం అంకితభావంతో పనిచేస్తారని చెప్పారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మండలిలో అంకెలతో సహా చెప్తారని అన్నారు. అలాంటి వారు చట్టసభల్లో ఉండడం అవసరమన్నారు. తనకు రాజకీయా లతో సంబంధం లేదని, ఏ పార్టీకి చెందిన వాడిని కాదు కాబట్టే మాట్లాడుతున్నానని అన్నారు. విద్యావ్యవస్థను ముందుకు తీసుకు పోవడంలో, దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషిస్తారని చెప్పారు. రాష్ట్ర నిర్మాణంలో కూడా గణనీయం గా టీచర్ల పాత్ర ఉండాలని అన్నారు.

సమాజాభివృద్ధికి దోహదపడాలి : కోటిరెడ్డి

మిగతా సంఘాల కంటే టీఎస్‌యూటీఎఫ్‌లోని సభ్యులు క్రమశిక్షణతో ఉంటారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. విద్యతోపాటు సమాజంలోని వివిధ అంశాలపై స్పందిస్తారని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి బాధ్యతతో కూడుకున్నదని వివరించారు. ఉపాధ్యాయులు వేసే పునాదులే విద్యార్థుల జీవితాలకు, సమాజ అభ్యున్నతికి దోహదపడతాయని అన్నారు. విద్యావిధానం రూపకల్పన, సిలబస్ తయారీలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని సూచించారు.

ఎన్ఈపీని రద్దు చేయాలి : జంగయ్య

విద్యా కేంద్రీకరణ, ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు దోహదపడేలా రూపొందించిన నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020)ని రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దానివల్ల పేదలకు విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ప్రస్తావన లేదనీ, మహిళలకు విద్య అందించడం గురించి లేదని చెప్పారు. పిల్లలకు కావాల్సిన జ్ఞానం, వృత్తి విద్య కాదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్య నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఈవో, డిప్యూటీఈఓ, ఎంఈవో పోస్టులను మంజూరు చేయాలని కోరారు. విద్యాకమిషన్‌కు అనేక సిఫారసులు ఇచ్చామన్నారు.

రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పట్టించుకుంటే విద్యావ్యవస్థ బాగుపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, ఏపీయూటీఎఫ్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సంయుక్త, టాప్ర ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి, టీజీవో ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, టీఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు రమణయ్య శాస్త్రి, డి.మస్తాన్‌రావు, కమలకుమారి, మోతుకూరి నరహరి, అశోక్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

అనుభవాన్ని జోడించండి

విద్యాశాఖ సంచాలకులు పీవీ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యాశాఖ ఆకాంక్షలను అందుకోవడానికి ప్రధానోపాధ్యాయులు వారి అనుభవాన్ని జోడించాలని విద్యాశాఖ సంచాలకులు పీవీ నర్సింహారెడ్డి అన్నారు. పీఎమ్‌శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తికి పునరంకితం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పీఎమ్‌శ్రీ పాఠశాలలు దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలనీ, దానికోసం సంవత్సరాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. సైన్స్‌ల్యాబ్‌లు, గ్రంథాలయాలను నిరంతరం పిల్లలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. సమావేశంలో సమగ్రశిక్ష అదనపు సంచాలకులు రాధారెడ్డి, సంయుక్త సంచాలకులు పీ రాజీవ్, బీ వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్‌కు అంతిమ వీడ్కోలు

(మొదటిపేజీ తరువాయి)

నివాసంలో ఉంచారు. అక్కడ ఆయన పార్థివదేహంపై జాతీయ జెండా కప్పారు. అక్కడ ప్రముఖలంతా మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు. శనివారం ఉదయం 8 గంటలకు అక్కడి నుంచి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజల సందర్శనార్థం అక్బర్ రోడ్ 24లోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి తరలించారు. ఢిల్లీలో భారీగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మన్మోహన్ సింగ్‌కు నివాళు లర్పించారు.అనంతరం అక్కడ నుంచి ఉదయం 9.30 గంటలకు ఏఐసీసీ కార్యాలయం నుంచి యమునా నది ఒడ్డుకు అంతిమ యాత్ర ప్రారంభమైంది. ఆర్మీ ఫిరంగి రైలులో పార్థివ దేహాన్ని నిగమ్ బోధ్ ఘాట్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అంతిమ యాత్ర పొడవునా మన్మోహన్ సింగ్ పార్థీవదేహంతోనే ఉన్నారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. అనంతరం అంత్యక్రియలు జరిగాయి. మన్మోహన్ సింగ్ భార్య గుర్‌శరణ్ కౌర్, ఆయన ముగ్గురు కుమార్తెలు ఉపిందర్, దామన్, అమృత్ తదితరులు దివంగత నేతకు తుది వీడ్కోలు పలికారు. ఘాట్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరై నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

మన్మోహన్ మరణం దేశానికి తీరని లోటు

బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో మన్మోహన్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ.మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి బాటలు వేశాయని గుర్తు చేశారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా, ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిగా ఆయన దేశాన్ని ఆర్థిక స్థిరత్వం దిశగా నడిపించారని తెలిపారు. తెలంగాణ ఆయన హయాంలోనే ఏర్పడిందని గుర్తు చేశారు. బీసీలకు 27శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో వారి పాత్ర మరువలేనిదని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు.శ్రీనివాస్ రావు, స్పెషల్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సిరెడ్డిని గెలిపించుకోవాలి : జూలకంటి

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలకు అండగా ఉంటారనీ, సీఎంను, మంత్రులను, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడతారని చెప్పారు. బాధ్యతగా ఉంటూ అంకితభావంతో పనిచేసే నర్సిరెడ్డిని గెలిపించి మరోసారి శాసనమండలికి పంపించాలని కోరారు. మంచి సమాజం, మంచి విద్యావిధానాన్ని అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యతోపాటు సమాజంలోని వివిధ అంశాలపైనా అధ్యయనం చేసి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. విద్యా వైద్యం ఉచితంగా అందేలా చూడాలని చెప్పారు. సైన్స్‌ను ముందుకు తేవాలనీ, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలని కోరారు. సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ దేశంలో విద్యావైద్యంతోపాటు రాజకీయాలు వ్యాపారంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన సేవకులు ఎటుపోతున్నారనీ, ప్రజల కోసం పనిచేసేవారు ఏమైపోతున్నారనీ, ఈ దేశం ఎటుపోతోందని అన్నారు. ప్రయివేటు బడుల్లో మూడేండ్లకే చేరే విధంగా అనుమతులిచ్చి ప్రభుత్వ స్కూళ్లలో ఐదేండ్లు నిండిన తర్వాతే చేరాలనడం అన్యాయమని చెప్పారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగులు ఎలా బతకాలని ప్రశ్నించారు. మంచి సమాజం కావాలంటే విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు ఆ దిశగా పనిచేయాలని సూచించారు. దేశంలో వంద శాతం అక్షరాస్యత ఎందుకు లేదో ఆలోచించాలన్నారు. కేరళలో నూరు శాతం అక్షరాస్యత ఉందనీ, 85 శాతం ప్రభుత్వ బడులకే వెళ్తారని గుర్తు చేశారు. విద్యావైద్యం, వ్యవసాయంపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందనీ, పాలకుల విధానాల వల్ల అవి పట్టాలు తప్పాయనీ, వాటిని పట్టాలెక్కించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్యం కావాల్సింది కార్మికులకే

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థ, ఆడవారిని తక్కువగా చూడటమే సనాతన ధర్మం ప్రత్యేకత అని చెప్పారు. కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే పోరాటాలు సాధ్యం అన్నారు. కార్మిక వాదానికి లౌకికవాదం అవసరం అని చెప్పారు. దేశంలో కులవ్యవస్థ పోవాలన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక, ఒకే దేశం- ఒకే పన్ను అంటూ అన్నింటినీ మోడీ ప్రభుత్వం కేంద్రానికి తరలిస్తోందని, ఒకే దేశం-ఒకే ఎన్నికతో కేంద్రానికే ఎక్కువ ఉపయోగం అని అన్నారు. దీనితో ప్రాంతీయ పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ విధానం వల్ల అన్ని రకాలుగా నష్టం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఫెడరలిజం ఉన్నందునే మోడీకి సీట్లు తగ్గాయన్నారు. రాజ్యాంగంలోని హక్కులు కోల్పోతే కార్మికులకే ఎక్కువ నష్టం జరుగుతుందని చెప్పారు.అదానీని రక్షించేందుకు మోడీ కృషి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2014లో రూ.44 వేల కోట్లు ఉన్న అదానీ ఆస్తి పదేండ్లలో రూ.7 లక్షల కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. ఇదంతా మోడీ దోచి పెట్టడంతోనే సాధ్యం అయిందన్నారు. అంబానీ కొడుకు పెండ్లికి రూ.4 వేల కోట్లు ఖర్చు చేశారని, ఇది ఎవరి సొమ్ము అని, అంతా కార్మికుల కష్టమే కదా అన్నారు. ప్రధాని మోడీ కార్మికులను పట్టించుకోకుండా ఎంఎన్‌సీ కంపెనీల యజమానులు చెప్పే మాటలే వింటారని విమర్శించారు. యాజమాన్యాలు కార్మికులను ఏకం కాకుండా చేస్తున్నాయన్నారు. మతానికి సంబంధం లేని విషయాలను కూడా కార్మికులకు రుద్ది మత విద్వేషాలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చుక్క రాములు మాట్లాడుతూ.. బాలనందం క్షేత్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. రాజ్యాంగానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ తూట్లు పొడుస్తున్నాయని, దాన్ని కాపాడుకోగలిగితేనే పోరాటాలకు శక్తి ఉంటుందని చెప్పారు. హక్కులు, ప్రజాస్వామ్య భావజాలం ముఖ్యం అన్నారు. ఐక్య పోరాటాలతోనే దోపిడీ వర్గాలను ఎదుర్కోగలం అన్నారు. కార్మికవర్గం చీలిపోతే తీవ్రంగా నష్టపోతామన్నారు. మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఏకం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రమాదకర పరిస్థితులు ముందుకు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి.రమ, సీనియర్ నాయకులు రాజారావు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర అశోక్, జె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దళిత హెడ్‌మాస్టర్‌పై మతోన్మాదుల దాడిని ఖండించండి

నేడు, రేపు జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు :సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై మతోన్మాద మూకలు భక్తి ముసుగులో దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్టు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. ఈ అమానుష చర్యను నిరసిస్తూ ఈ నెల 29, 30 తేదీల్లో(నేడు, రేపు) జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, కార్మికులు, ప్రజాతంత్రవాదులు, లౌకిక శక్తులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని శనివారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశంలో పాలడుగు భాస్కర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ చర్లపల్లిలో నిరసన ప్రదర్శన, సభ నిర్వహించారు. శనివారం చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ భవన్‌లో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందు మీటింగ్ హాల్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో పాఠశాలలో ఒక విద్యార్థిని లెక్కలు అడిగే సందర్భంగా నిలబెట్టారని, దీన్ని సోషల్ మీడియాలో వక్రీకరిస్తూ అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని నిలబెట్టారనే నెపంతో కొంతమంది మతోన్మాద మూకలు హెచ్ఎం రాములుపై దాడి చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడు క్షమాపణ చెప్పినప్పటికీ వినకుండా, అయ్యప్ప మాల ధరించిన విద్యార్థితో పాటు ఇతర స్వాముల కాళ్లను రాములుతో మొక్కించడం హేయమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాదులకు ఊతం ఇచ్చే విధంగా వ్యవహరించడం, కేంద్రమంత్రి అమిత్ షా లాంటి వారు అంబేద్కర్, రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం లాంటి చర్యలు మతోన్మాదుల దుశ్చర్యలకు మరింత బలాన్నిస్తున్నాయన్నారు. ఇలాంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఈ చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులతో పాటు మేడ్చల్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాసులు, గణేష్, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, వెంకన్న, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

ఆటలు
నవతెలంగాణ
హైదరాబాద్ ఆదివారం 29 డిసెంబరు 2024



బాహుబలి శైలిలో నితీశ్ శతక సంబురం

నితీశ్‌కు 25 లక్షల నజరానా

ఆంధ్ర క్రికెట్ సంఘం ప్రకటన

విశాఖపట్నం : తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డికి మాతృ రాష్ట్ర క్రికెట్ సంఘం రూ.25 లక్షల నజరానా ప్రకటించింది. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో నిలకడగా రాణిస్తున్న నితీశ్ కుమార్ రెడ్డి.. మెల్‌బోర్న్ టెస్టులో అసమాన శతకం సాధించాడు. భారత్ పీకల్లోతు కష్టాల్లో ఉండగా స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్‌తో ఎదురుదాడికి నాయకత్వం వహించాడు. ఐదు రోజుల ఆటలో సెంచరీ సాధించిన మూడో పిన్న వయస్కుడిగా నితీశ్ (21) రికార్డు నెలకొల్పాడు. టెస్టు క్రికెట్‌లో నితీశ్ ప్రదర్శన యువతకు స్ఫూర్తిదాయకమని ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) అతడికి రూ. 25 లక్షల నగదు బహుమతి ప్రకటించింది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సతీశ్ బాబు, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు నితీశ్ ఇన్నింగ్స్‌ను కొనియాడారు.



తనయుడి శతకం తండ్రి భావోద్వేగం : నితీశ్ తండ్రి ముత్యాల రెడ్డి

బాహుబలి నితీశ్

- మెల్‌బోర్న్‌లో తెలుగోడి అజేయ శతకం
- వాషింగ్టన్ సుందర్ అర్థ సెంచరీ
- భారత్ తొలి ఇన్నింగ్స్ 358/9

బాక్సింగ్ డే టెస్టు మూడో రోజు

బాక్సింగ్ డే టెస్టు మూడో రోజు. రిషబ్ పంత్ నిష్క్రమణతో 55.4 ఓవర్లలో భారత్ 191/6. తొలి ఇన్నింగ్స్‌లో మరో 283 పరుగుల వెనుకంజ, ఫాలోఆన్ గండం గట్టెక్కేందుకు మరో 85 పరుగుల వెనుకంజ. టీమ్ ఇండియా చేతిలో చివరి నాలుగు వికెట్లు. స్పెషలిస్ట్ బ్యాటర్లు అందరూ పెవిలియన్‌కు చేరటంతో.. ఆల్‌రౌండర్లు మాత్రమే క్రీజులో ఉన్నారు. మెల్‌బోర్న్‌లో ఫాలోఆన్ గండం తప్పేలా లేదు అనుకున్నారు. భారత ఇన్నింగ్స్‌ను ముగించాలనే ఉత్సాహంలో ఉన్న కంగారూ బౌలర్లకు.. ఓ తెలుగోడు సవాల్ విసిరాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో చివరన వచ్చినా.. ఆసీస్‌కు చుక్కలు చూపించాడు. సహనం, దూకుడు, ప్రణాళికతో కూడిన అద్భుత ఇన్నింగ్స్‌ను ఆవిష్కరించాడు నితీశ్ కుమార్ రెడ్డి. అజేయ సెంచరీ సాధించిన నితీశ్ కుమార్ రెడ్డి మెల్‌బోర్న్‌లో టీమ్ ఇండియాను ఒంటిచేత్తో ఆదుకున్నాడు. బాక్సింగ్ డే టెస్టులో భారత్ సైతం ఓ పంచ్ విసిరే స్థాయిలో నిలబెట్టాడు. వాషింగ్టన్ సుందర్ (50) అండతో ఎదురుదాడికి నాయకత్వం వహించాడు.

నవతెలంగాణ-మెల్‌బోర్న్

తెలుగు తేజం కాకి నితీశ్ కుమార్ రెడ్డి (105 బ్యాటింగ్, 176 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అజేయ సెంచరీతో విశ్వరూపం చూపించాడు. బాక్సింగ్ డే టెస్టులో భారత్ పీకల్లోతు కష్టాల్లో ఉండగా క్రీజులోకి వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి.. వాషింగ్టన్ సుందర్ (50, 162 బంతుల్లో 1 ఫోర్) తోడుగా 127 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించాడు. నితీశ్, సుందర్ అసమాన ప్రదర్శనతో మూడో రోజు ఆటలో భారత్ బలంగా పుంజుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 116 ఓవర్లలో 358/9 పరుగులు చేసింది. అయినా, తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా మరో 116 పరుగుల వెనుకంజలోనే కొనసాగుతుంది. ఆసీస్ బౌలర్లు స్కాట్ బొలాండ్ (3/57), పాట్ కమిన్స్ (3/86), నాథన్ లయాన్ (2/88) రాణించారు. వర్షం, వెలుతురు లేమి కారణంగా మూడో రోజు ఆటలో పూర్తి ఓవర్లు సాధ్యపడలేదు. ఈ లోటు పూడ్చేందుకు నేడు ఆట ఓ అర గంట ముందుగా ఆరంభం కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 4.30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

పంత్, జడేజా ఫ్లాప్

ఓవర్‌నైట్ బ్యాటర్లు రిషబ్ పంత్ (28, 37 బంతుల్లో 3 ఫోర్లు), రవీంద్ర జడేజా (17, 51 బంతుల్లో 3 ఫోర్లు) నిరాశపరిచారు. ఈ జోడీ పది ఓవర్ల పాటు వికెట్ల పతనాన్ని నిలువరించి 32 పరుగులు జోడించినా... బాధ్యతగా ఆడలేదు. బొలాండ్ బౌలింగ్‌లో స్కూప్ షాట్‌కు వెళ్లిన పంత్ అనవసరంగా వికెట్ పారేసుకున్నాడు. అప్పటికి భారత్ స్కోరు 55.4 ఓవర్లలో 191. పంత్ ఓవర్‌నైట్ స్కోరుకు 18 పరుగులే జోడించాడు. రవీంద్ర జడేజా సైతం అంచనాలను అందుకోలేదు. ఓవర్‌నైట్ స్కోరుకు మరో 13 పరుగులే జత చేశాడు. పంత్ నిష్క్రమణతో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం నితీశ్.. జడేజాతో కలిసి ఏడో వికెట్‌కు 30 పరుగులు జోడించాడు. జడేజా సైతం వికెట్ కోల్పోవటంతో.. వాషింగ్టన్ సుందర్ వచ్చాడు. లంచ్ విరామ సమయానికి భారత్ 244/7తో నిలిచింది.



నితీశ్, సుందర్ షో

నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ జోడీపై పెద్దగా అంచనాలు లేవు. కానీ ఈ ఇద్దరు బ్యాటర్లు మంచి ఫామ్‌లో ఉన్నారు. పెర్త్ టెస్టు నుంచీ నితీశ్ నిలకడగా రాణిస్తున్నాడు. అయినా, అతడి బ్యాటింగ్ సామర్థ్యంపై పలు అనుమానాలు. మెల్‌బోర్న్‌లో ఆ అనుమానాలను పటాపంచలు చేసే ఇన్నింగ్స్ బాదాడు నితీశ్. నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 81 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన నితీశ్ కుమార్.. ఏ దశలో అవసరం లేని దూకుడు చూపించే ప్రయత్నం చేయలేదు. వాషింగ్టన్ సుందర్ సైతం ఆసీస్ గడ్డపై మరో స్ఫూర్తిదాయక అర్థ సెంచరీ అందుకున్నాడు. 162 బంతుల్లో ఒక్క ఫోర్ మాత్రమే బాదిన సుందర్.. 50 పరుగుల మార్క్ అందుకున్నాడు. నితీశ్, సుందర్ జోడీ లంచ్ విరామం తర్వాత అద్భుతంగా ఆడారు. దీంతో భారత్ టీ విరామానికి 326/7తో మెరుగ్గా కనిపించింది. నితీశ్, సుందర్‌లు ఎనిమిదో వికెట్‌కు 285 బంతుల్లో 127 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఇందులో సుందర్ 162 బంతుల్లో 50 పరుగులు చేయగా.. నితీశ్ 123 బంతుల్లో 75 పరుగులు పిండుకున్నాడు.

సెంచరీ హైడ్రామా

అర్థ సెంచరీ తర్వాత వాషింగ్టన్ సుందర్ (50) వికెట్ కోల్పోయాడు. లయాన్ మాయకు స్లిప్స్‌లో క్యాచౌట్‌గా నిష్క్రమించాడు. అప్పటికి భారత్ స్కోరు 348/8. జస్‌ప్రీత్ బుమ్రా (0) మూడు బంతుల్లోనే కమిన్స్‌కు వికెట్ కోల్పోయాడు. 350/9తో భారత్ ఆలౌట్ ముంగిట నిలువగా.. మరో ఎండ్‌లో నితీశ్ 99 పరుగుల వద్ద నిలిచాడు. ఈ సమయంలో మహ్మద్ సిరాజ్ (2 నాటౌట్) కమిన్స్‌ను నిలువరించాడు. స్కాట్ బొలాండ్ బంతి అందుకోగా.. స్ట్రయిక్ తీసుకున్న నితీశ్ సూపర్ బౌండరీతో శతకం అందుకున్నాడు. 21 ఏండ్లకే వంద మార్క్ అందుకుని.. ఈ ఘనత సాధించిన భారత మూడో పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఆ తర్వాత కొద్దిసేపటికి వర్షంతో ఆట నిలిచిపోయింది. మూడో రోజు ఆట ముగిసేసరికి భారత్ 358/9తో నిలిచింది. నితీశ్, సిరాజ్‌లు అజేయంగా ఆడుతున్నారు.

పుష్ప, బాహుబలి!



83 వేల మంది అశేష అభిమానులు. మెల్‌బోర్న్ స్టేడియంలో కంగారూ అభిమానుల కోలాహలం. నిండుకుండని తలపించే స్టేడియంలో, జట్టు తీవ్ర ఒత్తిడిలో ఉండగా కుర్ర క్రికెటర్లు నిలువటం అరుదు. తెలుగు తేజం నితీశ్ కుమార్ అసమాన ఇన్నింగ్స్‌తో క్రికెట్ విమర్శకుల మెప్పు పొందాడు. టెస్టు కెరీర్‌లో తొలి అర్థ సెంచరీ, తొలి సెంచరీ ఇక్కడే సాధించిన నితీశ్ కుమార్ రెడ్డి ఈ రెండు సందర్భాల్లోనూ తెలుగు వైభవాన్ని చాటాడు. అర్థ సెంచరీ అనంతరం 'పుష్ప' అల్లు అర్జున్ శైలిలో తగ్గేదేలే అంటూ అభివాదం చేసిన నితీశ్.. బొలాండ్ ఓవర్లో బౌండరీ బాది ఐకానిక్ 'బాహుబలి' ప్రభాస్ అనుకరిస్తూ శతకం సంబురం చేసుకున్నాడు. బాహుబలి, పుష్ప తరహాలోనే మెల్‌బోర్న్ శతకంతో నితీశ్ కుమార్ భారత్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 474/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (రనౌట్) 82, రోహిత్ శర్మ (సి) బొలాండ్ (బి) కమిన్స్ 3, కెఎల్ రాహుల్ (బి) కమిన్స్ 24, విరాట్ కోహ్లి (సి) అలెక్స్ (బి) బొలాండ్ 36, ఆకాశ్ దీప్ (సి) లయాన్ (బి) బొలాండ్ 0, రిషబ్ పంత్ (సి) లయాన్ (బి) బొలాండ్ 28, రవీంద్ర జడేజా (ఎల్బీ) లయాన్ 17, నితీశ్ కుమార్ రెడ్డి బ్యాటింగ్ 105, వాషింగ్టన్ సుందర్ (సి) స్మిత్ (బి) లయాన్ 50, జస్‌ప్రీత్ బుమ్రా (సి) ఖవాజా (బి) కమిన్స్ 0, మహ్మద్ సిరాజ్ బ్యాటింగ్ 2, ఎక్స్‌ట్రాలు : 11, **మొత్తం : (116 ఓవర్లలో 9 వికెట్లకు) 358.**

వికెట్ల పతనం : 1-8, 2-51, 3-153, 4-154, 5-159, 6-191, 7-221, 8-348, 9-350.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 25-2-86-0, పాట్ కమిన్స్ 27-6-86-3, స్కాట్ బొలాండ్ 27-7-57-3, నాథన్ లయాన్ 27-4-88-2, మిచెల్ మార్ష్ 7-1-28-0, ట్రావిస్ హెడ్ 3-0-11-0.



పంత్‌పై సన్నీ మండిమాటు

మెల్‌బోర్న్ : యువ క్రికెటర్ రిషబ్ పంత్‌పై దిగ్గజ ఆటగాడు, వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బాక్సింగ్ డే టెస్టులో టీమ్ ఇండియా కష్టాల్లో ఉన్న సమయంలో పంత్ ఎంచుకున్న షాట్, అవుటైన తీరు పట్ల లిటిల్ మాస్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'స్టుపిడ్, స్టుపిడ్, స్టుపిడ్'.. ఇది వికెట్‌ను పారేసుకోవటం. పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఇదేదో సహజశైలి గేమ్ అనడానికి వీల్లేదు. అదో తెలివి తక్కువ షాట్. ఆ షాట్‌తో నీ జట్టును మరింత కష్టాల్లోకి నెట్టావు' అంటూ పంత్‌పై విరుచుకుపడ్డాడు. 'పంత్ భారత డ్రెస్సింగ్‌రూమ్‌లోకి వెళ్లటం లేదు. మరో డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్తున్నాడు' అని ఆసీస్ టెలివిజన్ కామెంటరీలో సన్నీ విమర్శలు గుప్పించాడు. అప్పటికే గత ఓవర్లో అటువంటి షాట్‌కు వెళ్లిన పంత్ విఫలమయ్యాడు. మళ్లీ బొలాండ్‌పై అదే షాట్‌కు ప్రయత్నించి థర్డ్‌మ్యాన్‌కు క్యాచ్ ఇచ్చాడు. పంత్ పరిస్థితులను బేరీజు వేసుకుని ఆడాలని మ్యాచ్‌కు ముందే గవాస్కర్ సూచించిన సంగతి తెలిసిందే.



నిండుకుండలా స్టేడియం

మెల్‌బోర్న్ : టెస్టు క్రికెట్‌కు ఆదరణ తగ్గిపోతుంది!. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా టెస్టు చూసినవారెవరు ఈ అభిప్రాయంతో ఏకీభవించరు. తొలి మూడు రోజుల్లో ఏకంగా 2,55,000 మంది అభిమానులు స్టేడియానికి వచ్చారు. 2013లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా టెస్టుకు అత్యధికంగా 2,71,865 మంది అభిమానులు హాజరయ్యారు. తాజా టెస్టుకు మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో ప్రేక్షకులు వచ్చారు. మూడో రోజు ఆటకు 83,073 మంది స్టేడియానికి రావటం సైతం ఓరికార్డు. 1937లో బ్రాడ్‌మన్ 56 పరుగుల వద్ద ఓవర్‌నైట్ స్కోరుతో ఉండగా మూడో రోజు 87,798 మంది స్టేడియానికి తరలి వచ్చారు. ఆ తర్వాత మూడో రోజు ఆటకు ఆ స్థాయిలో అభిమానులు రావటం ఇదే ప్రథమం.

నేడు పీకెఎల్ ఫైనల్



పుణె : ప్రొ కబడ్డీ లీగ్ 11 ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌తో రెండు సార్లు ఫైనలిస్ట్ హర్యానా స్టీలర్స్ తాడోపేడో తేల్చుకోనుంది. లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన హర్యానా స్టీలర్స్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. ప్లే ఆఫ్స్‌లో పోరాడిన పట్నా పైరేట్స్ టైటిల్ పోరులో తిరుగులేని రికార్డు ఆత్మవిశ్వాసంతో సవాల్ విసురుతోంది. హర్యానా స్టీలర్స్‌కు శివం, వినయ్, రాహుల్, సంజయ్ సహా మహ్మద్‌రెజా, జైదీప్‌లు కీలకం. పట్నా పైరేట్స్‌కు దేవాంక్, అయాన్, శుభమ్ షిండె, అంకిత్, దీపక్, గుర్దీప్‌లు కీలకం. ఇరు జట్లు రెయిడింగ్‌తో పాటు డిఫెన్స్‌లోనూ బలంగా ఉన్నాయి. నేడు టైటిల్ పోరులో ఆఖరు కూత వరకు ఉత్కంఠ తప్పదు. పీకెఎల్ 11 ఫైనల్ నేడు రాత్రి 8 గంటలకు ఆరంభం.



త్రిష, ధ్రుతికి సన్మానం

హైదరాబాద్: ఐసీసీ మహిళల అండర్-19 టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపికైన తెలంగాణ క్రికెటర్లు జి.త్రిష, కె.ధ్రుతిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) శనివారం ఘనంగా సన్మానించింది. 'ఐసీసీ టోర్నీకి ఇద్దరు తెలంగాణ బిడ్డలు ఎంపిక కావటం సంతోషం. వర్ధమాన క్రికెటర్లు త్రిష, ధ్రుతిలను ఆదర్శంగా తీసుకోవాలి. ఇద్దరికీ త్వరలోనే నగదు బహుమతులు ప్రకటిస్తామని' హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు తెలిపారు. హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, ఐసీఏ సభ్యురాలు వంకా రోమ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొత్తదనంతో కొట్టారు హిట్టు



కల్కి



నాగ్ అశ్విన్



విద్యాధర్ కాగిత



గామి



పుష్ప 2



సుకుమార్



రితేష్ రానా



మత్తు వదలరా 2



దేవర



కొరటాల శివ



నంద కిషోర్ ఈమని



35..చిన్న కథ కాదు



సరిపోదా శనివారం




వివేక్ ఆత్రేయ



అంజి కె. మణిపుత్ర



ఆయ్



లక్కీభాస్కర్



వెంకీ అట్లూరి



యదు వంశీ



కమిటీ కుర్రోళ్ళు



టిల్లు స్క్వేర్



మల్లిక్ రామ్



దుష్యంత్ కటికనేని



అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్

నవచిత్రం

ప్రేక్షకుల్ని థియేటర్‌కి రప్పించడమే కాదు. తమ సినిమాలతో వారిని మెప్పించడమనేది కూడా మేకర్స్‌కి సవాల్ విసిరే అంశాలు. వీటిల్లో ఎవరైతే నెగ్గుతారో వారే విజేతలు. ఈ ఏడాది దాదాపు 200 సినిమాలు రిలీజైతే, కేవలం 20 సినిమాలు మాత్రమే ప్రేక్షకుల్ని మెప్పించాయి. ఈ చిత్రాల మేకర్స్ కొత్తదనం చూపించారు కాబట్టే హిట్లు కొట్టారు. కలెక్షన్లూ కొల్లగొట్టారు. సక్సెస్ శాతం తక్కువగా ఉన్నప్పటికీ వసూళ్ళ పరంగా పాన్‌ఇండియా మార్కెట్‌లో తెలుగు సినిమా విజయ దుందుభి మోగించింది.

రీల్ .. రౌండప్ 2024

ప్రేక్షకుల్ని అలరించే పరీక్షల్లో ఈసారి దాదాపు 200 సినిమాలు పోటీ పడ్డాయి. వీటిల్లో కేవలం 20 సినిమాలకే ప్రేక్షకులు నూటికి నూరు శాతం మార్కులు వేశారు. ఈ చిత్రాలు అటు ప్రేక్షకుల్ని మెప్పించడంతోపాటు ఇటు నిర్మాతల్ని లాభాల బాట పట్టించాయి.

పాన్ ఇండియా మార్కెట్‌ని షేక్ చేశాయి

దేశ వ్యాప్తంగా విడుదలైన సినిమాల్లో పాన్ ఇండియా మార్కెట్‌ని షేక్ చేసిన టాప్ టెన్ చిత్రాల్లో మన తెలుగు సినిమాలు 4 ఉండటం విశేషం. ప్రభాస్, అమితాబ్‌బచ్చన్, దీపికా పదుకొనె వంటి భారీ తారాగణంతో నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ 'కల్కి 2898 ఎ.డి.' విశేష ఆదరణ పొంది, రూ.1100 కోట్లకి పైగానే వసూళ్ళని రాబట్టింది. వర, దేవరగా ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన సినిమా 'దేవర'. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో కొరటాల శివ తెరకెక్కించిన ఈ చిత్రం దాదాపు రూ.450 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. ఇక అల్లుఅర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందిన 'పుష్ప2 : దిరూల్' సినిమా ఇప్పటికే రూ.1700 కోట్ల గ్రాస్ సాధించిన సినిమాగా సరికొత్త రికార్డ్ నెలకొల్పింది. అలాగే నార్త్‌లోనూ రూ.700 కోట్ల గ్రాస్ కలెక్షన్లతో చరిత్ర సృష్టించింది. అన్నింటికి మించి చాలా తక్కువ రోజుల్లో ఈస్థాయి వసూళ్ళని సాధించడం రికార్డ్. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమా రికార్డుల మోత మోగించింది. రూ.2వేల కోట్ల వసూళ్ళ దిశగా వడివడిగా అడుగులేస్తోంది. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కలయిలో రూపొందిన 'హను-మాన్' సినిమా సుమారు రూ.350 కోట్ల గ్రాస్‌ని వసూలు చేసింది. ఎవ్వరూ ఊహించని రీతిలో ఈ సినిమా సాధించిన వసూళ్లు పాన్ ఇండియా మార్కెట్‌లో తెలుగు సినిమా సత్తా ఏమిటో నిరూపించింది. మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన 'గుంటూరుకారం' టాక్ పరంగా నిరాశపర్చినా, కలెక్షన్ల పరంగా దాదాపు రూ.180 కోట్ల గ్రాస్‌ని రాబట్టింది. నాని, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రూపొందిన 'సరిపోదా శనివారం', సిద్ధు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' చిత్రాలు వంద కోట్ల క్లబ్‌లోకి చేరాయి. దుల్కర్ సల్మాన్ 'లక్కీభాస్కర్' సైతం మంచి వసూళ్ళనే రాబట్టింది.

మహేష్‌బాబు 'గుంటూరు కారం', నాగార్జున 'నా సామిరంగ', వెంకటేష్ 'సైంధవ్', రవితేజ 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్', వరుణ్‌తేజ్ 'మట్కా', నిఖిల్ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో', గోపీచంద్ 'భీమా', 'విశ్వం', రామ్ 'డబుల్ ఇస్మార్ట్', సుధీర్‌బాబు 'హరోం హర', విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీస్టార్' చిత్రాలు మెప్పించ లేకపోయాయి.

చిన్నసినిమాలు పెద్ద విజయాలు

పెద్ద సినిమాలతో పోలిస్తే ఈసారి చిన్న సినిమాల నిర్మాణంతోనే ఎక్కువ స్థాయిలో నూతన ప్రతిభావంతులు సిల్వర్‌స్క్రీన్‌కి పరిచయం అవ్వడం విశేషం. స్టార్లు లేనప్పటికీ, భారీ బడ్జెట్ లేకపోయినప్పటికీ కేవలం ఫ్రెష్ కంటెంట్‌తో ఈసారి చిన్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద హల్‌చల్ చేశాయి. సుహాస్ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండ్', విశ్వక్‌సేన్ 'గామి', శ్రీ విష్ణు 'ఓంభీమ్‌బుష్', 'కమిటీకుర్రోళ్ళు', 'ఆయ్', '35 చిన్న కథ కాదు', 'మత్తువదలరా 2', 'క' వంటి సినిమాలు మంచి వసూళ్ళతో అదరగొట్టాయి.

ఈ సినిమాల సక్సెస్‌కి ఆయా చిత్ర దర్శకులు, నిర్మాతలు ఎంచుకున్నది ఒక్కటే కొత్తదనం. కంటెంట్‌లోనో, క్యారెక్టరైజేషన్ లోనో, బ్యాక్‌డ్రాప్‌లోనో.. ఇలా ఏదో ఒక అంశాన్ని ముఖ్యంగా తీసుకుని, ఆసాంతం ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసే పనిలో గ్రాండ్ సక్సెస్ సాధించారు. గ్రామీణ నేపథ్యం, మన నేటివిటీ, జరిగిన వాస్తవ ఘటనల్ని అత్యంత సహజంగా తెరకెక్కించడం కూడా ప్లస్ పాయింట్ అయ్యింది. మిగిలిన సినిమాల్లో ఈ మ్యాజిక్ మిస్ అయ్యింది.

ఇక 'సర్కారు నౌకరి', 'షరతులు వర్తిస్తాయి', 'ఊరుపేరు భైరవ కోన' 'ప్రసన్నవదనం', 'గం గం గణేశా', 'మెకానిక్ రాకీ', 'జీబ్రా', 'మారుతీనగర్ సుబ్రమణ్యం', 'పేకమేడలు', 'మానాన్న సూపర్ హీరో', 'జనక అయితే గనక', 'పొట్టేల్' వంటి తదితర చిత్రాలు కథా కథనాలు, సాంకేతికత పరంగా, కొత్త నేపథ్యాల్ని వెండితెరపై ఆవిష్కరించడంలోను, సమాజానికి అవసరమైన విషయాల్ని చర్చించడంలోను, ఈ తరం రచనకి అద్దం పట్టిన చిత్రాలుగానూ నిలిచినప్పటికీ నిర్మాతలకు నిరాశే మిగిల్చాయి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.